# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | TGTEL/25/A1737 | వాస్తవాలే వార్తలుగా..

24.9.2025
బుధవారం Wednesday
సంపుటి (volume): 1
సంచిక (Issue): 100
పేజీలు : 12
Pages : 12
వెల రూ.2.00
Published from : Hyderabad
Circulated to : Telangana







# నిధులివ్వాల్సిందే!



- కేంద్రానికి సీఎం రేవంత్ డిమాండ్
- మేడారం సందర్శన.. అభివృద్ధి పనులపై సమీక్ష
- జాతరలోగా పనుల పూర్తికి ఆదేశాలు
- గద్దెలను దర్శించుకుని ప్రత్యేక పూజలు
- నిలువెత్తు బంగారం సమర్పించిన సీఎం

**ములుగు, సెప్టెంబర్ 23:** ఆదివాసీల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం కృషి చేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. కుంభమేళాకు రూ.వేల కోట్లు ఇస్తున్న కేంద్రం.. ఆదివాసుల కుంభమేళా 'మేడారం జాతర'కు మాత్రం ఎందుకు నిధులు ఇవ్వడంలేదని ప్రశ్నించారు. ఈ జాతరకు జాతీయ హోదా గుర్తింపు ఇవ్వాలని, ఈ మేరకు నిధులు మంజూరు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ములుగు జిల్లా మేడారం సమ్మక్క-సారలమ్మ అమ్మవార్ల గద్దెలను దర్శించుకున్న అనంతరం ఆలయ అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్షించారు. అనంతరం ఏర్పాటు-చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ఆలయ అభివృద్ధి బాధ్యతతో కూడిన భావోద్వేగమని పేర్కొన్నారు. ఈ పనులతో మంత్రి సీతక్కతోపాటు-తన జన్మ ధన్యమైనట్లేనన్నారు.

మిగతా 2 లో



## కేసీఆర్ కుటుంబ జల్సాలకు రాష్ట్రం తాకట్టు

- లక్షల కోట్లు అప్పులు చేసి ఆగంచేశారు
- మండిపడ్డ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

"రాష్ట్రాన్ని తాకట్టు పెట్టి తెచ్చిన ఏడున్నర లక్షల కోట్ల అప్పులు ఏమయ్యాయని ప్రశ్నిస్తే.. పదేండ్లు పరిపాలించిన నాయకులు అడ్డగోలుగా మాట్లాడుతున్నారని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమాలు నిలదీస్తే సమాధానం చెప్పడం లేదన్నారు. కేసీఆర్ చేతిలో పదేండ్లు తెలంగాణ బందీ అయ్యిందన్నారు."




# మేమంతా గిరిజనేతరులమే

## మా గ్రామాలను గిరిజన గ్రామాలుగా ఎలా గుర్తిస్తారు
## మంగపేట మండలంలోని 23 గ్రామాల ప్రజల వాదన
## స్థానిక ఎన్నికల్లో 23 గ్రామాల్లో స్టే విధిస్తూ సుప్రీం ఆదేశం

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23:** ములుగు జిల్లా మంగపేట మండలంలో స్థానిక సంస్థల ఎన్నికలపై సుప్రీంకోర్టు స్టే విధించింది. మండల పరిధిలోని 23 గ్రామాల్లో స్థానిక ఎన్నికల నిర్వహణపై స్టే ఇస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ గ్రామాలను గిరిజన గ్రామాలుగా పేర్కొంటూ గతంలో హైకోర్టు ప్రకటించడంపై ఆయా గ్రామాల గిరిజనేతరులు సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు.

మిగతా 2లో



## కామారెడ్డి వరద నష్టంపై రీ సర్వే చేయాలి

- సాయం అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన
- కేంద్రం ఇచ్చిన నిధులనే వాడుకుంటున్న రాష్ట్రం
- మీడియా సమావేశంలో మండిపడ్డ ఎంపీ అర్వింద్

03

## ప్రతిభావంతులకు చైనా ఆహ్వానం



అమెరికా ఫస్ట్ నినాదంతో ట్రంప్ ప్రపంచ ప్రతిభకి తలుపులు మూసేస్తుంటే.. చైనా మాత్రం స్వాగతిస్తోంది. సాంకేతిక, ఆర్థిక పురోగతిని ముందుకు తీసుకెళ్లడానికి ప్రపంచవ్యాప్తంగా వివిధ రంగాల్లో ప్రతిభ ఉన్నవారికి చైనా తన దేశ ద్వారాలు తెరిచింది.

04

## రాజీ పడేదే లేదు

- కృష్ణా ట్రిబ్యునల్ ముందు ప్రభుత్వం వాదనలు
- కృష్ణా జలాల్లో తెలంగాణ హక్కు కోసం రాజీ లేదు
- ట్రిబ్యునల్ ముందు వాదనలు వినిపిస్తున్న ప్రభుత్వం
- 555 టీఎంసీ నీరు కావాలని డిమాండ్
- కర్ణాటక ఆల్మట్టి డ్యామ్ ఎత్తు పెంపును వ్యతిరేకించిన ఉత్తమ్ కుమార్ రెడ్డి

02



కర్ణాటక ప్రభుత్వం ఆల్మట్టి డ్యామ్ ఎత్తును పెంచే అంశాన్ని తెలంగాణ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని, ఈ విషయంలో సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్రలలో ఏ ప్రభుత్వం ఉన్నా తమ రాష్ట్ర వాటా విషయంలో రాజీ పడేది లేదని.. కృష్ణా, గోదావరి జలాల్లో తమ వాటా కోసం రాజీలేని పోరాటం చేస్తామని స్పష్టం చేశారు.



## నెలల తరబడి పెండింగ్‌లో రేషన్ కమీషన్

కేంద్ర,రాష్ట్ర ప్రబుత్వాలపై మండిపడ్డ హరీష్ రావు

03

నెలల తరబడి రేషన్ కమీషన్ చెల్లించకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రేషన్ డీలర్ల జీవితాలతో చెలగాటం ఆడటం దుర్మార్గం అని హరీష్‌రావు మండిపడ్డారు. కాంగ్రెస్, బిజెపి ప్రభుత్వాల తీరుతో పస్తులుండే పరిస్థితి రావడం శోచనీయం అని ఆవేదన వ్యక్తం చేశారు.

## డీసీసీ అధ్యక్షుల నియామకంపై కాంగ్రెస్ కసరత్తు

పరిశీలకులతో నివేదికలు సిద్ధం చేస్తున్న పార్టీ

03





03

## కేటీఆర్‌కు అరుదైన గౌరవం

తాల్ హాస్పిటల్స్ హెల్త్‌ఫెస్ట్ 2025కు ఆహ్వానం

## మావోయిస్ట్ పార్టీలో గందరగోళం



- మల్లోజుల లేఖపై పార్టీలో అసహనం
- పార్టీకి సంబంధంలేదని వెల్లడి
- వేణుగోపాల్‌ను ఉద్యమద్రోహిగా ప్రకటన
- ఆయుధాలు సరెండర్ చేయాలని ఆదేశం

04



## దవాఖానల నిర్వహణలో ఆ మూడే కీలకం

02

మంత్రి దామోదర రాజా నర్సింహా

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలు...



# మేడారం పాపమేంది

మొదటి పేజీ తరువాయి

సమ్మక్క- సారలమ్మ ఆశీస్సులతో 2023 ఫిబ్రవరి 6న ఇక్కడినుంచే పాదయాత్ర మొదలు పెట్టా. తెలంగాణకు పట్టిన చీడపీడలను వదిలించేందుకు ఈ గడ్డపై నుంచి అడుగులు వేశాం. ఆనాడు పాలకులు సమ్మక్క - సారలమ్మ ఆలయ అభివృద్ధిపై వివక్ష చూపారు. కానీ, మా ప్రభుత్వం ఎన్ని రూ.కోట్లయినా మంజూరు చేసేందుకు సిద్ధంగా ఉంది. ఆదివాసులను, పూజారులను, సంప్రదాయ కుటుంబాలను ఇందులో భాగస్వాములను చేస్తున్నాం అని అన్నారు. సమ్మక్క, సారలమ్మ ఆశీర్వాదంతోనే ప్రజా ప్రభుత్వం ఏర్పడింది. శాశ్వత ప్రాతిపదికన ఆలయాన్ని అభివృద్ధి చేయాలని నిర్ణయించాం. స్థానికుల అభిప్రాయాలు తెలుసుకొనేందుకే ఇక్కడికి వచ్చానని వివరించారు. 100 రోజుల్లో పనులు పూర్తయ్యేలా అధికారులు చూడాలి. రాతి కట్టడాలతోనే నిర్మాణాలు ఉండేలా డిజైన్లు రూపొందించాం. ప్రకృతి వైపరీత్యాలను తట్టుకొనేలా నిర్మాణాల రూపకల్పన చేశాం. జంపన్నవాగులో నీరు నిల్వ ఉండేలా ప్రణాళికలు రూపొందించాలి. రాబోయే వంద రోజుల్లో నిష్ఠతో పనులు పూర్తి చేయాలి. రాతి కట్టడాలే నిర్మిస్తాం. మహా జాతర నాటికి పనులు పూర్తి చేస్తాం. స్థానికుల భాగస్వామ్యం, సహకారంతోనే ఇది సాధ్యం. మహా జాతరకు మళ్లీ వస్తా. ఈసారి జాతరను గొప్పగా చేసుకుందాం అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. అంతకుముందు మేడారం ఆలయ అభివృద్ధిపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో భాగంగా పూజారులు, ఆదివాసీ సంఘాల ప్రతినిధుల అభిప్రాయాలను సీఎం రేవంత్ తెలుసుకున్నారు. పోరాటానికి, పౌరుషానికి స్ఫూర్తి సమ్మక్క, సారలమ్మలు. ఆ అమ్మవార్ల ఆశీర్వాదంతో ప్రజాప్రభుత్వం ఏర్పడింది. నేను ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పటి నుంచి వనదేవతలను సందర్శిస్తున్నా. ప్రకృతి వైపరీత్యాలనూ తట్టు-కునేలా శాశ్వత ప్రాతిపదికన ఆలయాన్ని అభివృద్ధి చేయాలని నిర్ణయించాం. సంప్రదాయంలో వీసమెత్తు కూడా తేడా రాకుండా ఉండాలనేదే మా అభిమతం. ఆదివాసీ పోరాట చరిత్రను, స్ఫూర్తిని భవిష్యత్తు తరాలకు అందించేలా పనిచేయాలని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ సమావేశంలో ఆలయ పూజారులు, ఆదివాసీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. అలయ అభివృద్ధి, విస్తరణకు సంబంధించిన ప్రణాళికలు, డిజైన్‌లను అధికారులు పూజారులకు, ఆదివాసీ సంఘాలకు వివరించారు. ఈ ప్రణాళికలపై ఆలయ పూజారులు, ఆదివాసీ సంఘాల ప్రతినిధుల అభిప్రాయాలు తెలుసుకున్న సీఎం, వారి ఏకాభిప్రాయం పొందిన తర్వాతనే పనులు ప్రారంభించాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా ఆయన ఆదివాసీల సంస్కృతికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు- స్పష్టం చేశారు. ఆదివాసీలు దేశానికి మూలవాసులని, వారి సంప్రదాయాలు, విశ్వాసాలను పరిగణనలోకి తీసుకుని మాత్రమే ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని.. వారి సంప్రదాయంలో ఏమాత్రం మార్పు రాకుండా చూస్తామని హామీ ఇచ్చారు. ఆలయ అభివృద్ధిని డబ్బులతో కాకుండా భక్తితో చూడాలని, ఈ నమ్మకాన్ని మరింత పెంచేలా పనులు జరగాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ పనులు వంద రోజుల్లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం నిధులు విడుదల చేయడానికి సిద్ధంగా ఉందని, పనులను పూర్తి చేసే బాధ్యత అధికారులదేనని పేర్కొన్నారు. జంపన్న వాగులో నీరు నిల్వ ఉండేలా చెక్‌డ్యామ్‌లు నిర్మించాలని సాగునీటి పారుదల శాఖ అధికారులను ఆదేశించారు. ఇంకా ఆలయ అభివృద్ధి కోసం ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు- చేయాలని కూడా సూచించారు. తన రాజకీయ ప్రస్థానం గురించి మాట్లాడుతూ.. తాను ఎమ్మెల్యేగా ఎన్ని-కై-నప్పటి నుంచి అమ్మవార్లను దర్శించుకుంటున్నానని అమ్మవార్ల ఆశీర్వాదంతోనే ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని పేర్కొన్నారు. ఆదివాసీల పోరాటానికి సమ్మక్క, సారలమ్మలు స్ఫూర్తి అని కొనియాడారు. ఆదివాసీలు దేశానికి మూలవాసులని పేర్కొంటూ, వారి సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఐటీడీఏ ప్రాంతాల్లో అదనంగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసినట్లు చెప్పారు. ఏ సంక్షేమ పథకం అయినా ఆదివాసీల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని అమలు చేస్తున్నామని అన్నారు. సమ్మక్క సారక్కల గద్దెల అభివృద్ధి, ప్రాంగణ పునర్నిర్మాణం మా జీవితంలో గొప్ప ఘట్టం. ఆలయ అభివృద్ధికి ఎన్ని కోట్లయినా ప్రభుత్వం మంజూరు చేసేందుకు సిద్ధం. ఈ కార్యక్రమంలో ఆదివాసీలు, పూజారులు, సంప్రదాయ కుటుంబాలందరినీ భాగస్వాములను



చేస్తున్నాం అని స్పష్టం చేశారు. మహాజాతరకు ముందే పనులు పూర్తిచేసేలా అధికారులు పగలు, రాత్రి పనిచేయాలని ఆదేశించారు. భక్తితో, సమ్మక్క మాలధారణ చేసినట్లుగా విధులు నిర్వర్తించాలని సూచించారు. అదే సమయంలో, కేంద్రంపై విరుచుకుపడిన సీఎం రేవంత్ రెడ్డి, కుంభమేళాకు వేలకోట్లు- ఇస్తున్న కేంద్రం, ఆదివాసీ కుంభమేళా మేడారం జాతరకు నిధులు ఎందుకు ఇవ్వడంలేదు? జాతీయ స్థాయిలో మేడారం జాతరకు గుర్తింపు ఇవ్వాలని, నిధులు మంజూరు చేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేస్తున్నాం' అని స్పష్టం చేశారు. మహాజాతర సమయంలో తిరిగి వచ్చి, ఈ జాతరను మరింత ఘనంగా నిర్వహిస్తామని భక్తులకు హామీ ఇచ్చారు. చివరగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలయ పూజారులను సత్కరించారు. అలాగే ఆయన నిలువెత్తు బంగారాన్ని అమ్మవారికి సమర్పించారు.



## డీసీసీ అధ్యక్షుల నియామకంపై కసరత్తు

### పరిశీలకులతో నివేదికలు సిద్ధం చేస్తున్న పార్టీ

**హైదరాబాద్, సెప్టెంబర్ 23:** తెలంగాణలో డీసీసీ అధ్యక్షుల నియామక ప్రక్రియను సీరియస్‌గా ప్రారంభించడానికి ముందుగా 22 మంది పరిశీలకులను కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం నియమించింది. ఈ నియామక పక్రియలో జిల్లా స్థాయి బాధ్యతలు పరిశీలకులకి అప్పగించబడ్డాయి. ప్రత్యేకంగా నియమించబడిన పరిశీలకులు ప్రతి జిల్లాలో డీసీసీ అధ్యక్షుల ఎంపికపై సూపర్ పవర్స్ కలిగి ఉంటారు. దీని ద్వారా నియామక పక్రియ పూర్తిగా పారదర్శకంగా, సమగ్రంగా జరుగుతుందని పార్టీ వర్గాలు అంటున్నాయి. తెలంగాణలోని డీసీసీ అధ్యక్షుల ఎంపిక కోసం పరిశీలకులు సీరియస్‌గా కసరత్తు చేస్తున్నారు. అన్ని నియామకాలు, నియమాలు కఠినంగా పరిశీలించి, అనవసర అడ్డంకులు లేకుండా అధ్యక్షులను ఎంచుకోవడం కోసం ఈ ప్రయత్నం జరుగుతోంది. పరీక్షల తర్వాత, పరిశీలకులు జిల్లా అధ్యక్షుల ఎంపికను ముగించి, ఆఒఈఈ అధికారికంగా ప్రకటించనుంది. త్వరలోనే తెలంగాణలో ప్రతి జిల్లాకు డీసీసీ అధ్యక్షులు పూర్తి స్థాయిలో నియమించబడతారు. ఈ చర్య, కాంగ్రెస్ పార్టీలో లోకల్ లెవల్ నాయకత్వాన్ని పునర్నిర్మించడానికి, కేంద్రం , రాష్ట్ర నాయకత్వం మధ్య సమన్వయాన్ని బలోపేతం చేయడానికి కీలకంగా ఉందని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

## పీసీ ఘోష్ కమిషన్ నివేదికను కొట్టేయండి : స్మితా సబర్వాల్

### హైకోర్టులో సవాల్ చేసిన సీనియర్ ఐఏఎస్



**హైదరాబాద్, సెప్టెంబర్ 23:** సీనియర్ ఐఏఎస్ అధికారి స్మితా సభర్వాల్ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. కాళేశ్వరం అంశంపై పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను హైకోర్టులో ఆమె సవాల్ చేశారు. నోటీసుల జారీ, వాంగ్మూలం నమోదు చేసిన విధానాన్ని సవాల్ చేసిన ఆమె.. ఆ నివేదికను కొట్టివేయాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు. ఈ నివేదిక ఆధారంగా తనపై తదుపరి చర్యలు చేపట్టకుండా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని కోరినట్లు- సమాచారం. ప్రస్తుతం ఈ పిటిషన్ రిజిస్ట్రీ పరిశీలనలో ఉండగా.. పరిశీలన పూర్తయి లిస్ట్ అయిన తర్వాత విచారణకు వచ్చే అవకాశం ఉంది. ఇప్పటికే ఈ వ్యవహారంలో ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి, నీటిపారుదల శాఖ మాజీ ముఖ్య కార్యదర్శి ఎస్కే జోషీ హైకోర్టును ఆశ్రయించగా ఆయనకు ఇటీ-వల ఊరట లభించింది. కమిషన్ నివేదిక సిఫారసుల ఆధారంగా ఆయనపై ఎలాంటి చర్యలు తీసుకోరాదంటూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. మరోవైపు, ఈ నివేదికను సవాల్ చేస్తూ దాఖలు చేసిన పిటిషన్‌లో కౌంటర్లు దాఖలు చేయాలని ఆదేశిస్తూ విచారణను కేసీఆర్, హరీశ్‌రావుల పిటిషన్‌తోపాటు- అక్టోబరు 7కి హైకోర్టు వాయిదా వేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజాగా స్మితా సభర్వాల్ సైతం ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు.

## గ్రూప్-1 రద్దుపై మరో అప్పీల్

### విచారణకు స్వీకరించిన సీజే ధర్మాసనం

**హైదరాబాద్, సెప్టెంబర్ 23:** తెలంగాణలో గ్రూప్-1 జనరల్ ర్యాంకింగ్ లిస్ట్, మార్కుల జాబితాను రద్దు చేస్తూ ఇటీవల వెలువడిన తీర్పుపై హైకోర్టులో మరో అప్పీల్ దాఖలైంది. గ్రూప్-1 ఉద్యోగానికి ఎంపికైన అభ్యర్థి ఒకరు ఈ అప్పీల్ దాఖలు చేశారు. జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు గతంలో ఇచ్చిన తీర్పును కొట్టివేయాలని విజ్ఞప్తి చేశారు. దీంతో సదరు అభ్యర్థి అప్పీల్‌ను సీజే ధర్మాసనం విచారణకు స్వీకరించింది. టీజీపీఎస్సీ కూడా అప్పీల్ దాఖలు చేశారని న్యాయవాది పేర్కొనగా.. ఈ రెండు పిటిషన్లు కలిపి బుధవారం విచారిస్తామని ధర్మాసనం స్పష్టం చేసింది. గ్రూప్-1 మెయిన్ పత్రాల పునర్ మూల్యాంకనం చేయాలంటూ గతంలో సింగిల్ బెంచ్ తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. టీ-జీపీఎస్సీ విడుదల చేసిన ర్యాంకుల లిస్టు రద్దు చేసిన జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు.. ఎనిమిది నెలల్లో మెయిన్స్ పత్రాల పునర్‌మూల్యాంకనం చేయాలని టీ-జీపీఎస్సీని ఆదేశించిన విషయం తెలిసిందే. ఒకవేళ ఎనిమిది నెలల్లో పక్రియ పూర్తి చేయపోతే మెయిన్స్ మళ్లీ నిర్వహించాలని ఆదేశించారు. దీనిపై గ్రూప్-1 ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థుల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఓ అభ్యర్థి దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు సీజే ధర్మాసనం విచారణకు స్వీకరించింది.

## దూసుకెళ్తున్న బంగారం ధరలు



**న్యూఢిల్లీ,సెప్టెంబర్23:** బంగారం ధర రోజురోజుకు రికార్డు స్థాయిలో దూసుకెళ్తోంది. తాజాగా దిల్లీలో మరో రూ.2 వేలకుపైగా పెరిగి రూ.1,18,900లకు చేరుకుంది. ముందు రోజు రూ.1,16,000గా నమోదైన విషయం తెలిసిందే. అటు- వెండి కూడా భారీగా పెరిగింది. ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ ప్రకారం దిల్లీ మార్కెట్‌లో కిలో వెండి రూ.1,39,600కు చేరుకుంది. ఓవైపు డాలరుతో రూపాయి విలువ కనిష్ఠ స్థాయికి పడిపోవడం, హెచ్-1బీ వీసా రుసుము పెంపు నేపథ్యంలో బంగారం ధర సరికొత్త రికార్డులు సృష్టిస్తోంది.

## రాజీ పడేదే లేదు..

### కృష్ణా ట్రిబ్యునల్ ముందు ప్రభుత్వం వాదనలు

### కృష్ణా జలాల్లో తెలంగాణ హక్కు కోసం రాజీ లేదు

### ట్రిబ్యునల్ ముందు వాదనలు వినిపిస్తున్న ప్రభుత్వం

### 555 టీఎంసీ నీరు కావాలని డిమాండ్



**ఢిల్లీ, సెప్టెంబర్23:** కృష్ణా జలాల వివాదంపై ఢిల్లీలో కృష్ణా ట్రిబ్యునల్ ముందు తెలంగాణ ప్రభుత్వం తమ వాదనలను వినిపిస్తోంది. ఈ సందర్భంగా తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, తమ వాదనల వివరాలను వెల్లడించారు. కర్ణాటక ప్రభుత్వం ఆల్మట్టి డ్యామ్ ఎత్తును పెంచే అంశాన్ని తెలంగాణ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని, ఈ విషయంలో సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్రలలో ఏ ప్రభుత్వం ఉన్నా తమ రాష్ట్ర వాటా విషయంలో రాజీ పడేది లేదని.. కృష్ణా, గోదావరి జలాల్లో తమ వాటా కోసం రాజీలేని పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. తెలంగాణ తరపున సీనియర్ అడ్వకేట్ వైద్యనాథన్ మూడు రోజుల పాటు వాదనలు వినిపిస్తున్నారు. కృష్ణా నది ప్రవాహం, క్యాచ్‌మెంట్ ఏరియా, జనాభా వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని తమకు 70 శాతం నీటి వాటా కేటాయించాలని కోరుతున్నామని చెప్పారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు 555 టీఎంసీల నీటిని కేటాయించాలని ప్రభుత్వం డిమాండ్ చేస్తోంది. గత ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలతో తాము ఏకీభవించడం లేదని, అందుకే ఫైల్ రీఓపెన్ చేసి మొదటి నుంచి వాదనలను వినిపిస్తున్నామని ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. అండర్ సెక్షన్ 3 రిఫరెన్స్ పై ప్రస్తుతం విచారణ జరుగుతోందని, ఫిబ్రవరి నుంచి వాదనలు కొనసాగుతున్నాయని, ప్రస్తుతం తుది వాదనలు వినిపిస్తున్నామని తెలిపారు. ఈ వాదనలపై ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో ఇప్పటికే బ్రీఫింగ్ జరిగిందని, తెలంగాణకు రావాల్సిన నీటి వాటా కోసం పూర్తిస్థాయిలో పోరాడుతామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

## దవాఖానల నిర్వహణలో ఆ మూడే కీలకం

### వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజా నర్సింహా



**హైదరాబాద్, సెప్టెంబర్ 23:** ప్రభుత్వ హాస్పిటళ్ల నిర్వాహణలో సానిటేషన్, సెక్యూరిటీ, పేషెంట్ కేర్ వర్కర్ల పాత్ర అత్యంత కీలకమైనదని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. ఈ మూడు వ్యవస్థలతో పాటు, పేషెంట్లకు అందించే డైట్ విధానంలో తీసుకు రావాల్సిన మార్పులు, ఆయా వ్యవస్థలను బలోపేతం చేయడానికి కొత్త పాలసీల రూపకల్పనపై ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులతో మంత్రి సోమవారం, జూబ్లీహిల్స్‌లోని ఆరోగ్యశ్రీ ట్రస్ట్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.సానిటేషన్, సెక్యూరిటీ, పేషెంట్ కేర్, డైట్ పాలసీల్లో ఉన్న లోపాలను, ఆ లోపాల వల్ల ఎదురవుతున్న సమస్యలను డీఎంఈ నరేంద్ర కుమార్, టీవీవీపీ కమిషనర్ అజయ్ కుమార్ మంత్రికి వివరించారు. సెక్యూరిటీ టెండర్ నిబంధనల్లో సరియైన నియమాలు లేకపోవడంతో సెక్యూరిటీ గార్డులుగా వృద్ధులను, ఫిజికల్ ఫిట్‌నెస్ లేని వారిని కాంట్రాక్టర్లు నియమిస్తున్నారని.. ఈ అంశంలో మార్పు తీసుకురావాలని అధికారులు మంత్రిని కోరారు. మొత్తం సెక్యూరిటీ సిబ్బందిలో కొంత శాతం మేర ఆర్మ్‌డ్ ఫోర్సెస్‌లో పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన వారిని నియమించాలని, ఇందుకు అనుగుణంగా నిబంధనలు మార్చాలని అధికారులకు మంత్రి సూచించారు. సెక్యూరిటీ సూపర్‌వైజర్ పోస్ట్ ఉండాలని, ఈ పోస్టులో తప్పనిసరిగా రిటైర్డ్ ఆర్మీ పర్సన్ ఉండాలని మంత్రి ఆదేశించారు. హాస్పిటళ్లు పరిశుభ్రంగా ఉంచడంలో సానిటేషన్ సిబ్బందితో పాటు, సెక్యూరిటీ సిబ్బంది పాత్ర కూడా ముఖ్యమని మంత్రి పేర్కొన్నారు. పేషెంట్లకు నాణ్యమైన, పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించే విధంగా నూతన పాలసీ ఉండాలని అధికారులకు మంత్రి సూచించారు. పేషెంట్ కేర్ వర్కర్లుగా క్వాలిఫైడ్ పర్సన్స్ మాత్రమే ఉండాలని మంత్రి సూచించారు. ఏఎన్ఎం, తదితర సూటబుల్ క్వాలిఫికేషన్లు ఉన్న వారికి అవకాశం ఇవ్వాలన్నారు. పేషెంట్ కేర్ వర్కర్లలో కనీసం 60 శాతానికి తగ్గకుండా మహిళలు ఉండాలని మంత్రి సూచించారు. ఈ సమావేశంలో టీజీఎంఎస్ఐడీసీ ఎండీ ఫణీంద్ర రెడ్డి, ఐపీఎం (ఫుడ్ సేఫ్టీ) డైరెక్టర్, డాక్టర్ శివలీల, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## కేసీఆర్ కుటుంబ జల్సాలకు రాష్ట్రం తాకట్టు

### లక్షల కోట్లు అప్పులు చేసి ఆగంచేశారు

### మండిపడ్డ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**ఖమ్మం, సెప్టెంబర్ 23:** రాష్ట్రాన్ని తాకట్టు పెట్టి తెచ్చిన ఏడున్నర లక్షల కోట్ల అప్పులు ఏమయ్యాయని ప్రశ్నిస్తే.. పదేండ్లు పరిపాలించిన నాయకులు అడ్డగోలుగా మాట్లాడుతున్నారని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమాలు నిలదీస్తే సమాధానం చెప్పడం లేదన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఇస్తే తెలంగాణ ప్రజల జీవితాల్లో వెలుగులు వస్తాయని భావించి సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చారని గుర్తుచేశారు. కేసీఆర్ కుటుంబం చేతిలో పదేండ్లు తెలంగాణ బందీ అయ్యిందన్నారు. రాష్ట్ర బడ్జెట్‌లో నెలకు 11 వేల కోట్ల వడ్డీలు కడుతున్నామని, గత పాలకులు చేసిన 26 వేల కోట్ల అప్పుకు 11.50 శాతం ఉన్న వడ్డీని 8 శాతానికి తగ్గించామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం కోసం క్యాబినెట్ పనిచేస్తున్న తీరును చూసి రాష్ట్రవ్యాప్తంగా వివిధ పార్టీలకు చెందిన నాయకులు కాంగ్రెస్ లో చేరుతున్నారని తెలిపారు. ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి జిల్లా నాయకులే కాదు.. ఎమ్మెల్యేలు కూడా కాంగ్రెస్ లో చేరడానికి వస్తున్నారని చెప్పారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను విధ్వంసం చేశారని, వారి కుటుంబ అవసరాల కోసం రాష్ట్రాన్ని తాకట్టు- పెట్టారని మండిపడ్డారు. అప్పుల భారం నుంచి రాష్ట్రాన్ని బయటపడేసేందుకు ప్రధానమంత్రి, కేంద్ర ఆర్థిక మంత్రిని పలుమార్లు కలిశామని చెప్పారు. రాష్ట్ర ప్రజలు ఉప్పు, పప్పు ఏది కొనుగోలు చేసినా పన్ను చెల్లిస్తున్నారని, ఆ పన్నులతోనే ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నామన్నారు. రాష్ట్ర ఖజానాలోని ప్రతి పైసాకు అధికారులు జవాబుదారీగా ఉండాలని సూచించారు. ఉద్యోగులు సకల జనుల సమ్మె చేసి ప్రత్యేక రాష్ట్రం కోసం కృషి చేస్తే గత పాలకులు ఉద్యోగులకు సంబంధించిన రూ.15 వేల కోట్ల బకాయిలు చెల్లించలేదని వెల్లడించారు. తమప్రభుత్వం రాగానే నెలకు రూ.700 కోట్ల చొప్పున ఉద్యోగుల బకాయిలు చెల్లించుకుంటూ వస్తున్నామని వివరించారు. పదేండ్లలో రాష్ట్రంలో ఒక బడి, రోడ్డు, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ప్రజలకు దక్కలేదన్నారు. గోదావరిపై లక్ష కోట్లు- అప్పు తెచ్చి కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు కుంగిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డితో కలిసి రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు నిరంతరం శ్రమిస్తున్నామని వివరించారు.

## మేమంతా గిరిజనేతరులమే

మొదటి పేజీ తరువాయి

మంగపేట మండలంలోని 23 గ్రామాలు గిరిజన పరిధిలో లేవని 1950లో రాష్ట్రపతి ఉత్తర్వులు జారీ అయ్యాయి. మేమంతా గిరిజనేతరులమే.. మా గ్రామాలను గిరిజన గ్రామాలుగా ఎలా గుర్తిస్తారు అంటూ మంగపేట మండలంలోని 23 గ్రామాల ప్రజల వాదించారు. దీంతో స్థానిక ఎన్నికల్లో 23 గ్రామాల్లో స్టే విధిస్తూ సుప్రీం ఆదేశం ఇచ్చింది. దీనిపై 2013లో గిరిజన సంఘాలు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా.. నిజాం ఆర్డర్ ఆధారంగా గిరిజన గ్రామాలుగా పరిగణించాలని తీర్పు ఇచ్చింది. రాష్ట్రపతి ఉత్తర్వులను పక్కన పెట్టి.. నిజాం ఇచ్చిన ఆదేశాలను పరిగణనలోకి తీసుకోవడంపై స్థానికులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తమ గ్రామాలను గిరిజన గ్రామాలుగా పరిగణించవద్దని పిటిషన్‌లో పేర్కొన్నారు. 1950లో రాష్ట్రపతి ఇచ్చిన ఉత్తర్వుల్లో మంగపేట మండలంలో 23 గ్రామాలు లేవని గిరిజనేతరుల తరఫు న్యాయవాది విష్ణువర్ధన్ రెడ్డి కోర్టులో వాదనలు వినిపించారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతున్న వేళ స్టే ఇవ్వాలని కోరారు. దీంతో ప్రతివాదులకు నోటీసులు జారీ చేసిన జస్టిస్ జేకే మహేశ్వరి, జస్టిస్ విజయ్ బిష్ణోయ్‌లతో కూడిన ధర్మాసనం.. హైకోర్టు ఉత్తర్వులపై స్టే విధించింది. మంగపేట పరిధిలోని 23 గ్రామాల్లో స్థానిక ఎన్నికలపైనా స్టే ఇస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలుగా..
బుధవారం
24 సెప్టెంబర్ 2025
కరీంనగర్


# వరద నష్టంపై రీసర్వే చేయాలి

- సాయం అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన
- కేంద్రం ఇచ్చిన నిధులనే వాడుకుంటున్న రాష్ట్రం
- మీడియా సమావేశంలో మండిపడ్డ ఎంపీ అర్వింద్



**నిజామాబాద్, సెప్టెంబర్ 23:** కామారెడ్డిలో వరద నష్టం అంచనాపై రీ సర్వే చేయాలని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ సూచించారు. కామారెడ్డిలో వరద నష్టానికి ఒక్క పైసా కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వ నిధులను రాష్ట్ర ప్రభుత్వం వాడుకుంటోందని గుర్తుచేశారు. మాధవనగర్, మామిడిపల్లి, అర్సపల్లి రైల్వే బ్రిడ్జిల కోసం బీజేపీ ఉద్యమాలు చేస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా మూడు ప్రాంతాల్లో ఆందోళనలు చేయాలని బీజేపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. వరద నష్టం నిధులను ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం చిల్లర వేషాలు వేస్తోందని ఎంపీ అర్వింద్ విమర్శించారు. మంగళవారం నిజామాబాద్‌లో అర్వింద్ మీడియాతో మాట్లాడారు. కామారెడ్డిలో వరద నష్టం ఇవ్వకపోతే కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఏం చేస్తున్నారని నిలదీశారు. కేసీఆర్ ప్రభుత్వం మాదిరిగానే చిల్లర వేషాలనూ కాంగ్రెస్ కూడా వేస్తోందని ధ్వజమెత్తారు. నిజామాబాద్‌లో టీ-పీసీసీ అధ్యక్షులు, ఇద్దరు ఎమ్మెల్యేలు ఉన్నా పెండింగ్ పనులకు నిధులు ఎందుకు తేవడం లేదని ప్రశ్నించారు. కర్ణాటక, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని.. ఆల్మట్టి పెంపుపై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తేల్చుకోవాలని ఎంపీ ధర్మపూరి అర్వింద్ సవాల్ విసిరారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు పార్టీలు ప్రజలను మోసం చేశాయని ధ్వజమెత్తారు. ప్రత్యామ్నాయంగా తెలంగాణలోని ప్రజలు నమ్మకంతో బీజేపీ వైపు చూస్తున్నారని చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో ఏ ఎన్నిక జరిగినా బీజేపీని గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని జోస్యం చెప్పారు. రైతు బంధు నిధులు ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని ఆరోపించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ లక్షలాది మంది రైతులకు ఏ ఒక్కసారి ఆపకుండా పీఎం కిసాన్ యోజన నిధులు జమ చేస్తున్నారని స్పష్టం చేశారు. రిటైర్‌మెంట్ డబ్బులు కూడా ఇవ్వకుండా ఉద్యోగులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు, ఉద్యోగులు నేడు బీజేపీ వైపు చూస్తున్నారని చెప్పుకొచ్చారు. దేశవ్యాప్తంగా నరేంద్ర మోదీ పాలన వైపు చూస్తున్నారని వెల్లడించారు. కార్యకర్తలు కలిసి కట్టుగా పనిచేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని దిశానిర్దేశం చేశారు.



# కేటీఆర్‌కు అరుదైన గౌరవం

**తాల్ హాస్పిటల్స్ హెల్త్‌ఫెస్ట్ 2025కు ఆహ్వానం**

**హైదరాబాద్, సెప్టెంబర్ 23:** తెలంగాణ రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్‌కు అరుదైన గౌరవం దక్కింది. అమెరికాలో జరగనున్న ప్రతిష్టాత్మక 'తాల్ హాస్పిటల్స్ హెల్త్‌ఫెస్ట్ 2025' కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరు కావాలని ఆహ్వానం అందింది. ఈ ఆహ్వానాన్ని తాల్ హాస్పిటల్స్ సీఈఓ శ్రీ సాయి గుండవెల్లి హైదరాబాద్‌లో కేటీఆర్‌కు స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఉస్మానియా యూనివర్శిటీ- మాజీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ రవీందర్ యాదవ్ కూడా గుండవెల్లి వెంట ఉన్నారు. అక్టోబర్ 24న కాలిఫోర్నియాలోని యూనివర్సిటీ- ఆఫ్ కాలిఫోర్నియా శాన్ డియాగో (÷ఖఈ÷ూఉ)లో ఈ 'హెల్త్‌ఫెస్ట్ 2025' నిర్వహించనున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్య నిపుణులు, విధాన నిర్ణేతలు, ఆవిష్కర్తలు, మార్పు తీసుకొచ్చేవారిని ఒకే వేదికపైకి తీసుకువచ్చి, భవిష్యత్ ఆరోగ్య సంరక్షణపై చర్చించడమే ఈ సదస్సు ముఖ్య ఉద్దేశం. ఈ సదస్సులో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, వ్యక్తిగత వైద్యం, డిజిటల్ హెల్త్‌కేర్ ఆవిష్కరణలు, సమీకృత వైద్య సంరక్షణ, ప్రపంచవ్యాప్తంగా మెరుగైన ఆరోగ్య సేవలకు మార్గాలు వంటి అంశాలపై విస్తృతంగా చర్చిస్తారు. ఈ అంతర్జాతీయ కార్యక్రమంలో కేటీ-ఆర్ కీలకోపన్యాసం ఇవ్వనున్నారు. తెలంగాణలో -టె-క్నాలజీ ఆధారిత పాలన, ఆవిష్కరణలతో కూడిన అభివృద్ధి, ఆరోగ్య రంగంలో తీసుకువచ్చిన విధానాలు ప్రపంచ ప్రజలకు ఎంతో విలువైనవిగా ఉంటాయని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ ఆహ్వానాన్ని కేటీఆర్ అంగీకరించినందుకు టచ్-ఎ-లైఫ్ ఫౌండేషన్ ధన్యవాదాలు తెలిపింది. హెల్త్‌ఫెస్ట్ 2025లో ఆయన భాగస్వామ్యం ఈ వేదికపై అర్థవంతమైన చర్చలకు దోహదపడుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

# చార్మినార్ వద్ద బీజేపీ బతుకమ్మ

**పాల్గొన్న బిజెపి నేత, నటి ఖుష్బూ**

**హైదరాబాద్, సెప్టెంబర్ 23:** బతుకమ్మ పండుగను పురస్కరించుకుని బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో చార్మినార్ వద్ద ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ వేడుకలో పార్టీ శ్రేణులు, ప్రజలు, సాంస్కృతిక ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ వేడుకలో తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు, తమిళ్‌నాడు బీజేపీ నేత, సినీ నటి కుష్బూ, మాజీ మంత్రి కిషన్ రెడ్డి సతీమణి కావ్య, బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పా రెడ్డి పాల్గొన్నారు. చార్మినార్ ప్రాంగణంలో పూలతో అలంకరించిన బతుకమ్మ ఆడిపాడారు. బతుకమ్మ పాటల కార్యక్రమాలు నిర్వహించారు. బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మహిళలు, పిల్లలు సాంప్రదాయ పద్ధతిలో బతుకమ్మ నృత్యం చేసి, పండుగ జరుపుకున్నారు. ఈ వేడుకల్లో కుష్బూ పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# నెలల తరబడి పెండింగ్‌లో రేషన్ కమీషన్

**కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై మండిపడ్డ హరీష్‌రావు**



**హైదరాబాద్, సెప్టెంబర్ 23:** నెలల తరబడి రేషన్ కమీషన్ చెల్లించకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రేషన్ డీలర్ల జీవితాలతో చెలగాటం ఆడటం దుర్మార్గం అని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీష్‌రావు మండిపడ్డారు. పేదలకు రేషన్ బియ్యం పంపిణీ చేస్తూ, వారి ఆకలి తీర్చుతున్న రేషన్ డీలర్లకు.. కాంగ్రెస్, బిజెపి ప్రభుత్వాల తీరుతో పస్తులుండే పరిస్థితి రావడం శోచనీయం అని ఆవేదన వ్యక్తం చేశారు. రేషన్ బియ్యం పంపిణీకి సంబంధించిన కమీషన్ అందక వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటు-ంటే ఈ ప్రభుత్వం మొద్దు నిద్ర నటిస్తుండటం దారుణమని అన్నారు. రేషన్ డీలర్లు మంగళవారం నగరంలోని తన నివాసంలో హరీష్‌రావును కలిసి తమ గోడు వెళ్లబోసుకున్నారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ, అభయహస్తం పేరిట విడుదల చేసిన ఎన్నికల మేనిఫెస్టోలో రేషన్ డీలర్లకు 5 వేల గౌరవ వేతనంతో పాటు- కమీషన్ పెంపు చేస్తామని ప్రకటించారని గుర్తు చేశారు.అధికారంలోకి వచ్చి 22 నెలలు అవుతున్నా ఇప్పటికీ అతీగతీ లేదని, ఎన్నికల ముందు అబద్దపు హామీలతో నమ్మించి, ఇప్పుడు నట్టేట ముంచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాటలు తప్ప చేతలులేని కోతల ప్రభుత్వం ఇది అని విమర్శించారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సచివాలయానికి రేషన్ డీలర్లను ఆహ్వానించి వారి సమస్యలను విని పరిష్కరించామని గుర్తు చేశారు. మెట్రిక్ టన్నుకు ఇచ్చే కమీషన్‌ను 900 నుంచి 1400 రూపాయలకు పెంచామని, ప్రభుత్వంపై 139 కోట్ల అదనపు భారం పడుతున్నా రేషన్ డీలర్ల సంతోషం కోసం కెసిఆర్ నిర్ణయం తీసుకున్నారని పేర్కొన్నారు. 2014లో మెట్రిక్ టన్నుకు 200 రూపాయలుగా ఉన్న కమీషన్‌ను, 1400 రూపాయలకు పెంచామని, 17వేలకు పైగా ఉన్న రేషన్ డీలర్ల ముఖాల్లో చిరునవ్వులు నింపామని అన్నారు. కమీషన్ చెల్లించడమే కాదు, కరోనా సమయంలో సేవలందిస్తూ మరణించిన 100 మంది డీలర్ల వారసులకు కారుణ్య నియామకం కింద డీలర్‌షిప్ మంజూరు చేశామని చెప్పారు. రేషన్ డీలర్‌షిప్ వయో పరిమితిని 40 నుంచి 50 ఏళ్లకు పెంచామని అన్నారు. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన హామీని సైతం అమలు చేయకుండా రేషన్ డీలర్ల పాలిట శకునిలా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. రేషన్ డీలర్లకు బతుకమ్మ, దసరా, దీపావళి పండుగల సంబురాన్ని లేకుండా చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దుర్మార్గ వైఖరిని హరీష్‌రావు తీవ్రంగా ఖండించారు. ఆరు నెలలుగా పెండింగ్‌లో ఉన్న కేంద్ర ప్రభుత్వ కమీషన్, రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన సెప్టెంబర్ కమీషన్‌ను వెంటనే విడుదల చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్లు- 5 వేల గౌరవ వేతనం, కమీషన్ పెంపు ప్రకటించాలని హరీష్‌రావు బిఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేశారు.



# గోడకూలి తండ్రీకూతుళ్ల మృతి

**నిజామాబాద్, సెప్టెంబర్ 23:** నిజామాబాద్ జిల్లా కోటగిరి మండల కేంద్రంలో విషాద ఘటన చోటుచేసుకుంది. గోడ కూలి తండ్రి, కుమార్తె మృతి చెందారు. మంగళవారం తెల్లవారుజామున ఈ ఘటన చోటు-చేసుకుంది. ఇంటి పక్కనే ఉన్న రైస్‌మిల్ గోడ కూలి వీరు నివాసం ఉంటున్న రేకుల షెడ్డుపై పడింది. దీంతో షెడ్డులో నిద్రిస్తున్న ఇందూరు మహేష్ కుమార్, నెలల వయసు ఉన్న చిన్నారి ప్రాణాలు కోల్పోయారు. చిన్నారి తల్లి మహేశ్వరికి తీవ్ర గాయాలు కాగా.. స్థానిక ఆస్పత్రికి తరలించారు. సోమవారం రాత్రి నుంచి కురుస్తున్న భారీ వర్షానికి రైస్‌మిల్ గోడ పూర్తిగా తడిసిపోయి కూలినట్లు స్థానికులు చెబుతున్నారు.

# బిజెపిలో చేరిన నటుడు వరుణ్ సందేశ్ తల్లి



**హైదరాబాద్, సెప్టెంబర్ 23:** సినీనటుడు వరుణ్ సందేశ్ తల్లి డాక్టర్ రమణి భాజపాలో చేరారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు ఆమెకు కాషాయ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా డాక్టర్ రమణి మాట్లాడుతూ సమాజసేవ చేయడం అంటే తనకు చాలా ఇష్టమన్నారు. హిందుత్వం అంటే తమ కుటుంబానికి ఇష్టమని.. అందుకే భాజపాలో చేరినట్లు- చెప్పారు. పార్టీ బలోపేతం కోసం తన వంతు కృషి చేస్తానని ఆమె తెలిపారు.

# వరంగల్‌లో కొత్తగా వెల్‌నెస్ సెంటర్

**ఎక్స్ వేదికగా కిషన్ రెడ్డి వెల్లడి**



**హైదరాబాద్,సెప్టెంబర్23:** వరంగల్‌లో కేంద్ర ప్రభుత్వం సైన్యాధారిత ఉద్యోగులు, పింఛన్ పొందే పౌరులకు మరింత మెరుగైన వైద్య సౌకర్యాలు అందించడానికి కొత్త సెంట్రల్ గవర్నమెంట్ హెల్త్ స్కీమ్ వెల్‌నెస్ సెంటర్ ని ఆమోదించింది. ఈ సౌకర్యం ప్రధానంగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పింఛనర్‌లకు ఉపయోగపడనుంది. అయితే, సీజీఎచ్ఎస్ వెల్‌నెస్ సెంటర్‌లో ప్రాథమిక క్షఉ చికిత్సలు సామాన్య ప్రజలకు కూడా అందుబాటులో ఉంటాయి. నరేంద్ర మోడీ నాయకత్వంలో ఈ కార్యక్రమం ప్రారంభించడం, ఉద్యోగుల సంక్షేమం, సామూహిక ఆరోగ్య పరిరక్షణపై కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ప్రాధాన్యతను మళ్ళీ ప్రస్తావిస్తుంది. ఇది 'సబ్‌కా సాత్, సబ్‌కా వికాస్' దార్శనికతకు సాక్ష్యంగా ఉంటుందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. వరంగల్‌లో కొత్త వెల్‌నెస్ సెంటర్ ఆమోదం పొందిన విషయాన్ని ఎక్స్ లో పోస్ట్ చేశారు కిషన్ రెడ్డి. ఈ కొత్త సౌకర్యం ద్వారా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పింఛనర్లు, సామాన్య ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తుండటం, ప్రాంతీయ ఆరోగ్య రంగానికి కీలక చొరవగా ఉంటుంది.

# మిషన్ భగీరథతో 42వేల కోట్లు వృధా

- ఒక్క ఇంటికీ నీరు ఇచ్చిన దాఖలాలు లేవు
- రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచిన కెసిఆర్ ప్రభుత్వం
- మంత్రి వివేక వెంకటస్వామి విమర్శలు



**మంచిర్యాల, సెప్టెంబర్ 23:** గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన మిషన్ భగీరథ పథకం అట్టర్ ఫ్లాప్ అని మంత్రి వివేక్ వెంకటస్వామి విమర్శించారు. 42 వేల కోట్ల రూపాయలతో మిషన్ భగీరథ పథకం తీసుకొచ్చి ఒక్క ఇంటికి చుక్క తాగు నీరు అందించలేదని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పథకాల పేరుతో వేల కోట్ల ప్రజా ధనాన్ని దోచుకుందని విమర్శించారు. మందమర్రి కాంగ్రెస్ కార్యాలయంలో 82 మంది లబ్ధిదారులకు మంగళవారం కల్యాణలక్ష్మి, షాది ముభారక్ చెక్కులను మంత్రి వివేక్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పాలనలో అక్రమ కేసులు, అక్రమ అరెస్టులతో కేసీఆర్ రాచరిక పాలన సాగించాడని విమర్శించారు. పదేండ్లలో రాష్ట్రాన్ని రూ. 8 లక్షల కోట్ల అప్పుల్లో ముంచాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన రూ. 8లక్షల కోట్ల అప్పుకు నెలకు రూ. 5 వేల కోట్ల వడ్డీ కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పదేండ్లలో ఒక్క రేషన్ కార్డు, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 17 లక్షల రేషన్ కార్డులు ఇచ్చామని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణి బొగ్గు గనుల ఆక్షన్‌లో పాల్గొనకుండా చేసిందని.. దీంతో ఈ ప్రాంత ప్రజలు ఉద్యోగాలు కోల్పోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో మందమర్రి ప్రాంతంలో రోడ్లు, డ్రైనేజీలు అధ్వానంగా ఉండేవని.. తానొచ్చాక 50 కోట్ల రూపాయల తో అభివృద్ధి చేపట్టానని తెలిపారు. కమిషన్ల కోసమే గత ప్రభుత్వం పెద్ద పెద్ద కట్టడాలు నిర్మించిందని ఆరోపించారు.అమృత్ స్కీంతో మందమర్రి ప్రజలకు శాశ్వత మంచినీటి సౌకర్యం కలుగుతుందని చెప్పారు.

# జీఎస్టీపై ఎనిమిదేళ్లుగా దోపిడీ

**ఇప్పుడేమో సంబరాలా: పొన్నం ఆగ్రహం**



**హైదరాబాద్, సెప్టెంబర్ 23:** జీఎస్టీ విషయంలో ప్రధాని నరేంద్ర మోడీ ప్రకటన దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ ధ్వజమెత్తారు. దేశ ప్రజలను దోచుకునేందుకే నాడు జీఎస్టీని ఆయుధంగా వాడారని, వాళ్లే పన్నులు వేసి, వాళ్లే తగ్గించి, ఇప్పుడు వాళ్లే సంబురాలు చేసుకుంటున్నారని దీనిని మించిన మూర్ఖత్వం మరొకటి ఉండదని ఆయన దుయ్యబట్టారు. మంగళవారం గాంధీ భవన్‌లో మంత్రి పొన్నం మీడియాతో మాట్లాడుతూ 8 ఏళ్లుగా జీఎస్టీ పేరుతో పేదల రక్తం తాగి ఇప్పుడు పేదలకు లబ్ధి చేసినట్టు- బిజెపి నాయకులు బిల్డప్ ఇస్తున్నారని ఆయన ఫైర్ అయ్యారు. జీఎస్టీ తగ్గింపు అంత ఎన్నికల డ్రామా అని, ఇంకా జీఎస్టీ ఫలాలు పేదోడికి అందలేదన్నారు.

# జీఎస్టీతో ముందే వచ్చిన దసరా, దీపావళి

**విజయవాడ కనకదుర్గమ్మను దర్శించుకున్న రఘునందన్**



**విజయవాడ, సెప్టెంబర్ 23:** ప్రధానమంత్రి నరేంద్రమోదీ 2025లో దసరా, దీపావళి పండుగలను జీఎస్టీ రూపంలో ముందుగానే తీసుకువచ్చారని బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్‌రావు ఉద్ఘాటించారు. కొంతమంది తెలివి లేని వాళ్లు జీఎస్టీ గురించి ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. వాళ్లందరికీ మంచి బుద్ధి ప్రసాదించాలని అమ్మవారిని కోరుకున్నానని తెలిపారు. విజయవాడ ఇంద్రకీలాద్రి దుర్గా మల్లేశ్వరస్వా మిని బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్‌రావు మంగళవా రం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అధికారులు తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం మీడియాతో ఎంపీ రఘునందన్‌రావు మాట్లాడారు. ఏపీ ప్రభుత్వం ఆలయ కమిటీలు ఇంకా వేసినట్లు లేదని, త్వరలో వేస్తారని ఆశిస్తున్నానని పేర్కొన్నారు ఎంపీ రఘునందన్‌రావు. జీఎస్టీ రూపంలో గతంలో ప్రజలపై విపరీతమైన భారాలు వేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని మండిపడ్డారు. గతంలో కాఫీ మీద కూడా జీఎస్టీ 28 శాతం ఉండేదని గుర్తుచేశారు. దేశ ప్రజల కోసం పనిచేస్తున్న ప్రధానమంత్రి నరేంద్రమోదీకి నిండు నూరేళ్లు ఆయుష్షు ఇవ్వాలని అమ్మవారిని కోరుకున్నానని పేర్కొన్నారు. 4 స్లాబులుగా ఉండే జీఎస్టీని 2 శ్లాబులుగా చేసిన ఘనత ప్రధానమంత్రి నరేంద్ర మోదీకే దక్కుతుందని ఎంపీ రఘునందన్‌రావు పేర్కొన్నారు.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలు...
4 కరీంనగర్ బుధవారం 24 సెప్టెంబర్ 2025

## సంపాదకీయం



# ఆర్థికంగా దెబ్బతీయడమే ట్రంప్ లక్ష్యం!

ట్రంప్ టారిఫ్‌లు, వీసా ఫీజులు అంతా కూడా కేవలం భారత్‌ను దృష్టిలో పెట్టుకుని చేస్తున్నవే. భారత్ ఆర్థిక మూలాలను దెబ్బతీయడమే ప్రధాన లక్ష్యంగా కనిపిస్తున్నాయి. అమెరికాకు మోకరిల్లాలే తప్ప కాలర్ ఎగరేసుకుని తిరగరాదన్న ఆధిపత్య ధోరణి ట్రంప్‌లో కనిపిస్తోంది. రష్యా నుంచి చమురు దిగుమతి అన్నది ఒక సాకు మాత్రమే. భారత్ ఆర్థిక శక్తిగా ఎదగడాన్ని జీర్ణించుకోలేక పోతున్నాడు. ఇందులో ఎలాంటి సందేహం అక్కర్లేదు. ఓట్ల కోసం భారత్‌ను,ఎన్నారైల కాల్లావేళ్లా పడి, మోడీతో చెలిమిని నటించిన ట్రంప్ గెలిచాక గేర్ మార్చడం వెనక సొంత ప్రయోజనాలు అనేకం ఉన్నాయి. భారత్ ఆర్థికంగా ఎదిగితే తమకు పోటీదారు అవుతుందన్న బెంగ ప్రధానంగా ఉంది. దీనికితోడు సైనికంగా స్వయం సమృద్ధిని సాధించడానికి కూడా ట్రంప్ తట్టుకోలేక పోతున్నాడు. ముఖ్యంగా ఆపరేషన్ సిందూర్ తరవాత ఆయనలో అసహనం పెరిగింది.భారత్ సైనిక సత్తాచాటడం స్వదేశీ ఆయుధాలతోనే పాక్ పీచమణిచింది. పాక్‌లో స్థావరం ఏర్పాటు చేసుకోవాలనుకుంటున్న అమెరికాకు ఇది గిట్టడం లేదు. పాక్‌కు తాము సరఫరా చేసిన ఆయుధాలు పని చేయకపోవడం అవమానంగా భావిస్తోంది. ఈక్రమంలోనే పాక్ ఆర్మీ చీఫ్‌ను పిలిచి ట్రంప్ మరీ చంకన కూర్చోబెట్టుకున్నారు. పాక్‌తో వాణిజ్యం మొదలు పెట్టారు. పాక్ ఆయిల్ అమ్మకం దారుగా ఎదుగుతుందని, భారత్ కూడా కొనాల్సి వస్తుందని బెదరించారు. ఇలా చేస్తూనే 50శాతం సుంకాలను ఎకాఎకిన పెంచేశారు. అమెరికన్ వ్యవసాయ ఉత్పత్తులను కొనేలా ఒత్తిడి తెస్తున్నారు. మొత్తంగా భారత్ మార్కెట్‌ను దెబ్బతీసే కుట్ర కూడా ఇందులో దాగివుంది. ఇదే క్రమంలో వీసా పిడుగులు కురిపించారు. ఒక్కసారిగా ఉలిక్కి పడేలా చేశారు. ఓ రకంగా ఇదో బెదరింపు చర్యగా చూడాలి. ఓ రకంగా చెప్పాలంటే ట్రంప్‌తో పాటు, పాక్ కూడా మోడీ తీసుకుంటున్న చర్యలను వ్యతిరేకిస్తున్నాయి. గతంతో పోలిస్తే మోడీ పాక్ పట్ల కఠినంగానే ఉంటున్నారు. అణుబెదిరింపులను పూచికపుల్లతో తీసేసారు. ప్రతిగా ఘాటుగా సమాధానం ఇస్తున్నారు. 2014లో మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత, స్వయంగా అప్పటి పాక్ ప్రధాని నవాజ్ షరీఫ్ ఇంట్లో శుభకార్యం ఉంటే లాహోర్ వెళ్లాడు. పాక్‌కి స్నేహ హస్తం చాచారు. కానీ, యథావిధిగా పాకిస్తాన్ తన బుద్ధి చూపిస్తూ వచ్చింది. పఠాన్ కోట్, ఉరీ, పుల్వామా, పహల్గామ్ ఇలా ఉగ్రవాద దాడులకు పాల్పడుతూనే ఉంది.ఇన్నాళ్లు పాకిస్తాన్‌కు ఓ ధీమా ఉండేది. భారత్‌పై దాడి చేస్తే, పాకిస్తాన్‌ను నిందిం చడం, ఆ తర్వాత ఎలాంటి చర్యలు తీసుకోరనే ధీమాతో ఉండేది. కానీ, మొదటిసారిగా ఉరీ దాడి తర్వాత, భారత సైన్యం పీఓకేలోకి వెళ్లి సర్జికల్ స్ట్రయిక్స్ చేసింది. పుల్వామా దాడి తర్వాత బాలాకోట్ స్ట్రయిక్స్ చేసింది. తాజాగా, పహల్గామ్ దాడి తర్వాత పాకిస్తాన్‌పై ఆపరేషన్ సిందూర్ తో పాక్ సైన్యం ఎయిర్ బేసులతో పాటు-, పాకిస్తాన్ లోపల ఉన్న ఉగ్రస్థావరాలను ధ్వంసం చేసింది. ఇలా భారత్ ప్రతీకారం తీర్చుకోవడం అనేది, మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాతే జరుగుతుండటంతో పాకిస్తాన్, ప్రస్తుత ప్రభుత్వాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. కొన్ని సందర్భాల్లో కాంగ్రెస్, రాహుల్ గాంధీలను పాక్ నాయకులు, ఆ దేశ సెలబ్రిటీలు ప్రశంసించడం చూస్తుంటే, అప్పటి యూపీఏ హయాంలోనే మా పరిస్థితి బాగుండేది అని భావిస్తున్నట్లు- కనిపిస్తోంది. అంతేగాకుండా మళ్లీ కాంగ్రెస్ అధికారంలోకి రావాలని కోరుకుంటున్నట్లు పాక్ పాలకు తీరును బట్టి అర్థం అవుతోంది. పాకిస్తాన్‌తో 1965, 1971, 1999 కార్గిల్ వార్ సమయాల్లో కూడా మన దేశం పాకిస్తాన్‌తో దౌత్య సంబంధాలను ఎప్పుడూ పూర్తిగా తెంచుకోలేదు. పాక్‌కి ఆధారమైన సిందూ నది ఒప్పందంను ఎప్పుడూ నిలుపుదల చేయలేదు. కానీ మోడీ వచ్చిన తర్వాత దాయాదికి క్లియర్ మెసేజ్ ఇచ్చారు. రక్తం, నీరు కలిసి ప్రవహించవని చెప్పి, సిందూ ఒప్పందాన్ని నిలిపేశారు. దీంతో ఒక్కసారిగా పాకిస్తాన్ లో హాహాకారాలు మొదలయ్యాయి. ఉగ్రవాదం, చర్చలు కలిసి సాగే ప్రసక్తే లేని స్పష్టం చేశారు. ఉగ్రవాదం, వాణిజ్యం కలిసి సాగవని చెప్పారు. అలాగే మనదేశంలో కూడా మోడీ రాకతో సైన్యానికి పూర్తి స్వేచ్ఛ లభించింది. సరిహద్దు ఉగ్రవాదాన్ని ఎదుర్కొనేందుకు, పాక్ కవ్వింపులను ధీటుగా ఎదుర్కొనేం దుకు ఎలాంటి అనుమతులు అక్కర లేకుండా వెంటనే నిర్ణయం తీసుకునే వెసులుబాటు సైన్యానికి కల్పించారు. గతంలో సరిహద్దుల వెంబడి పాక్ సైన్యం కాల్పులు జరపడం, మన సైనికుల్ని అపహరించి తలలు నరికిన సందర్భాలు ఉన్నాయి. కానీ మోడీ ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత పాక్ యాక్షన్‌కు అంతకన్నా సీరియస్ రియాక్షన్ ఉంటుందని తన చర్యల ద్వారా స్పష్టం చేశారు. దీంతో సైన్యం కూడా పాక్‌ని ఎప్పటికప్పుడు దెబ్బ తీస్తుంది. ఇన్నాళ్లు, పాకిస్తాన్ తన అణ్వాయుధాలను చూపిస్తూ బ్లాక్‌మెయిల్ చేసేది, ఆపరేషన్ సిందూర్‌తో ఇక ఈ బ్లాక్‌మెయిల్‌ని సహించేది లేదని భారత్ స్పష్టం చేసింది. పాక్ అణ్వాయుధాలు నిల్వ చేస్తారనే ప్రచారం ఉన్న కిరాణా హిల్స్ సమీపంలో భారత్ దాడులు చేసి గట్టి సందేశం ఇచ్చింది. ప్రధాని మోడీ కూడా ఇక పాక్ అణ్వాయుధ బెదిరింపులకు భయపడేది లేదని తేల్చి చెప్పారు. ముంబై ఉగ్రదాడుల సమయంలో భారత్ వైఖరి, కాంగ్రెస్ ప్రతిస్పందనతో పోలిస్తే మోడీ వచ్చాక కాస్త మార్పు వచ్చిందని దేశ ప్రజలే చెబుతున్నారు. అందుకే పాకిస్తాన్ ప్రజలు, అక్కడి నేతలు మోడీ ఎన్నికల్లో ఓడిపోవాలని కోరుకుంటున్నారు. మోడీ ఓడిపోవాలని పాక్ కోరుకుంటున్నట్లు పాక్ మాజీ మంత్రి ఫవాద్ చౌదరి అన్నారు. మాజీ విదేశాంగ మంత్రి బిలావల్ భుట్టో, సిట్టింగ్ ఎంపీలు పదే పదే మోడీని విమర్శిస్తూ వస్తున్నారు. అమెరికా తోడు వచ్చింది కనుక ఇక తమకు తిరుగులేదని భావిస్తోంది. తాజాగా ట్రంప్ తీసుకుంటున్న చర్యలు కూడా ఓ రకంగా పాక్‌కు అనుకూలంగా తీసుకున్న నిర్ణయాలుగానే చూడాలి.

# మావోయిస్ట్ పార్టీలో గందరగోళం

- మల్లోజుల లేఖపై పార్టీలో అసహనం
- పార్టీకి సంబంధం లేదని వెల్లడి
- వేణుగోపాల్‌ను ఉద్యమద్రోహిగా ప్రకటన
- ఆయుధాలు సరెండర్ చేయాలని ఆదేశం


భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)
తెలంగాణ రాష్ట్ర కమిటీ



**ఖమ్మం, సెప్టెంబర్ 23:** మావోయిస్ట్ పార్టీలో గందరగోళం నెలకొంది. అగ్రేతలు ఒక్కొక్కరే నేలకు ఒరుగుతున్నారు. పటిష్ట నాయకత్వం లేకుండా పోయింది. దీనికితోడు కోవర్ట్ ఆపరేషన్లు పార్టీ ఉనికినే దెబ్బతీస్తున్నాయి. మరోవైపు వరుస ఎన్‌కౌంటర్లు పార్టీని తుడిచి పెట్టేలా చేస్తోంది. ఆపరేషన్ కగార్‌తో నేతలను మట్టుబెడుతున్నారు. రిక్రూట్‌మెంట్ కూడా పూర్తిగా ఆగిపోయింది. ఈ క్రమంలో సాయుధ పోరాటానికి తాత్కాలిక విరమణ ప్రకటించాలని తమ పార్టీ నిర్ణయించుకుంటున్నదని మావోయిస్టు సీనియర్ నేత మల్లోజుల వేణుగోపాల్ అలియాస్ భూపతి రాసిన లేఖ కలకలం సృష్టిస్తోంది. దీంతో తేరుకున్న మావోయిస్టులు అది పార్టీ విధానం కాదని ప్రకటించింది. ఆయనను ఉద్యమద్రోహిగా ప్రకటించింది. మల్లోజులపై మావోయిస్టు కేంద్ర కమిటీ చర్యలు తీసుకుంది. అతడిని ద్రోహిగా ప్రకటించడంతోపాటు ఆయన వద్ద ఉన్న ఆయుధాలను వెంటనే పార్టీకి అప్పగించాలని ఆదేశించింది. లేనట్లయితే వాటిని పీపుల్స్ గొరిల్లా ఆర్మీ స్వాధీనం చేసుకుంటుందని హెచ్చరించింది. ఆయుధాలు వదిలేసేందుకు సిద్ధంగా ఉన్నా మంటూ కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి హోదాలో అభయ్ పేరుతో మల్లోజుల వేణుగోపాల్ ఇటీవల లేఖ విడుదల చేసిన క్రమంలో పార్టీలో గందరగోళం ఉందని అర్థం చేసుకోవచ్చు. ఆ ప్రకటనను తప్పుబట్టిన కేంద్ర కమిటీ, పార్టీపై మల్లోజుల వేణుగోపాల్ తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించింది. కాల్పుల విరమణ, శాంతి చర్చలపై అతడి ప్రకటనను ఖండించింది. లొంగిపోయేందుకే ఇలాంటి ప్రకటనలు చేస్తున్నారని పేర్కొంది. మావోయిస్టు నేత మల్లోజుల కోటేశ్వరరావు అలియాస్ కిషన్‌జీకి వేణుగోపాలరావు తమ్ముడు అవుతారు. మారిన ప్రపంచ, దేశ పరిస్థితుల దృష్ట్యా.. ఆయుధాలను విడిచిపెట్టి ప్రధాన స్రవంతి లో చేరాలని ప్రధాని, కేంద్ర హోం శాఖ మంత్రి, సీనియర్ పోలీస్ అధికారులు నిరం తరం చేసిన అభ్యర్థనల దృష్ట్యా తమ పార్టీ ఆయుధాలను వదులుకోవాలని నిర్ణయించుకుంటున్నదని ఆ పార్టీ నేత అభయ్ పేరుతో ఈ నెల 16న ఒక లేఖ విడుదలైన విషయం తెలిసిందే. మావోయిస్టు పార్టీ సుప్రీం లీడర్ బసవరాజు మృతి తరువాత ఇటీవల కొత్త నాయకత్వంలో భాగంగా ఆయన స్థానంలో తిప్పిరి తిరుపతిని ప్రధాన కార్యదర్శిగా ఎంచుకున్న నేపథ్యంలో ఈ లేఖ విడుదల అవ్వడం మరింత సంచలనం కలిగిస్తున్నది. అంతేకాకుండా, ఎన్నడూ లేని విధంగా మావోయిస్టు నేత ఫొటోతో ఆ పార్టీ లేఖను విడుదల చేయడం దేశంలోని మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో చర్చానీయాంశంగా మారింది.

# జీఎస్టీ అమలు పర్యవేక్షిస్తున్నాం

**కేంద్ర ప్రభుత్వ వర్గాలు • అమలు చేయని వారి వివరాలు ఆరా**




**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23:** జీఎస్టీ సంస్కరణలు అమల్లోకి రావడంతో నిత్యావసరాల నుంచి కార్ల వరకు పన్నుల భారం తగ్గి, కొనుగోలుదార్లకు భారీగా సొమ్ము ఆదా కానుంది. జీఎస్టీ 2.0 అమల్లోకి వచ్చినప్పటికీ కొన్ని ఈ-కామర్స్ వేదికలు ఆ ప్రయోజనాలను బదిలీ చేయడం లేదంటూ ఫిర్యాదులు వస్తున్నాయి. వీటిపై కేంద్ర ప్రభుత్వ వర్గాలు స్పందించాయి. ఈ ఫిర్యాదులపై ఆరా తీస్తున్నట్లు- వెల్లడించాయి. ధరల మార్పును పర్యవేక్షిస్తున్నట్లు వెల్డించింది. ఈ ఫిర్యాదులపై ఇప్పుడే స్పందించలేం. సెప్టెంబర్ 30లోగా క్షేత్రస్థాయిలో జీఎస్టీ అమలుపై నివేదిక అందనుందని పేర్కొన్నాయి. జీఎస్టీ 2.0 సోమవారం నుంచి అమల్లోకి వచ్చింది. దాంతో కిరాణా సరకులపై కుటుంబ ఖర్చులు 13శాతం తగ్గనుండగా, ఒక చిన్న కారు కొనుగోలు చేస్తే దాదాపు రూ.70,000 వరకు ఆదా కానుంది. ప్రభుత్వ అంచనాల ప్రకారం.. స్టేషనరీ, దుస్తులు, పాదరక్షలు, ఔషధాలపై ఖర్చులు 7-12శాతంతగ్గనున్నాయి. వ్యక్తిగత ఆరోగ్య, జీవిత బీమా పాలసీలపై ఉన్న 18శాతం పన్నును తొలగించడంతో.. ఈ మేరకు ఆదా కానుంది. మొత్తం 375 రకాల వస్తువులపై జీఎస్‌టీ- రేట్లు- తగ్గాయి.

# యూదులకు రాష్ట్రపతి న్యూ ఇయర్ శుభాకాంక్షలు

**న్యూఢిల్లీ,సెప్టెంబర్23:** మంగళవారం యూదుల నూతన సంవత్సరమైన 'రోష్ హషానా' సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న యూదు సమాజానికి, ఇజ్రాయిల్ అధ్యక్షుడు ఐజాక్ హెర్జోగ్‌కి భారత రాష్ట్రపతి ద్రౌపదిముర్మ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఈ సంవత్సరం యూదులందరికీ శాంతి, శ్రేయస్సు, మంచి ఆరోగ్యంతో నిండిన సంవత్సరం కావాలని ముర్మ ఆకాంక్షించారు. ఈమేరకు ఆమె సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు. సోమవారం ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహుకి ప్రధాని నరేంద్ర మోడీ రోష్ హషానా సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. విదేశాంగ శాఖా మంత్రి ఎస్. జైశంకర్ ఇజ్రాయిల్ విదేశాంగ శాఖామంత్రి గిడాన్ సార్‌కి ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు.







# ప్రతిభావంతులకు చైనా ఆహ్వానం

**కెరీర్ అవకాశాలకు పెద్దపీట**

**బీజింగ్,సెప్టెంబర్23:** 'అమెరికా ఫస్ట్' నినాదంతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రపంచ ప్రతిభకి తలుపులు మూసేస్తుంటే.. చైనా మాత్రం స్వాగతిస్తోంది. సాంకేతిక, ఆర్థిక పురోగతిని ముందుకు తీసుకెళ్లడానికి ప్రపంచవ్యాప్తంగా వివిధ రంగాల్లో ప్రతిభ ఉన్నవారికి చైనా తన దేశ ద్వారాలు తెరిచింది. నేటి ప్రపంచీకరణ ప్రపంచంలో సరిహద్దుల మధ్య ప్రతిభ మార్పిడి ఎంతో కీలకమని చైనా విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి గువో జియాకున్ నొక్కి చెప్పారు. అంతర్జాతీయ నిపుణుల ఆవిష్కరణలకు, కెరీర్ అవకాశాలను పెంపొందించడంలో చైనా తన నిబద్ధతను చాటుకుంటుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. మీడియా సమావేశంలో గువో జియాకున్ మాట్లాడుతూ.. 'ప్రపంచీకరణ ప్రపంచంలో సరిహద్దుల మధ్య ప్రతిభ ప్రవాహం ప్రపంచ సాంకేతిక, ఆర్థిక పురోగతికి కీలకం. మానవాళి పురోగతి.. కెరీర్ విజయం కోసం ప్రపంచవ్యాప్తంగా ఉన్న వివిధ రంగాలకు చెందిన ప్రతిభా వంతులు వచ్చి తమ వృత్తి నైపుణ్యాలను కొనసాగించడానికి చైనా స్వాగతిస్తుంది' అని గువో జియాకున్ అన్నారు. ఇప్పటికే యువతను ఆకర్షించడానికి చైనా కె. వీసాను ప్రవేశపెట్టింది. కాగా, ఇటీ-వల ట్రంప్ హెచ్ -1బి వీసా దరఖాస్తు వార్షిక రుసుమును లక్ష డాలర్లకు పెంచడంతో యువత ఉపాధిపై తీవ్ర ప్రభావం పడింది. విదేశీయులు అమెరికాకు వెళ్లి ఉద్యోగం చేయాలంటేనే బెంబెలెత్తిపోయే పరిస్థితి ఏర్పడింది.

# ట్రంప్ చర్యలతో ఇంటాబయటా విమర్శలు



- వీసా ఫీజుల పెంపుతో అమెరికాకు నష్టమే
- కాంగ్రెస్ ఎంపి శశిథరూర్ వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23:** హెచ్1బీ వీసాల ఫీజును లక్ష డాలర్లకు పెంచుతూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకొన్న నిర్ణయం పెను సంచలనం సృష్టించడం ఒక ఎత్తయితే , దీనిపై దేశీయంగా, విదేశాల్లోనూ విమర్శలు వెల్లువెత్తున్నాయి. ట్రంప్ నిర్ణయంపై టెక్ కంపెనీలు సమాలోచనలు చేస్తున్నాయి. దీనిపై తాజాగా కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. రాజకీయ కారణాలతోనే ట్రంప్ ఈ నిర్ణయం తీసుకొని ఉండొచ్చన్నారు. ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో శశిథరూర్ మాట్లాడుతూ...ట్రంప్ నిర్ణయాలు దేశీయ రాజకీయాలతో ముడిపడి ఉంటాయని అభిప్రాయపడ్డారు. హెచ్1బీ వీసాల కారణంగా ఎక్కువ జీతాలు తీసుకొనే అమెరికన్ల కంటే, తక్కువ జీతాలు తీసుకొనే భారతీయుల వైపే అక్కడి కంపెనీలు మొగ్గుచూపుతున్నాయని ట్రంప్ ఆయన కార్యవర్గం భావిస్తోంది. అయితే, ఫీజు లక్ష డాలర్లకు పెంచితే తమకు కావాల్సిన, ఎక్కువ నైపుణ్యం కలిగిన వ్యక్తులు మాత్రమే అమెరికాకు వస్తారని వారు అనుకుంటున్నారు. ఈ నిర్ణయం వెనక ట్రంప్ లాజిక్ ఏంటో, ఇది నిజంగా వర్కౌట్ అవుతుందా అనేది నాకు అర్థం కావడం లేదు. దీంతో అనేక కంపెనీలు ఎక్కువ ఉద్యోగాలను అవుట్‌సోర్సింగ్‌కు ఇచ్చేస్తాయని శశిథరూర్ పేర్కొన్నారు. ఇక, భారత దిగుమతులపై ట్రంప్ పెద్ద మొత్తంలో సుంకాలు విధించడంపైనా థరూర్ మాట్లాడారు. అనేక సమస్యల పరిష్కారానికి సుంకాలు అనేవి ఒక మాయా సాధనంగా ట్రంప్ భావిస్తున్నారన్నారు. ఈ టారిఫ్‌ల నుంచి వచ్చే బిలియన్ డాలర్లతో యూఎస్‌లో నెలకొన్న లోటును పూడ్చాలనేది ఆయన ఉద్దేశమై ఉంటుందన్నారు. అయితే, భారత్‌పై సుంకాల విధింపుతో ఆయనకు ఇక్కడ తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైందన్నారు. భారత్‌ను ఉద్దేశిస్తూ తరచూ ట్వీట్లు పెట్టడం, ఆయన సలహాదారుడు నవారో అభ్యంతరకర వ్యాఖ్యలతో ఇరుదేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయన్నారు. అయితే ట్రంప్ విధించిన టారిఫ్‌లు భారత్‌కు కాస్త ఎదురుదెబ్బేనన్నారు. అయితే, ప్రస్తుతం వాణిజ్య ఒప్పందానికి సంబంధించి చర్చలు జరుగుతున్న విషయాన్ని గుర్తు చేశారు. త్వరలోనే ఇరుదేశాల మధ్య సంబంధాలు మెరుగుపడతాయని తాను భావిస్తున్నట్లు- తెలిపారు. ట్రంప్ కూడా పట్టుదలకు పోయి సాధించేదేమీ ఉండదన్నారు. చివరగా దేశంలోనే ఆయన విర్శలకు గురికాక తప్పదన్నారు.

# ఇరాన్‌లో ఏటా పెరుగుతున్న మరణశిక్షలు

**మానవహక్కుల సంఘాల ఆందోళన**

**టెహ్రాన్, సెప్టెంబర్ 23 :** ఇరాన్‌లో మరణశిక్షలపై అంతర్జాతీయ మానవ హక్కుల సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. మూడు దశాబ్దాల్లో ఎన్నడూ లేనివిధంగా ఇటీవల ఈ శిక్షలను ఇరాన్ అమలు చేయడం గమనార్హం.. గతేడాది దాదాపు 975 మందికి మరణశిక్ష అమలు చేసినట్లు- అంచనా. ఈ ఏడాది ఇప్పటికే ఆ సంఖ్య దాటిపోయిందని నార్వే కేంద్రంగా పని చేసే ఐహెచ్‌ఆర్ వెల్లడించింది. బాహ్య ప్రపంచానికి తెలిసిన దానికంటే వాస్తవానికి ఈ సంఖ్య మరింత ఎక్కువగానే ఉండవచ్చని ఐహెచ్‌ఆర్ డైరెక్టర్ మహమూద్ అమిరీ-మొగద్దాం పేర్కొన్నారు. గడిచిన వారం వ్యవధిలోనే 64 మందికి మరణశిక్ష అమలు చేసిందని, సరాసరి నిత్యం తొమ్మిది మందిని ఉరి తీసినట్లు- ఇరాన్ మానవ హక్కుల బృందం వెల్లడించింది. మొత్తంగా ఏడాది ఇప్పటికే 1000 మందికి మరణదండన అమలు చేసిందని అంచనా వేసింది. గతంలో అనేక విధాలుగా మరణదండన అమలు చేసిన ఇరాన్.. ప్రస్తుతం ఉరిశిక్ష ద్వారానే ఎక్కువగా అమలు చేస్తోందని సమాచారం. అత్యధికం జైళ్లలో చేపడుతున్నప్పటికీ.. బహిరంగ శిక్షలు కూడా చేపడుతోంది. హత్య, మాదకద్రవ్యాల అక్రమ రవాణా, అత్యాచారం, లైంగిక దాడి వంటి నేరాలకు ఈ తీవ్ర శిక్ష విధించి అమలు చేస్తోంది. ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ సహా పలు అంతర్జాతీయ మానవ హక్కుల సంస్థల ప్రకారం.. చైనా తర్వాత అత్యధిక సంఖ్యలో మరణదండన అమలు చేస్తున్న దేశాల్లో ఇరాన్ రెండో స్థానంలో ఉంది. బీజింగ్ ఏటా వేలాది మందికి మరణశిక్ష అమలు చేస్తుందనే వాదన ఉన్నప్పటికీ.. ఈ విషయంలో పూర్తి వివరాలు అందుబాటులో లేవు.



నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
బుధవారం
24 సెప్టెంబర్ 2025
కరీంనగర్


# వణికిస్తున్న ఇన్‌ఫ్లూయెంజా..

## పిల్లలు, వృద్ధులు గర్భిణులు జాగ్రత్త



ప్రస్తుతం రాష్ట్రంలో ఎక్కడ చూసినా జలుబు, దగ్గు, గొంతునొప్పి, ఒళ్లు నొప్పులు తదితర లక్షణాలతో జనం ఇబ్బంది పడుతున్నారు. ముఖ్యంగా గ్రేటర్‌లో ఈ లక్షణాలతో కూడిన రోగుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతున్నది. అయితే వర్షాకాలంలో ఏర్పడే వాతావరణ మార్పుల కారణంగానే సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్నట్లు వెల్లడిస్తున్నారు. ముఖ్యంగా హెచ్3ఎన్2 ఉపరకానికి చెందిన ఇన్‌ఫ్లూయెంజా. పంజా విసురుతున్నట్లు వైద్యులు చెబుతున్నారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధులతో సతమతమవుతున్న వారిలో దాదాపు 80 శాతం మంది ఇన్‌ఫ్లూయెంజా బాధితులే. ఈ వైరస్ ఒకరి నుంచి మరొకరికి వ్యాప్తి చెందుతుంది. వర్షాకాలంలో దీనిప్రభావం అధికంగా ఉంటుంది. అయితే ఈ ఇన్‌ఫ్లూయెంజా లక్షణాలేంటి, ఇది రావడానికి గల కారణాలు, దీనికి అందుబాటులో ఉన్నచికిత్స, వైరస్ సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలను నేటి ఊపిరిలో తెలుసుకుందాం.

సాధారణంగా వర్షాకాలంలో గాలిలో తేమ శాతం అధికంగా ఉంటుంది. దీని వల్ల వాతావరణంలోని వైరస్‌లు చురుకుగా మారి గాలిలో తేలుతుంటాయి. శ్వాస తీసుకున్నప్పుడు ఇన్‌ఫ్లూయెంజా, ఇతర వైరస్‌లు సులభంగా మన శరీరంలోకి ప్రవేశించి ప్రభావం చూపుతాయి. ఫలితంగా ఆయా వైరస్‌లతో కూడిన జ్వరాలు, జబ్బులు వస్తాయి. ఇన్‌ఫెక్టెడ్ రోగి తుమ్మినప్పుడు గాని, దగ్గినప్పుడు గాని ఆ వ్యక్తి నోటి తుంపర్ల నుంచి వచ్చే వైరస్ ఎక్కువ దూరం వ్యాప్తి చెందుతుంది. దీంతో ఒకరి నుంచి మరొక్కరికి సులభంగా ఈ వైరస్ వ్యాపిస్తుంది. దీంతో ఒక ఇంట్లో వైరల్ ఫీవర్స్ వచ్చాయంటే వెంట వెంటనే పొరుగిళ్లలోని వారికి కూడా అంటుకునే అవకాశం ఉంటుంది.

### సర్వసాధారణం

డెంగ్యూ, చికున్‌గున్యా వంటి విష జ్వరాలతో పోల్చితే ఇన్‌ఫ్లూయెంజా పెద్ద ప్రమాదకరం కాదు. కానీ, సకాలంలో చికిత్స తీసుకోకుండా నిర్లక్ష్యం చేస్తే మాత్రం ఇది ప్రాణాంతకంగా మారే ప్రమాదం ఉంది. ఇన్‌ఫ్లూయెంజా అనేది కరోనా తరహాలోనే అంటు వ్యాధి. ఇది ఒకరి నుంచి మరొకరికి వ్యాపిస్తుంది. సాధారణంగా రెండు రకాల ఇన్‌ఫ్లూయెంజా వైరస్‌లు సీజనల్‌గా ప్రభావం చూపుతుంటాయి. అంటే వర్షాకాలం, శీతాకాలంలో ఎ, బి అనే రకానికి చెందిన ఇన్‌ఫ్లూయెంజా వైరస్‌లు జనంపై ప్రభావం చూపుతాయి.

ఎ-రకం ఇన్‌ఫ్లూయెంజా: ఇది వర్షాకాలం, చలికాలంలో ఎక్కువగా ప్రభావం చూపుతుంది. ఈ ఫ్లూ సోకిన వారిలో జలుబు, దగ్గు, జ్వరం, ఒళ్లు నొప్పులు లాంటి లక్షణాలు కనిపిస్తాయి.

బి-రకం ఇన్‌ఫ్లూయెంజా: ఇది కూడా చల్లటి వాతావరణంలో అంటే వానాకాలం, చలికాలంలోనే ప్రభావం చూపుతుంది. దీని లక్షణాలు కూడా దాదాపు ఎ-రకం ఇన్‌ఫ్లూయెంజా లక్షణాలనే పోలి ఉంటుంది. సాధారణంగా వర్షాకాలంలో ఎ, బి రకం ఫ్లూలే అధికంగా వస్తుంటాయి.

### పిల్లలు.. వృద్ధులపై ఎక్కువ ప్రభావం..

సాధారణంగా ఇన్‌ఫ్లూయెంజా అనేది ఎవరికైనా వచ్చిపోతుంది. కానీ, రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్నవారిలో మాత్రం ఇది తీవ్ర ప్రభావం చూపే అవకాశాలు ఎక్కువ. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణులు, షుగర్, టీబీ, హెచ్ఐవీ, టీబీ, ఆస్తమా, లంగ్ ఇన్‌ఫెక్షన్ తదితర దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు ప్రమాదకరంగా మారే అవకాశాలు ఉంటాయి. సింప్టమ్యాటిక్ ట్రీట్‌మెంట్‌తోనే తగ్గినప్పటికీ సకాలంలో సరైన చికిత్స తీసుకోకపోతే వైరస్ అనేది గుండె, ఊపిరితిత్తులు, కిడ్నీలు వంటి అవయవాలపై తీవ్ర ప్రభావం చూపే అవకాశాలు ఉంటాయి. ఫలితంగా ప్రధాన అవయవాలు దెబ్బతిని ప్రాణాంతకంగా మారే ప్రమాదం ఉంది. అందుకని సీజన్‌లలో వచ్చే జ్వరాలను ముఖ్యంగా ఇన్‌ఫ్లూయెంజా లాంటి జ్వరాలను నిర్లక్ష్యం చేయకుండా సకాలంలో చికిత్స తీసుకోవడం శ్రేయస్కరం.

### న్యుమోనియా ముప్పు..

చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణులు ఈ ఫ్లూ పట్ల అప్రమత్తంగా ఉండాలి. ఇన్‌ఫ్లూయెంజా వల్ల న్యుమోనియా ఎటాక్ అయ్యే ప్రమాదం ఉంటుంది. న్యుమోనియా వచ్చి ఊపిరితిత్తులు మొత్తం ఇన్‌ఫెక్ట్ అవుతాయి. దీంతో శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఏర్పడటమే కాకుండా సకాలంలో సరైన చికిత్స అందించకపోతే పరిస్థితి చేయిదాటవచ్చు. ప్రతి 10 మంది ఇన్‌ఫ్లూయెంజా బాధితుల్లో ఇద్దరు న్యుమోనియాకు గురవుతుంటారు. అందుకని ఈ వైరస్‌ను తేలికగా తీసుకోకూడదు. లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించి చికిత్స తీసుకోవాలి. ఇన్‌ఫ్లూయెంజాను నిర్ధారించేందుకు త్రోట్ స్వాబ్ పరీక్ష చేస్తారు. దీని ద్వారా వచ్చింది ఏ రకమైన వైరసో కూడా గుర్తించవచ్చు.

లక్షణాలు, తీవ్రమైన జ్వరం, దగ్గు, జలుబు, ఒళ్లు నొప్పులు, గొంతు నొప్పి, ఆయాసం

### తీసుకోవాల్సిన జాగ్రత్తలు

- కరోనా నియమాలు పాటించడం ఉత్తమం
- ముఖానికి మాస్క్ ధరించాలి. దీని వల్ల ఫ్లూ నుంచి రక్షణ పొందవచ్చు
- ఏదైనా వస్తువును తాకిన వెంటనే చేతులను శానిటైజ్ చేసుకోవాలి
- భౌతిక దూరం పాటించాలి. దీని వల్ల వైరస్ ఒకరి నుంచి మరొకరికి వ్యాప్తి చెందకుండా ఉంటుంది
- సాధ్యమైనంత వరకు చల్లటి పదార్థాలకు దూరంగా ఉండాలి
- ఎప్పటికప్పుడు వండిన వేడి వేడి ఆహారమే తీసుకోవాలి
- చిన్నారులు, వృద్ధులను సాధ్యమైనంత వరకు వెచ్చని వాతావరణంలో ఉండేలా చూడాలి
- ఊపిరితిత్తుల వ్యాధిగ్రస్తులు, ఆస్తమా, ఎలర్జిక్ వ్యాధులు ఉన్నవారు తెల్లవారుజామున, రాత్రి సమయాల్లో బయటికి వెళ్లకపోవడం మంచిది

### చికిత్సా పద్ధతులు

సీజనల్ వ్యాధులకు ప్రత్యేక చికిత్స అంటూ ఏమీ ఉండదు. లక్షణాల ఆధారంగా ట్రీట్‌మెంట్ అందిస్తారు. జలుబు, దగ్గు, జ్వరం తదితర లక్షణాలకు సంబంధిత ఔషధాలను సిఫారసు చేస్తారు. మూడు నాలుగు రోజులైనా లక్షణాలు తగ్గకపోతే అప్పుడు యాంటి బయాటిక్స్ ఇస్తారు. నీరసంగా ఉన్న రోగులకు ఫ్లూయిడ్స్ ఇవ్వాల్సి వస్తుంది. సకాలంలో చికిత్స తీసుకున్నట్లయితే లక్షణాల తీవ్రతను అరికట్టవచ్చు. దీని వల్ల రోగి త్వరగా కోలుకుంటాడు. నిర్లక్ష్యం చేస్తే ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తుల్లో చిన్నపాటి అనారోగ్య సమస్య కూడా ప్రాణాంతకంగా మారే ప్రమాదం ఉందని మర్చిపోవద్దు.

# పెరుగులో చక్కెర కలిపి తింటే ఏం జరుగుతుందో తెలుసా..?

## దీన్ని ఎవరు తినకూడదు అంటే..?



పెరుగును చాలా మంది ఎంతో ఇష్టంగా తింటారు. భోజనం చివర్లో పెరుగుతో తినకపోతే చాలా మందికి భోజనం చేసిన ఫీలింగ్ కలగదు. కనుకనే అధిక శాతం మంది పెరుగన్నం తినేందుకు ఇష్టపడుతుంటారు. అయితే పెరుగులో చక్కెర కలిపి తినడం కూడా చాలా మందికి అలవాటు. ముఖ్యంగా ఉత్తర భారతదేశానికి చెందిన ప్రజలు ఇలా ఎక్కువగా తింటారు. వారు మజ్జిగలో చక్కెర కలిపి దానికి లస్సీ అని పేరు పెట్టి తాగుతుంటారు. ప్రపంచ వ్యాప్తంగా పలు వర్గాలకు చెందిన ప్రజలు కూడా పెరుగులో చక్కెర కలిపి తింటుంటారు. అయితే పెరుగులో చక్కెర కలిపి తింటే అనేక లాభాలు ఉంటాయని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. పెరుగులో చక్కెర కలిపి తినడం వల్ల పలు పోషకాలు లభించడంతోపాటు పలు వ్యాధులను సైతం నయం చేసుకోవచ్చని వారు అంటున్నారు.

### జీర్ణ వ్యవస్థకు..

పెరుగు ప్రో బయోటిక్ ఆహారంగా పనిచేస్తుంది. ఇందులో ఉండే బ్యాక్టీరియా పెరుగును పులిసేలా చేస్తుంది. దీంతో పెరుగులో పోషక విలువలు పెరుగుతాయి. పెరుగులో లాక్టో బేసిల్లస్, బైఫైడో బాక్టీరియం అనే మంచి బ్యాక్టీరియా ఉంటాయి. ఇవి జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచడంలో ఎంతగానో సహాయం చేస్తాయి. జీర్ణ వ్యవస్థ పనితీరును మెరుగు పరుస్తాయి. ఆహారం సులభంగా జీర్ణం అయ్యేలా చేస్తాయి. దీంతో కడుపు ఉబ్బరం, మలబద్ధకం, అసిడిటీ, అల్సర్ వంటి సమస్యలు తగ్గుతాయి. పెరుగులో చక్కెర కలిపి తినడం వల్ల శరీరానికి తక్షణ శక్తి లభిస్తుంది. ఉత్సాహంగా మారుతారు. యాక్టివ్‌గా ఉంటారు. బద్ధకం పోతుంది. నీరసం, అలసట ఉండవు. ఎంత పనిచేసినా అలసట రాదు. రోజంతా శరీరంలో శక్తి స్థాయిలు అధికంగా ఉంటాయి.

### హై క్వాలిటీ ప్రోటీన్లు..

పెరుగులో హై క్వాలిటీ ప్రోటీన్లు ఉంటాయి. అందువల్ల దీన్ని తింటే ప్రోటీన్లు సమృద్ధిగా లభిస్తాయి. ఇవి కండరాలకు మరమ్మత్తులు చేస్తాయి. కండరాల నిర్మాణానికి దోహదం చేస్తాయి. శరీరం విధులు సక్రమంగా నిర్వహించేందుకు ఉపయోగపడతాయి. పెరుగులో క్యాల్షియం అధికంగా ఉంటుంది. ఇది ఎముకలను, దంతాలను దృఢంగా మార్చి ఆరోగ్యంగా ఉంచుతుంది. కండరాలు, నాడుల పనితీరును మెరుగు పరుస్తుంది. పెరుగులో చక్కెర కలిపి తినడం వల్ల శరీరానికి చలువ చేస్తుంది. కనుక వేడి వాతావరణంలో ఉండే వారు తింటే ఎంతగానో ఉపశమనం లభిస్తుంది. వేడి నుంచి బయట పడవచ్చు. శరీరంలో ఉండే వేడి తగ్గి శరీరం చల్లగా మారుతుంది. డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉంటారు. మూత్రం సాఫీగా జారీ అవుతుంది.

### జాగ్రత్తలు తప్పనిసరి..

అయితే పెరుగులో చక్కెర కలిపి తినడం వల్ల ఆరోగ్యకరమైన ప్రయోజనాలు కలిగే మాట వాస్తవమే అయినప్పటికీ దీన్ని మోతాదులోనే తినాలి. చక్కెరను మరీ అతిగా కలపకూడదు. లేదంటే శరీరంలో క్యాలరీలు అధికంగా చేరుతాయి. దీని వల్ల బరువు పెరిగే ప్రమాదం ఉంటుంది. ఇక డయాబెటిస్ ఉన్నవారు చక్కెరను వాడకూడదు. కానీ పెరుగును తినవచ్చు. అయితే కొవ్వు తీసిన పెరుగును తింటే మంచిది. ఇక అధిక బరువు తగ్గాలని చెప్పి డైట్‌లో ఉన్నవారు కూడా ఈ మిశ్రమాన్ని తినకపోవడమే మంచిది. అలాగే కొందరికి పాలు, పాల ఉత్పత్తులు పడవు. లాక్టోస్ ఇన్‌టాలరెన్స్ ఉంటుంది. అలాంటి వారు ఈ మిశ్రమాన్ని తినకూడదు. ఈస్ట్ ఇన్‌ఫెక్షన్లు ఉన్నవారు కూడా ఈ మిశ్రమాన్ని తినకూడదు. ఇలా పలు జాగ్రత్తలను పాటిస్తూ పెరుగు, చక్కెర మిశ్రమాన్ని తింటే ఆరోగ్యకరమైన ప్రయోజనాలను పొందవచ్చు.


# జుట్టుకు మెగ్నీషియం జట్టు



వయసుతో సంబంధం లేకుండా అందర్నీ వేధిస్తున్న సమస్య జుట్టు రాలడం. కొంతమందిలో అసలు జుట్టే పెరగట్లేదన్న ఆరోపణ ఉంటుంది. కానీ ఈ సమస్యలు వచ్చినప్పుడు అందరూ రకరకాల షాంపూలు, నూనెలు, సీరమ్‌లు అంటూ ప్రయోగాలు చేస్తారు తప్ప సమస్యకు మూలం కనుక్కోరు. నిజానికి జుట్టు ఆరోగ్యానికి శరీరంలోని మెగ్నీషియం స్థాయులకు దగ్గరి సంబంధం ఉంది. శరీరంలో మెగ్నీషియం లోపించినప్పుడే ఈ సమస్యలు వస్తాయి. ఇదే విషయాన్ని పరిశోధకులు ఎన్నో అధ్యయనాల్లో తేల్చారు కూడా. రోజువారీగా తీసుకునే ఆహారంలో శరీరానికి సరిపడా మెగ్నీషియం అందేలా చూసుకోవాలి.

అలాగే వైద్యులను సంప్రదించి మెగ్నీషియం సప్లిమెంట్లు తీసుకోవచ్చు. మాడుకు రక్త ప్రసరణ బాగా జరగడంలో, హార్మోన్ల అసమతుల్యతను తగ్గించడంలో, క్యాల్షియం స్థాయులను క్రమబద్ధీకరించడంలో మెగ్నీషియం తోడ్పడుతుంది. తద్వారా జుట్టుకు ఆరోగ్యాన్ని అందిస్తుంది. మెగ్నీషియం లోపం వల్ల మాడుకు రక్త ప్రసరణ తగ్గడంతో పోషకాలు అందక జుట్టును సమస్యలు చుట్టుముడుతాయి. శరీరంలో సరైన మోతాదులో మెగ్నీషియం లేకపోతే, క్యాల్షియం ఎక్కువై కుదుళ్లు మూసుకుపోతాయి. దానివల్ల హెయిర్ సైకిల్ దెబ్బతింటుంది. అలాగే మెగ్నీషియం లోపం ఉన్నప్పుడు యాంటి ఇన్‌ఫ్లమేటరీ లక్షణం తగ్గి మాడుపై పుండ్లు, దురద లాంటి సమస్యలు వస్తాయి. శరీరానికి తగినంత మోతాదులో మెగ్నీషియం అందాలంటే ఈ కింద పేర్కొన్న ఆహార పదార్థాలకు మీ డైట్‌లో చోటివ్వండి.

# బి12 లోపించకుండా.. బీ అలర్ట్




విటమిన్ బి12 లోపంతో బాధపడుతున్న వారి సంఖ్య నానాటికీ పెరుగుతున్నది. ముఖ్యంగా బి12 లోపం వల్ల మహిళల్లో అనేక సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయి. నిజానికి ఇది మహిళల ఆరోగ్యానికి ఒక పవర్ హౌజ్ పోషకంలాంటిది. మెదడు పనితీరు, హార్మోన్ల సమతుల్యత, గుండె, ఎముకల ఆరోగ్యానికి ఎంతగానో తోడ్పడుతుంది. కానీ, విటమిన్ బి12 లోపిస్తే కలిగే రుగ్మతలు కూడా ఎక్కువే!

- విటమిన్ బి12 ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి తోడ్పడి, ఆక్సిజన్ ప్రవాహాన్ని మెరుగుపర్చి అలసటను దూరం చేస్తుంది.
- నాడీ వ్యవస్థపై ప్రభావం చూపిస్తుంది. ఇది నరాలు, మెదడు పనితీరును మెరుగుపరుస్తుంది.
- హార్మోన్లను సమతుల్యం చేస్తుంది. ముఖ్యంగా ఈస్ట్రోజెన్, ప్రొజెస్టిరాన్‌లను క్రమబద్ధీకరిస్తుంది.
- హెూమోసిస్టీన్ స్థాయుల నియంత్రణకు విటమిన్ బి12 సహకరిస్తుంది. అలాగే ఎముకల దృఢత్వానికి తోడ్పడుతుంది.
- మహిళల్లో నెలసరిని క్రమబద్ధీకరించడంతో పాటు, గర్భిణిగా ఉన్నప్పుడు కడుపులోని బిడ్డ మెదడు ఎదుగుదలలో విటమిన్ బి12 కీలకంగా వ్యవహరిస్తుంది.
- లోపిస్తే..: శరీరంలో విటమిన్ బి12 లోపించినప్పుడు.. అలసట, జ్ఞాపకశక్తి తగ్గడం, చర్మం పసుపు రంగులోకి రావడం, నోటిలో పుండ్లు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, కంటిచూపు మందగించడం, నెలసరి సమస్యలు, మానసిక ఆందోళన, అరచేతులు, అరికాళ్లలో తిమ్మిర్లు, మంటలు రావడం తదితర లక్షణాలు కనిపిస్తాయి. ఇలాంటి పరిస్థితులు ఎదురైన వెంటనే వైద్యులను సంప్రదించి చికిత్స తీసుకోవాలి. అలాగే ఆహారం విషయంలో కచ్చితంగా జాగ్రత్తలు పాటించాలి.
- ఏం తినాలి?: సహజ పద్ధతిలో విటమిన్ బి12 పొందాలంటే ఆహారం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి. గుడ్లు, పాలు, పెరుగు, చీజ్, పండ్లు, బీట్‌రూట్, పుట్టగొడుగులు, కోడి మాంసం, మేక మాంసం, చేపలు తీసుకోవడం వల్ల తగినంత బి12 లభిస్తుంది. సమస్య తీవ్రతనుబట్టి వైద్యుల పర్యవేక్షణలో ట్యాబ్లెట్లు, ఇంజెక్షన్లు తీసుకోవచ్చు.



# రూల్ బ్రేక్ చేస్తే వాట్సాప్ చేయండి

### ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలపై వాట్సాప్‌నెంబర్ ఫొటో తీసి 9381919112కు పంపాలని విజ్ఞప్తి

### కరీంనగర్ ట్రాఫిక్ పోలీసుల సరికొత్త ఆలోచన

**నేటి సాక్షి, కరీంనగర్:** కరీంనగర్ జిల్లాలో ట్రాఫిక్ నిబంధనలను పటిష్టంగా అమలు చేయడంలో ప్రజల భాగస్వామ్యాన్ని కోరుతూ, ట్రాఫిక్ పోలీసులు ఒక కొత్త వాట్సాప్ నంబర్‌ను ప్రారంభించారు. వాహనదారులు ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించినట్లు గమనిస్తే, వాటిని ఫొటో తీసి 9381919112 నంబర్‌కు పంపాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. టైమ్ స్టాంప్ ఆప్‌తో తీసిన ఫొటోలు, వీడియోలు మాత్రమే అనుమతించబడుతాయని, తీసిన ఫొటోలు, వీడియోలపై టైమ్, డేట్‌ఉన్న వాటినే పరిగణిస్తామని ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. ఈ చొరవ ద్వారా ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలను తగ్గించి, కరీంనగర్ నగరంలో ట్రాఫిక్‌ను మరింత సురక్షితంగా, క్రమబద్ధంగా ఉంచడం లక్ష్యంగా పెట్టుకున్నట్టు చెప్పారు. ప్రజలందరూ ఈ కార్యక్రమానికి సహకరించి, సురక్షితమైన ప్రయాణానికి తోడ్పడాలని ట్రాఫిక్ పోలీసులు కోరారు.



### ఎలాంటి ఉల్లంఘనలు అంటే?

ఎలాంటి రైడింగ్‌నిబంధనల ఉల్లంఘన కింద వస్తుందో వాటిని ట్రాఫిక్ పోలీసులు సూచించారు. రాంగ్ రూట్‌లో వెళ్లడం, ట్రిపుల్ రైడింగ్, రోడ్డుపై అడ్డంగా పార్క్ చేయడం వంటి ప్రజలు గమనిస్తే, వెంటనే వాటి ఫొటోలు, వీడియోలు తీసి పంపాలని పేర్కొన్నారు.

# మూడో రోజు బతుకమ్మ పండుగ

**ప్రజానావ, వేములవాడ:** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని శ్రీ పార్వతీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో మంగళవారం రాత్రి చిన్న బతుకమ్మ పండుగ మూడవ రోజు ఉత్సవాలు ఘనంగా జరిగాయి. మహిళలు అందరూ కలిసి బతుకమ్మ పాటలు పాడుతూ, సంప్రదాయ వేషధారణలో అలరించి సందడి చేశారు. ఆలయ ధర్మగుండంలో మహిళలు బతుకమ్మలను నిమజ్జనం చేసి భక్తి భావాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో శ్రీమతి ఎల్. రమాదేవి గారు మహిళలతో కలిసి బతుకమ్మ కోలాటల్లో పాల్గొని ఆనందాన్ని పంచుకున్నారు.





# తన్మయత్వం అమ్మవార్ల దర్శనం

### రాజేశ్వరి దేవి, బ్రహ్మచారిణిగా అమ్మవారు

**నేటి సాక్షి, వేములవాడ:** వేములవాడ రాజన్న ఆలయంలో నవరాత్రి ఉత్సవాల రెండో రోజు ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం అమ్మవారు రాజేశ్వరి దేవి, బ్రహ్మచారిణి దేవి అలంకారాలలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉత్సవాల్లో లక్ష్మీ గణపతి స్వామికి అధర్వశీర్ష పఠనంతో అభిషేకం, రాజరాజేశ్వర స్వామికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, రాజరాజేశ్వరి అమ్మవారికి మహాభిషేకం, షష్టి ఉపచార పూజలు జరిగాయి. అలాగే, గాయత్రీ హెూమం, పరివార దేవతల ఆరాధన, పారాయణాలు, దేవీ భాగవత పురాణ ప్రవచనాలు నిర్వహించబడ్డాయి. సాయంత్రం వాహనసేవతో ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగనున్నాయి.



# మెసేజ్ యువర్ ఎస్పీ

### ఫిర్యాదులుంటే 6303922572కు వాట్సాప్‌చేయండి

### డయల్ 100ను సద్వినియోగం చేసుకోండి

### జిల్లా ఎస్పీ మహేష్‌బీ గితే

**నేటి సాక్షి, సిరిసిల్ల:** శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయంగా, ప్రజలకు మరింత వేగవంతమైన, పారదర్శకంగా సేవలు అందించాలనే లక్ష్యంతో అందుబాటులోకి తీసుకవచ్చిన మెసేజ్ యువర్ ఎస్పీ వాట్సాప్ నంబర్ 6303922572 మరియు అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 ని ప్రజలు సద్వినియోగం చేసుకోని ఫిర్యాదులు చేయవచ్చని జిల్లా ఎస్పీ మహేష్‌బీ గితే తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన జారీ చేశారు. మెసేజ్ యువర్ ఎస్పీ,డయల్ 100 ద్వారా జిల్లా పరిధిలో ఎక్కడ ఏ సంఘటన జరిగినా,ఎలాంటి సమచారాన్ని అయిన క్షణాల్లో పోలీసు అధికారులకు చేరవేయవచ్చని అన్నారు. ప్రధానంగా ఫిర్యాదులు,నేరాలు,ఉమెన్ హారస్మెంట్స్, ఈవ్ టీజింగ్, రోడ్డు ప్రమాదాలకు సంబంధించిన సంఘటనలు,అక్రమ రవాణా, మొదలైన సమాచారం మెసేజ్ రూపంలో అందిస్తే వెంటనే స్పందించి ఆ పరిధిలోని డీఎస్పీ లు ఇన్స్పెక్టర్లు ,ఎస్సైల దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. సమాచారం చేరవేసే వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. ఎల్లవేళలా వాట్సాప్ సేవలు అందుబాటులో ఉండేవిధంగా ఈ నెంబర్స్ తన పర్యవేక్షణలోనే ఉంటుందని ఎస్పీ వెల్లడించారు.

# బతుకమ్మ ఆడుతున్న మహిళలపై దాడి



**నేటి సాక్షి, కరీంనగర్:** కొతపల్లి శాంతినగర్‌లో సెప్టెంబర్ 21న రాత్రి బతుకమ్మ ఆడుకుంటున్న మహిళలపై దాడి చేసిన నిందితుడు షేక్ సజ్జును అరెస్ట్ చేసి, కోర్టులో హాజరు పర్చినట్టు కొత్తపల్లి సీఐ బిల్లా కోటేశ్వర్ తెలిపారు. ఆదివారం రాత్రి 9 గంటల సమయంలో శాంతినగర్‌లోని ప్రైమరీ స్కూల్ గ్రౌండ్‌లో కాలనీకి చెందిన మహిళలు బతుకమ్మ పండుగ జరుపుకుంటుండగా, అదే ప్రాంతానికి చెందిన షేక్ సజ్జు అనే వ్యక్తి వారిపై బండరాళ్లతో దాడి చేశాడు. ఈ దాడిలో కాసారపు లక్ష్మి, మధు రెడ్డి, ఎల్లమ్మ, మొగిలి అకిరానందుకు గాయాలయ్యాయి. బాధితురాలు కాసారపు లక్ష్మి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. మంగళవారం నిందితుడు షేక్ సజ్జును అరెస్ట్ చేసి కోర్టుకు తరలించారు. భవిష్యత్తులో ఎవరైనా చట్టవిరుద్ధంగా ప్రవర్తిస్తే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు.



# ఈవో కార్యాలయం భీమేశ్వర సదన్‌కు మార్పు

**నేటి సాక్షి, వేములవాడ:** రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ప్రధాన ఆలయ విస్తరణ పనుల్లో భాగంగా అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్న నేపథ్యంలో, ఆలయంలోని కార్యాలయాలను తాత్కాలికంగా భీమేశ్వర సదన్‌కు మార్చారు. మంగళవారం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (ఈవో) కార్యాలయం కూడా భీమేశ్వర సదన్‌కు తరలించారు. ఈవో కార్యాలయంతో సహా ఇంజనీరింగ్, గణాంక, పరిపాలన, లీజుల విభాగాలు మరియు ఇతర విభాగాలు భీమేశ్వర సదన్‌కు తాత్కాలికంగా మార్చబడ్డాయి. నూతనంగా ఏర్పాటు చేసిన ఈవో కార్యాలయంలో అర్చకులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ మార్పు ఆలయ విస్తరణ పనులు పూర్తయ్యే వరకు కొనసాగనుంది, తద్వారా ఆలయ పరిపాలన సజావుగా కొనసాగుతుందని అధికారులు తెలిపారు.

# 14.945 కిలోల గంజాయి దహనం



**నేటి సాక్షి, సిరిసిల్ల:** జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీసు స్టేషన్లలో నమోదైన 45 కేసుల్లో నిందితుల నుండి స్వాధీనంచేసుకున్న 14.945 -కిలోల గంజాయిని ఎన్డీపీఎస్‌చట్ట ప్రకారం జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం దహనం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మహేష్ బి.గితే మాట్లాడుతూ.. ఎన్డీపీఎస్‌యాక్ట్ లోని నియమనిబంధనల ప్రకారం జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లలో నమోదు చేయనడిన గంజాయిని దహనం చేశారన్నారు. జిల్లాలో గంజాయి రవాణాను పోలీసులు సమర్థవంతంగా నిరోధిస్తున్నారని,గంజాయి వంటి మత్తు పదార్థాలను రవాణా చేసిన, అమ్మిన, సేవించిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలో మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాల పట్ల కళాశాలల్లో పాఠశాలల్లో ప్రజల్లో,ఆవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని,అక్రమ గంజాయి రవాణాపై నిరంతరం నిఘా ఉంచుతూ నార్కోటిక్ జాగిలలతో విస్తృత తనిఖీలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఎవరైన గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలను సరఫరా చేస్తున్నట్లు సమాచారం తెలిస్తే పోలీస్ వారికి సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ తెలిపారు. ఎస్పీ వెంట సిరిసిల్ల డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, డీసీఆర్బీ సి.ఐ నాగేశ్వరరావు, ఆర్.ఎస్.ఐ రాజు, సిబ్బంది ఉన్నారు.



### గ్రామీణ బ్యాంకు స్వర్ణోత్సవం సందర్భంగా

# రక్తదాన శిబిరం

**నేటి సాక్షి, కరీంనగర్:** కరీంనగర్‌గ్రామీణ బ్యాంకు స్వర్ణోత్సవాల సందర్భంగా బుధవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఇందులో ఉద్యోగులు స్వచ్ఛందంగా పాల్గొని, రక్తదానం చేశారు. ఈ కార్యక్రంలో రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ పెండ్యాల కేశవ రెడ్డి, సెక్రటరీ ఊట్కూరి రాధాకృష్ణ రెడ్డి, మెంబెర్ సాన వేణు, గ్రామీణ బ్యాంకు రీజినల్ మేనేజర్ బాల నాగు, ఎస్ఎంవో సుబ్బారావు, సీఎంబీ విజయ్ సింగ్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్‌ఎంఎల్ఎన్‌రెడ్డి, ఇండియన్ రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.



# నేడు బంగ్లాదేశ్‌తో తలపడనున్న భారత్

## తుది జట్టులో కొన్ని మార్పులు చేసే అవకాశం



ఆసియా కప్ 2025లో భాగంగా భారత్ పాకిస్థాన్ జట్టును సూపర్-4 మ్యాచ్‌లో చిత్తుగా ఓడించింది. ఇప్పుడు ఫైనల్ బెర్త్ ఖాయం చేసుకోవడానికి నేడు బంగ్లాదేశ్‌తో తలపడనుంది. ఈ కీలక మ్యాచ్‌లో టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తుది జట్టులో కొన్ని మార్పులు చేసే అవకాశం ఉంది. బంగ్లాదేశ్ బలహీనమైన జట్టు కావడం, గత మ్యాచ్‌లో బౌలర్లు, బ్యాటర్లు కొంత ఇబ్బంది పడటంతో ఈ మార్పులు అనివార్యం కానున్నాయి. బంగ్లాదేశ్‌తో జరిగే మ్యాచ్‌లో అంత పెద్దగా భారీ మార్పులు ఉండకపోవచ్చు. అయితే కొన్ని వ్యూహాత్మక మార్పులు భారత్‌కు మేలు చేయవచ్చు. గత మ్యాచ్‌లో స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా తన స్థాయికి తగ్గ ప్రదర్శన ఇవ్వలేకపోయాడు. పాకిస్తాన్‌తో జరిగిన మ్యాచ్ లో 4 ఓవర్లలో 45 పరుగులు ఇచ్చి ఒక్క వికెట్ కూడా తీయలేకపోయాడు. ఈ టోర్నమెంట్‌లో భాగంగా జరిగిన 3 మ్యాచ్‌లలో 11 ఓవర్లలో 92 పరుగులు ఇచ్చి కేవలం 3 వికెట్లు మాత్రమే తీశాడు. కాబట్టి బుమ్రా స్థానంలో టీమిండియా నంబర్ వన్ టీ20 బౌలర్ అయిన్ అర్ష్‌దీప్ సింగ్‌కు అవకాశం లభించవచ్చు. అలాగే వికెట్ కీపర్, బ్యాటర్ సంజు శాంసన్ బ్యాటింగ్‌లో ఇబ్బం దులు పడుతున్నాడు. పాకిస్తాన్‌పై 17 బంతుల్లో కేవ లం 13 పరుగులు మాత్రమే చేశాడు. ఈ నేపథ్యంలో సంజు శాంసన్ స్థానంలో జితేష్ శర్మకు అవకాశం ఇవ్వొచ్చు.

**బంగ్లాదేశ్‌పై భారత్ తుది జట్టు (అంచనా)**

అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్, సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), తిలక్ వర్మ, సంజు శాంసన్ / జితేష్ శర్మ (వికెట్ కీపర్), హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తి, జస్ప్రీత్ బుమ్రా / అర్ష్‌దీప్ సింగ్.

## టీమిండియాకు ఐసీసీ భారీ జరిమానా!

ఆస్ట్రేలియాతో సిరీస్‌ను కోల్పోవడమే కాకుండా, భారత మహిళా క్రికెట్ జట్టుకు ఐసీసీ జరిమానా విధించింది. స్లో ఓవర్ రేట్ కారణంగా ఐసీసీ ఈ జరిమానా విధించింది. జట్టు మ్యాచ్ ఫీజులో 10 శాతం కోత విధించారు. ఈ మ్యాచ్‌కు ముందు ఆస్ట్రేలియా జట్టుపై కూడా జరిమానా విధించబడింది. ఆ జట్టు కూడా నిర్ణీత సమయంలో తమ ఓవర్లను పూర్తి చేయలేకపోయింది. ఇప్పుడు భారత జట్టు ఈ తప్పు చేసింది. భారత జట్టు నిర్ణీత సమయం కంటే 2 ఓవర్లు తక్కువ వేసింది, దానివల్ల ఈ నష్టం జరిగింది. భారత జట్టు ఆస్ట్రేలియాపై మూడో వన్డేలో 43 పరుగుల తేడాతో ఓడిపోయింది. మొదట బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా 412 పరుగులు చేయగా, దానికి సమాధానంగా భారత జట్టు 369 పరుగులు చేసింది. ఓపెనర్ స్మృతి మంధాన సెంచరీతో 125 పరుగుల అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడింది. ఆమె స్ట్రైక్ రేట్ 198 కావడం విశేషం. మంధాన 63 బంతుల ఇన్నింగ్స్‌లో 5 సిక్సర్లు, 17 ఫోర్లు కొట్టింది. ఈ క్రీడాకారిణి కేవలం 50 బంతుల్లోనే సెంచరీ చేసి చరిత్ర సృష్టించింది. మంధాన కాకుండా దీప్తి శర్మ 72 పరుగుల ఇన్నింగ్స్ ఆడింది. అలాగే, కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ కూడా 35 ఓవర్లలో 52 పరుగులు చేసింది. ఈ ఇన్నింగ్స్‌లు ఉన్నప్పటికీ, ఆస్ట్రేలియా మ్యాచ్‌ను గెలిచి సిరీస్‌ను కూడా కైవసం చేసుకుంది. భారత జట్టు వన్డే సిరీస్‌ను కోల్పోయినప్పటికీ, ప్రపంచ కప్‌కు దాని సన్నాహాలు పక్కాగా కనిపిస్తున్నాయి. ముఖ్యంగా స్మృతి మంధాన అద్భుతమైన ఫామ్‌లో ఉంది. ఈ లెఫ్ట్ హ్యాండ్ ఓపెనర్ ఆస్ట్రేలియాపై 100 సగటుతో 300 పరుగులు చేసింది. ఇందులో ఆమె 2 సెంచరీలు, ఒక హాఫ్ సెంచరీ చేసింది. దీప్తి శర్మ కూడా 66 సగటుతో 132 పరుగులు చేసింది. బౌలింగ్‌లో క్రాంతి గౌడ్ 5 వికెట్లు తీసి మంచి ప్రదర్శన కనబరిచింది. అరుంధతి రెడ్డి, దీప్తి శర్మ చెరో 4 వికెట్లు పడగొట్టారు. ఇప్పుడు సొంత గడ్డపై జరగబోయే ప్రపంచ కప్‌లో భారత జట్టు ఎలా ఆడుతుందో, అది తన మొదటి ప్రపంచ కప్ గెలవగలదా అనేది చూడాలి. భారత మహిళా జట్టు సిరీస్ కోల్పోయినప్పటికీ, ఈ మ్యాచ్‌లలో వారి బ్యాటింగ్‌లో ఉన్న దూకుడు ప్రశంసనీయం. స్మృతి మంధాన అద్భుతమైన ఫామ్ ప్రపంచ కప్‌లో జట్టుకు చాలా ఉపయోగపడుతుంది. స్లో ఓవర్ రేట్ అనేది ఒక చిన్న తప్పే అయినా, ఐసీసీ నిబంధనల ప్రకారం జరిమానా తప్పదు. ఈ పొరపాట్ల నుండి నేర్చుకుని ప్రపంచ కప్‌లో మెరుగైన ప్రదర్శన టీమిండియా ఇవ్వాలని అభిమానులు ఆశిస్తున్నారు.



## హాంకాంగ్ సిక్సెస్ కోసం భారత జట్టు కెప్టెన్‌గా కార్తీక్

భారత మాజీ క్రికెటర్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మెంటర్ దినేష్ కార్తీక్ క్రికెట్ మైదానంలోకి తిరిగి రావడానికి సిద్ధంగా ఉన్నాడు. అతను మరోసారి టీమిండియా మాజీ స్పిన్ లెజెండ్ రవిచంద్రన్ అశ్విన్‌తో కలిసి మైదానంలో కనిపించనున్నాడు. నవంబర్ 7 నుంచి 9 వరకు జరిగే హాంకాంగ్ సిక్సెస్ 2025 కోసం కార్తీక్ భారత క్రికెట్ జట్టు కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. కార్తీక్ మార్గదర్శకత్వంలో, బెంగళూరు గత సీజన్‌లో మొదటి టైటిల్‌ను గెలుచుకుంది. అతను తన అంతర్జాతీయ అనుభవం, కెప్టెన్సీ నైపుణ్యాలు, తుఫాన్ బ్యాటింగ్‌తో జట్టు పనిని సులభతరం చేయగలడు. కెప్టెన్‌గా నియమితులైన తర్వాత, కార్తీక్ మాట్లాడుతూ, “ఇంత గొప్ప చరిత్ర, ప్రపంచ గుర్తింపు కలిగిన టోర్నమెంట్ అయిన హాంకాంగ్ సిక్సెస్‌లో టీమ్ ఇండియాకు నాయకత్వం వహించడం గౌరవంగా ఉంది. ఇంత అద్భుతమైన రికార్డులు కలిగిన ఆటగాళ్ల బృందానికి నాయకత్వం వహించాలని నేను ఎదురు చూస్తున్నాను” అని తెలిపాడు. కార్తీక్ 2004లో భారత జట్టులోకి అరంగేట్రం చేసి 2022లో తన చివరి అంతర్జాతీయ మ్యాచ్ ఆడాడు. టీమిండియా తరపున 26 టెస్టులు, 94 వన్డేలు, 60 టీ20లు ఆడిన ఈ అనుభవజ్ఞుడిని తిరిగి మైదానంలోకి చూడటం అభిమానులు ఆనందంగా ఉంటుంది. అతను 257 ఐపీఎల్ మ్యాచ్‌లలో కూడా ఆడాడు. 3,577 పరుగులు చేశాడు. కార్తీక్‌కు ఐపీఎల్‌లో అనేక జట్లకు ఆడిన అనుభవం ఉంది. అతను ఢిల్లీ క్యాపిటల్స్, పంజాబ్ కింగ్స్, ముంబై ఇండియన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, గుజరాత్ లయన్స్, కోల్‌కతా నైట్ రైడర్స్ తరపున ఆడాడు. టోర్నమెంట్‌కు కార్తీక్ అందించిన సహకారం గురించి క్రికెట్ హాంకాంగ్ చైర్మన్ బుర్జీ ష్రాఫ్ వ్యాఖ్యానిస్తూ, “హాంకాంగ్ సిక్సర్స్ 2025 కోసం టీమ్ ఇండియా కెప్టెన్‌గా దినేష్ కార్తీక్‌ను స్వాగతిస్తున్నందుకు మేం చాలా సంతోషంగా ఉన్నాం. అతని నాయకత్వం, అనుభవం పోటీకి అపారమైన విలువను జోడిస్తాయి. అతని ఉనికి ఈ అద్భుతమైన క్రికెట్ పండుగను చూడటానికి ప్రపంచవ్యాప్తంగా ఉన్న అభిమానులను ఆకర్షిస్తుందని మేం విశ్వసిస్తున్నాం” అని అన్నారు.

## జట్టులోకి అక్షర్ పటేల్ తిరిగి వచ్చేనా?



ప్రస్తుత ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ సైకిల్‌లో భాగంగా భారత క్రికెట్ జట్టు వెస్టిండీస్‌తో తన స్వదేశీ సిరీస్‌ను ప్రారంభించనుంది. రెండు మ్యాచ్‌ల సిరీస్ అక్టోబర్ 2న అహ్మదాబాద్‌లో ప్రారంభమవుతుంది. ప్రస్తుత ఇది టీమిండియా రెండవ టెస్ట్ సిరీస్ అవుతుంది. సెప్టెంబర్ 24న ఈ సిరీస్‌కు టీమిండియాను ఎంపిక చేస్తారు. దీనికి ముందు, ఆటగాళ్ల ప్లేస్‌మెంట్‌ల గురించి ప్రశ్నలు లేవనెత్తుతూ కొన్ని ఊహాగానాలు వెలువడ్డాయి. వికెట్ కీపర్-బ్యాటర్ రిషబ్ పంత్ ఇండియా-వెస్టిండీస్ టెస్ట్ సిరీస్‌లో పాల్గొనలేడు. ఇంగ్లాండ్ పర్యటనలో తన కాలి గాయం నుంచి అతను ఇంకా కోలుకోలేదు. దీంతో అతను సిరీస్ మధ్యలోనే నిష్క్రమించాల్సి వచ్చింది. పంత్ గైర్హాజరీలో, ధ్రువ్ జురెల్ వికెట్ కీపింగ్ బాధ్యతలను చేపట్టనున్నాడు. నారాయణ్ జగదీశన్ రిజర్వ్ కీపర్‌గా వ్యవహరించే అవకాశం ఉంది. భారత టెస్ట్ జట్టులోకి అక్షర్ పటేల్ తిరిగి రావడం ఖాయం. అతను భారత పిచ్‌లపై సమర్థవంతంగా పనిచేస్తాడు. అతను బ్యాటింగ్‌తో కూడా ఉపయోగకరంగా ఉంటాడు. ఇది అతని సహకారాన్ని పెంచుతుంది. అతనితో పాటు, టీమిండియా స్పిన్ విభాగంలో రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్, వాషింగ్టన్ సుందర్ కూడా ఉంటారు. మిడిల్ ఆర్డర్ బ్యాట్స్‌మెన్‌లలో, మిగతా అన్ని స్థానాలు ఫిక్స్ అయ్యాయి. కానీ ఒక స్థానానికి కరుణ్ నాయర్, దేవదత్ పడిక్కల్ మధ్య పోటీ ఉంది. దేశీయ క్రికెట్‌లో అద్భుతమైన ప్రదర్శన తర్వాత నాయర్‌ను ఇంగ్లాండ్ పర్యటనకు ఎంపిక చేశారు. కానీ, అక్కడ తనదైన ముద్ర వేయలేకపోయాడు. గాయం కారణంగా పడిక్కల్‌ను ఇంగ్లాండ్ పర్యటనకు ఎంపిక చేయలేదు. అతను ఇప్పుడు ఫిట్‌గా ఉన్నాడు. ఇటీవల ఇండియా ఏ తరపున అద్భుతంగా ప్రదర్శన ఇచ్చాడు. ఇతర బ్యాట్స్‌మెన్‌లలో, యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, శుభ్‌మాన్ గిల్, సాయి సుదర్శన్ ఎంపిక కావడం ఖాయం. ఫాస్ట్ బౌలింగ్ విభాగంలో జస్ప్రీత్ బుమ్రా, మహమ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ ఎంపికయ్యే అవకాశం ఉంది. వీరిలో బుమ్రా రెండవ టెస్ట్ మాత్రమే ఆడతాడని భావిస్తున్నారు. అతను ప్రస్తుతం ఆసియా కప్‌లో ఆడుతున్నాడు. దీని ఫైనల్ సెప్టెంబర్ 28న జరగనుంది. మొదటి టెస్ట్ అక్టోబర్ 2న జరుగుతుంది. రెండింటి మధ్య నాలుగు రోజులు మాత్రమే ఉంటుంది. పనిభారం నిర్వహణను పరిగణనలోకి తీసుకుంటే, బుమ్రాకు మొదటి టెస్ట్ నుంచి విశ్రాంతి ఇవ్వవచ్చు.

## అనవసరంగా కవ్వించారు..

### బ్రహ్మోస్ లాంటి షాట్లతో వాళ్లు రిప్లై ఇచ్చారు

### పాక్ ప్లేయర్లపై మాజీ క్రికెటర్ డానిష్ కనేరియా



టీమిండియా చేతుల్లో వరుసగా ఓడిపోతున్న పాకిస్థాన్ పై ఆదేశ మాజీ ప్లేయర్ డానిష్ కనేరియా అసహనం వ్యక్తం చేశాడు. తమ చేష్టలతో అనవసరంగా టీమిండియా ఆటగాళ్లను రెచ్చగొట్టారని దుయ్యబట్టాడు. ఆదివారం దుబాయ్ వేదికగా జరిగిన ఆసియాకప్ సూపర్-4 లీగ్ మ్యాచ్ లో టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన పాక్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 171 పరుగులు చేసింది. ఓపెనర్ షాహిబ్జాదా ఫర్హాన్ (58) స్టన్నింగ్ ఫిఫ్టీతో టాప్ స్కోరర్ గా నిలిచాడు. బౌలర్లలో శివమ్ దూబేకు రెండు వికెట్లు దక్కాయి. అనంతరం ఛేజింగ్ ను 18.5 ఓవర్లలో 4 వికెట్లకు 174 పరుగులు చేసి .. మరో 7 బంతులు మిగిలి ఉండగానే, భారత్ ఈజీ విక్టరీ సాధించింది. ఓపెనర్ అభిషేక్ శర్మ ధనాధన్ ఫిఫ్టీ (39 బంతుల్లో 74, 6 ఫోర్లు, 5 సిక్సర్లు) తో టాప్ స్కోరర్ గా నిలిచి, జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు. బౌలర్లలో హారీస్ రౌఫ్ కు రెండు వికెట్లు దక్కాయి. తాజా విజయంతో సూపర్-4 పట్టికలో అగ్రస్తానాన్ని భారత్ సాధించింది. మ్యాచ్ తర్వాత కనేరియా మీడియాతో మాట్లాడుతూ.. పాక్ ప్లేయర్లపై ఫైరయ్యాడు..పాక్ బ్యాటింగ్ సమయంలో ఓపెనర్ షాహిబ్జాదా ఫర్హాన్ ఫిఫ్టీ పూర్తయ్యాక ఏకే-47 సిగ్నల్ తో భారత ఆటగాళ్లను కవ్వించాడని కనేరియా గుర్తుచేశాడు. ఆ తర్వాత ఇండియా బ్యాటింగ్ సమయంలో ఓపెనర్లు అభిషేక్, శుభమాన్ గిల్ బ్రహ్మోస్ మిస్సైళ్ల లాంటి షాట్లతో విరుచుకుపడ్డారని పేర్కొన్నాడు. భారత విధ్వంసక బ్యాటింగ్ కు పాక్ వద్ద సమాధానం లేకుండా పోయిందని, ఆటగాళ్లంతా చేష్టలుడిగి చూస్తూ ఉండిపోయారని తెలిపాడు. ఇండియా బ్యాటింగ్ ముందు ఎంత పెద్ద లక్ష్యమైనా ఇట్టే కరిగిపోతుందని, బ్యాటింగ్ పవర్ సత్తా బాగుందని ప్రశంసించాడు. ఏదేమైనా టీమ్ మేనేజ్మెంట్ పక్కా ప్రణాళికతో మైదానంలో బరిలోకి దిగాల్సి ఉందని పాక్ కు సూచించాడు. ఓటములను కప్పిపుచ్చుకునేందుకు పాక్ సాకులు వెతుకుతోందని కనేరియా విమర్శించాడు. తొలి మ్యాచ్ లో హ్యాండ్ షేక్ వివాదం, తర్వాత మ్యాచ్ రిఫరీ అండీ పైక్రాఫ్ట్ పై ఐసీసీకి ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. ఇక తాజా మ్యాచ్ లో ఫఖార్ జమాన్ క్యాచ్ ఔట్ పై రాద్ధాంతం చేస్తోందని, వికెట్ కీపర్ సంజూ శాంసన్ పట్టిన క్యాచ్ క్లీన్ గా ఉందని ప్రశంసించాడు. ఓటమిపై దృష్టి మళ్లీంచేందుకే పాక్ ఇలా చేస్తోందని విమర్శించాడు. ఏదేమైనా ఈ మ్యాచ్ లో పాక్ ఆటగాళ్లు క్లూ లెస్ గా కనిపించారని, భారత బ్యాటింగ్ ముందు తేలిపోయారని పేర్కొన్నాడు. ఇక సూపర్ -4కి నాలుగు జట్లు అర్హత సాధించాగా.. తమ తొలి మ్యాచ్ ల్లో పాక్ పై ఇండియా, శ్రీలంకపై బంగ్లాదేశ్ గెలుపొందాయి. బుధవారం లంకతో పాక్, బంగ్లాతో ఇండియా తలపడనున్నాయి. లంక-బంగ్లా మ్యాచ్ లో ఓడిన జట్టు దాదాపుగా టోర్నీ నుంచి నిష్క్రమిస్తుంది. ఇండియా-బంగ్లా మ్యాచ్ లో గెలిచిన జట్టు ఫైనల్ బెర్త్ దాదాపుగా ఖరారు చేసుకుంటుంది. 2023 లో టోర్నీ గెలిచిన భారత్, డిఫెండింగ్ చాంపియన్ హోదాలో బరిలోకి దిగుతోంది.




## అభిషేక్- గిల్‌పై యోగరాజ్‌సింగ్ ప్రశంసల వర్షం

ఆసియా కప్ 2025లో భాగంగా భారత్-పాకిస్తాన్ జట్ల మధ్య జరిగిన సూపర్-4 మ్యాచ్‌లో యువ ఓపెనర్లు అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్ అద్భుతమైన బ్యాటింగ్‌తో పాకిస్తాన్‌ను చిత్తుగా ఓడించారు. ఈ మ్యాచ్ అనంతరం మాజీ క్రికెటర్ యోగరాజ్ సింగ్ వారిద్దరి ప్రదర్శనపై ప్రశంసల వర్షం కురిపించారు. అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్ ప్రస్తుతం ఉన్న ఫామ్‌ను చూస్తుంటే వారికి 250 పరుగుల లక్ష్యం ఇచ్చినా దాన్ని ఛేదించగలరని యోగరాజ్ సింగ్ అభిప్రాయపడ్డారు. అయితే దీని కోసం వారు కనీసం 15 ఓవర్ల వరకు క్రీజులో నిలబడాలని ఆయన సూచించారు. “అభిషేక్ 12-15 ఓవర్ల వరకు ఆడాలని నేను కోరుకుంటున్నాను. జట్టు చాలా వరకు వీరిద్దరిపైనే ఆధారపడుతోంది.” అని యోగరాజ్ సింగ్ పేర్కొన్నారు. పాకిస్తాన్‌పై జరిగిన మ్యాచ్‌లో ఈ ఇద్దరూ కలిసి 105 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. అందులో అభిషేక్ శర్మ 74 పరుగులు, శుభ్‌మన్ గిల్ 47 పరుగులు చేశారు. అదే సమయంలో శుభ్‌మన్ గిల్ తన తప్పుల నుంచి నేర్చుకోవాలని యోగరాజ్ సింగ్ సలహా ఇచ్చారు. “శుభ్‌మన్ గిల్ ఒకే రకమైన బంతికి రెండుసార్లు బౌల్డ్ అయ్యాడు. అతడు ఈ విషయంలో మెరుగుపడాలి. మీరు ఎంత గొప్ప ఆటగాడు అయినా సరే, ఆట కంటే గొప్పవారు కాదు. ఆటగాళ్లు ఎప్పుడూ విద్యార్థిలా ఉండాలి” అని ఆయన సూచించారు. యువరాజ్ సింగ్ తండ్రి అయిన యోగరాజ్, అభిషేక్ శర్మ గురించి ఒక గొప్ప జోస్యం చెప్పారు. “అభిషేక్ శర్మ 20 ఓవర్ల పాటు క్రీజులో నిలబడితే, అతడు కచ్చితంగా 200 పరుగులు సాధించగలడు” అని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. అలాగే కపిల్ దేవ్ లాంటి దిగ్గజాలు యువ ఆటగాళ్లను తయారు చేయాలని యోగరాజ్ సింగ్ సూచించారు. “కపిల్ దేవ్ నా చిన్ననాటి స్నేహితుడు. అతడు గొప్ప క్రికెటర్. అతడికి క్రికెట్ గురించి చాలా తెలుసు. అతడి లాంటి దిగ్గజాలు కనీసం ఒకరిద్దరు ఆటగాళ్లను తయారు చేయాలి” అని యోగరాజ్ సింగ్ అన్నారు.

# లగ్జరీ కార్ల స్మగ్లింగ్ కేసులో కస్టమ్స్ దాడులు

## నటులు దుల్కర్ సల్మాన్, పృథ్వీరాజ్ నివాసాల్లో సోదాలు





కొచ్చి, సెప్టెంబర్ 23: మలయాళం స్టార్ హీరోస్ దుల్కర్ సల్మాన్, పృథ్వీరాజ్ సుకుమారన్ నివాసాలపై కస్టమ్స్ అధికారులు మెరుపు దాడులు చేశారు. ఈ దాడులు మంగళవారం కొచ్చిలో పృథ్వీరాజ్ థేవరాలోని ఇంట్లో, అలాగే దుల్కర్ సల్మాన్ పనమ్పిల్లి నగర్‌లోని ఇంట్లో జరిగాయి. పృథ్వీరాజ్ తిరువనంతపురంలోని ఇంటిని కూడా అధికారులు తనిఖీ నిర్వహించారు. భూటాన్ నుంచి భారత్‌లోకి అక్రమంగా లగ్జరీ కార్లను స్మగ్లింగ్ చేస్తున్న ఒక పెద్ద నెట్‌వర్క్‌పై కస్టమ్స్ అధికారులు దేశవ్యాప్తంగా దర్యాప్తు చేస్తున్నారు. ఇందులో భాగంగా ప్రముఖుల ఇళ్లపై దాడులు చేపట్టారు. కేరళలోని కొచ్చి, కోజికోడ్, మలప్పురంతో సహా దాదాపు 30 ప్రాంతాల్లో ఈ దాడులను ఏకకాలంలో కస్టమ్స్ అధికారులు చేపట్టారు. ఈ ఆపరేషన్‌కు 'నమ్‌కూర్' అని పేరు పెట్టారు. భూటాన్ సైన్యం ఉపయోగించిన లగ్జరీ కార్లను వేలంలో తక్కువ ధరలకు విక్రయించారు. అయితే ఈ పాత వాహనాలను కస్టమ్స్ సుంకాలు చెల్లించకుండా భారత్‌లోకి అక్రమంగా తరలిస్తున్నట్లు- కస్టమ్స్ అధికారులకు నిఘా వర్గాల ద్వారా సమాచారం అం౦. దీంతో దేశ వ్యాప్తంగా పలువురు, సినీ , రాజకీయ, వ్యాపార ప్రముఖుల నివాసాలపై కస్టమ్స్ అధికారులు సోదాలు చేపట్టారు. ఈ హై-ఎండ్ వాహనాలను ముందుగా హిమాచల్ ప్రదేశ్‌కు అక్రమంగా రవాణా చేసి, అక్కడ తాత్కాలిక చిరునామాలతో రిజిస్టర్ చేసుకుంటారు ఈ లగ్జరీ కార్ల ముఠా. ఆ తర్వాత వీటిని ప్రముఖ సినీ నటు-లు, వ్యాపారవేత్తలకు ఓ ముఠా అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు- అధికారులు గుర్తించారు. ఈ అక్రమ రవాణా కోసం ఏజెంట్ల నెట్‌వర్క్‌ను ఏర్పాటు- చేసుకున్నారని అధికారులు తెలిపారు. భూటాన్- భారత్ మధ్య ఉన్న వ్యాపార ఒప్పందాల్లోని లసుగులను ఉపయోగించుకుని ఈ స్మగ్లింగ్‌కు పాల్పడు తున్నారని సమాచారం. భూటాన్‌లో ఈ వాహనాలను వేలంలో కొనడం చట్టబద్ధమే అయినప్పటికీ, భారత్‌లోకి సరైన పన్నులు చెల్లించకుండా తీసుకువచ్చి అమ్మడం కస్టమ్స్ నిబంధనలను ఉల్లంఘించడమే అవుతోందని అధికారులు తెలిపారు. ఈ ఆపరేషన్ కేరళ, లక్షద్వీప్ కమిషనర్ పర్యవేక్షణలో జరుగుతోంది. సినీనటు-ల ఇళ్లతో పాటు- కలమస్సేరిలోని వ్యాపారవేత్తల నివాసాలు, మలప్పురం, కోజికోడ్‌లోని కార్ డీలర్‌షిప్‌లపై కూడా అధికారులు దాడులు చేస్తున్నారు.౦



# నాలుగుసార్లు మృత్యుముఖం నుంచి బయటపడ్డా

### కాంతారా నటుడు, దర్శకుడు రిషబ్ శెట్టి వెల్లడి


'కాంతార చాప్టర్ 1' షూటింగ్ సమయంలో నాలుగు సార్లు తాను చనిపోయేంత ప్రమాదం జరిగిందని.. ఆ దేవుడే తనను కాపాడాడని నటుడు, దర్శకుడు రిషబ్‌శెట్టి అన్నారు. ఆయన స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'కాంతార చాప్టర్ 1' అక్టోబర్ 2న ప్రేక్షకుల ముందుకు రానుంది. తాజాగా దీని ట్రైలర్ లాంచ్ ఈవెంట్ జరిగింది. అందులో రిషబ్, రుక్మిణి వసంత్ పాల్గొన్నారు. కాంతార షూటింగ్‌లో జరిగిన ప్రమాదాల గురించి రిషబ్ స్పందించారు. షూటింగ్ సమయంలో తనకు నాలుగుసార్లు ప్రమాదం జరిగిందని రిషబ్ తెలిపారు. అప్పుడే తాను చనిపోయేవాడినేనని, ఆ దేవుడే తనను కాపాడాడని అన్నారు. ఆ దేవుడి ఆశీస్సులు ఉన్నాయి కాబట్టే ఈ చిత్రం పూర్తయిందని చెప్పారు. ఈ సినిమా కోసం టీ-మ్ అంతా మూడు నెలలు నిరంతరం పని చేసిందని విశ్రాంతి కూడా తీసుకోలేదని తెలిపారు. ప్రతిఒక్కరూ దీన్ని వారి సొంత సినిమాగా భావించారని చెప్పారు. అలా అనుకున్నారు కాబట్టే ఎన్నో సవాళ్లు ఎదురైనా వాటిని అధిగమించగలిగామన్నారు. సెట్‌లో ఎన్నో ప్రమాదాలు జరిగాయని..అవన్నీ మీడియాలో వచ్చాయని వివరించారు. ఈ సినిమా ప్రారంభంలో చిత్రబృందంలోని వారంతా కొన్ని ప్రతిజ్ఞలు చేశారంటూ షేర్ అయిన పోస్టర్లపై రిషబ్ శెట్టి స్పందించారు. అవన్నీ ఫేక్ అని అన్నారు. కాంతార చాప్టర్ 1' టీ-మ్‌లోని వారు ధూమ-పానం, మద్యపానం, మాంసాహారానికి దూరంగా ఉన్నారని, ఈమేరకు వాళ్లు ప్రతిజ్ఞ చేసినట్లు- కొన్ని వార్తలు వచ్చాయి. నేను ప్రొడక్షన్ వారిని అడిగితే అలాంటిదేం లేదన్నారు. ఆ పోస్టర్లు అన్నీ ఫేక్. ఉద్దేశపూర్వకంగా అలాంటివి సృష్టించారంతే. వాటితో మా టీమ్‌కు ఎలాంటి సంబంధం లేదని రిషబ్ తెలిపారు. కాంతార చాప్టర్ 1'లో రిషబ్ శెట్టి సరసన రుక్మిణి వసంత్ నటిస్తోన్న విషయం తెలిసిందే. తాజాగా విడుదల చేసిన ట్రైలర్‌లో ఆమె రాణి పాత్రలో కనిపించి ఆకట్టుకున్నారు. నా కెరీర్ ప్రారంభ దశలోనే ఇలాంటి గొప్ప ప్రాజెక్ట్‌లో అవకాశం రావడం ఆనందంగా ఉంది. టీమ్ సహకారం ఎప్పటికీ మర్చిపోలేను. రిషబ్ గొప్ప నటుడు. కొన్ని సన్నివేశాల్లో ఆయన నటన చూసి ఆశ్చర్యపోయాను. ఈ సినిమా నా ఆలోచనల్లో మార్పు తీసుకువచ్చింది. నా జీవితాన్ని మార్చేసిందని రుక్మిణి ఎమోషనల్ అయ్యారు.

# సోషల్ మీడియా షేక్ చేస్తున్న రుక్మిణి..!



రుక్మిణి వసంత్ ప్రెజంట్ యూత్ ఆడియన్స్ కి ఒక క్రష్ గా మారింది. కన్నడలో సినిమాలు చేస్తున్న ఈ అమ్మడు సప్త సాగరాలు దాటి సినిమాతో సౌత్ ఆడియన్స్ అందరికీ దగ్గరైంది. ఇప్పటికే తమిళ్ లో వరుస క్రేజీ ప్రాజెక్ట్ లు చేస్తున్న అమ్మడు మోస్ట్ హ్యాపెనింగ్ మూవీ కాంతారా ప్రీక్వెల్ లో ఛాన్స్ అందుకుంది. కాంతారా సినిమాకు ఉన్న క్రేజ్ అందరికీ తెలిసిందే.. ఆ క్రేజ్ ని మరింత పెంచేలా రుక్మిణి తోడవుతుంది. కాంతారా ప్రీక్వెల్ లో రుక్మిణి వసంత్ కనకావతి రోల్ లో నటిస్తుంది. మహారాణి గెటప్ లో రుక్మిణి పోస్టర్ రిలీజ్ తోనే సూపర్ అనేశారు. ఇక కాంతారా ప్రీక్వెల్ ట్రైలర్ లేటెస్ట్ గా రిలీజ్ కాగా అందులో రుక్మిణి సీన్స్ అయి-౦తే వేరే లెవెల్ అనేలా ఉన్నాయి. రుక్మిణి వసంత్ కనకావతి రోల్ లో వారెవా అనిపించేసింది. అసలే యూత్ ఆడియన్స్ లో ఆమె క్రేజ్ ఒక రేంజ్ లో ఉండగా కాంతారా ట్రైలర్ లోనే రుక్మిణి వసంత్ సీన్స్ ఇంప్రెస్ చేశాయి. కాంతారా లో ఆమెను తీసుకోవడానికి రీజనే ఆమెకు ఉన్న ఈ పాపులారిటీ వర్క్ అవుట్ అవుతుందని. జస్ట్ ట్రైలర్ రిలీజ్ అయ్యింది అంతే అందులో ఆమె షాట్స్ ని ఫోటోల రూపంలో సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారు. ఈమధ్య కాలంలో ఏ హీరోయిన్ కి రాని క్రేజ్ రుక్మిణి వసంత్ కి వచ్చింది.

# నానితో కలిసి రాలేదు పీకేతోనైనా కలిసొస్తుందా?



కన్నడ బ్యూటీ ప్రియాంక మోహన్ నాని హీరోగా నటించిన గ్యాంగ్ లీడర్‌తో టాలీవుడ్ కి ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే. అప్పటికి కన్నడలో ఒక్క సినిమానే చేసింది. అయినా నాని టీమ్ అందం, అభినయం గల నాయిక కావడంతో మరో ఆలోచన లేకుండా ఎంపిక చేసారు. ఈ సినిమా కమర్శియల్ గా సక్సెస్ కానప్పటికీ నటిగా ఓ ఐడెంటిటీని తెచ్చిపెట్టింది. అటుపై శర్వానంద్ కు జోడీగా శ్రీకారంలో ఛాన్స్ అందుకుంది. ఈ సినిమా కూడా అమ్మడిని నిరాశ పరిచింది. దీంతో టాలీవుడ్ లో మళ్లీ ఛాన్స్ రావడానికి మూడేళ్లు పట్టింది. మధ్యలో తమిళ్ లో కొన్ని సినిమాలు చేసింది. అటుపై మళ్లీ ప్రియాంక మోహన్ బాధ్యత నానినే తీసుకున్నాడు. సరిపోదా శనివారంలో హీరోయిన్ గా అవకాశం ఇచ్చాడు. ఈ సినిమా మాత్రం మంచి విజయం సాధించింది. కానీ వెంటనే అవకాశాలు అందుకోవడంలో మాత్రం మళ్లీ విఫలమైంది. సరిగ్గా అదే సమయంలో ఓజీ సినిమాకు సుజిత్ హీరోయిన్ గా ఛాన్స్ ఇచ్చాడు. పవన్ కళ్యాణ్ హీరోగా నటిస్తోన్న చిత్రమిది. ఈ సినిమాపై అంచనాలు ఎలా ఉన్నాయి? అన్నది చెప్పాల్సిన పనిలేదు. పవన్ కూడా చాలా ఆశలు పెట్టుకున్న ప్రాజెక్ట్ ఇది. అన్ని వైఫల్యాలకు ఓజీ సక్సెస్ ఒక్కటే సమాధానం చెబుతుందని నమ్ముతున్నారు. అటు ప్రియాంక ఆశలన్నీ కూడా ఇదే ప్రాజెక్ట్ పై ఉన్నాయి. ఈ సినిమా విజయంతో బిజీ నటిగా మారాలని ఆశీస్తుం ది. ప్రియాంక గురించి పీకే ప్రీ రిలీజ్ ఈవెంట్ లో ప్రత్యేకంగా మాట్లాడిన సంగతి తెలిసిందే. ప్రతిభావంతురాలని.. మంచి పాత్రతో ప్రేక్షకుల్ని అలరిస్తుందన్నారు. ఇండస్ట్రీలో మంచి భవిష్యత్ ఉంటుందని ఆకాంక్షించారు. మరేం జరుగుతుందన్నది చూడాలి. అయితే ఇక్కడే ఓ వార్త కూడా తెరపైకి వస్తోంది. పవన్ కళ్యాణ్ తో హీరోయిన్ గా నటించిన భామలు పెద్దగా సక్సెస్ అవ్వలేదనే విమర్శ చాలా కాలంగా ఉంది.



# ఓజీ అడ్వాన్స్ బుకింగ్ హంగామా

అగ్ర కథానాయకుడు పవన్ కళ్యాణ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం ఓజీ. ఈ సినిమాకు సుజిత్ సైన్ దర్శకత్వం వహిస్తుండగా.. డీవీవీ ఎంటర్-టైనమెంట్స్ బ్యానర్‌పై దానయ్య నిర్మిస్తున్నాడు. ఈ చిత్రం సెప్టెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా వరుస ప్రమోషన్స్ చేస్తుంది చిత్రయూనిట్. అయితే తాజాగా ఈ మూవీకి సంబంధించి సాలిడ్ అప్‌డేట్‌ను పంచుకుంది చిత్రయూనిట్. ఈ సినిమా అడ్వాన్స్ బుకింగ్ ఒపెన్ అయినట్లు చిత్రబృందం ప్రకటించింది. బుకింగ్ వెబ్‌సైట్స్ బుక్ మై షో(ఇ÷ఖ ఃఞూ ఞూరూ)తో పాటు- డిస్ట్రిక్ట్ యాప్‌లలో ఈ సినిమా అడ్వాన్స్ బుకింగ్ అందుబాటులో ఉన్నాయని పేర్కొంది.

# బేబీబంప్‌తో కత్రినా కైఫ్

బాలీవుడ్ స్టార్ కపుల్ కత్రినా కై-ఫ్, విక్కీ కౌశల్ శుభవార్త చెప్పారు. తల్లిదండ్రులు కాబోతున్నట్లు- తెలుపుతూ ఫొటోను పంచుకున్నారు. వారి జీవితంలో అత్యంత అందమైన దశకు స్వాగతం పలుకు తున్నట్లు- సోషల్ మీడియా వేదికగా తెలిపారు. కొత్త అధ్యాయం ప్రారంభం కానుందంటూ కత్రినా బేబీ బంప్‌తో ఉన్న ఫొటోను పంచుకున్నారు. దీంతో అభిమానులు ఈ జంటకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. కొన్నేళ్ల ప్రేమ ప్రయాణం అనంతరం కత్రినా కైఫ్, విక్కీ కౌశల్ 2021లో వివాహబంధంతో ఒక్కటయ్యారు. అప్పటి నుంచి కత్రినా తల్లి కానున్నట్లు- ఎన్నోసార్లు వార్తలు వచ్చాయి. ఆమె వదులుగా ఉండే దుస్తులు ధరించిన ప్రతిసారీ సోషల్ మీడియాలో ఈ వార్తపై ప్రచారం జరిగేది. 'అలాంటి శుభవార్త ఉంటే మేమే స్వయంగా మీతో పంచుకుంటాం. సరైన సమయం వచ్చినప్పుడు మేం ఆ విషయాన్ని చెప్పడానికి సిగ్గుపడం' అంటూ ఈ జంట పలు ఇంటర్వ్యూల్లో చెప్పింది. ఇప్పుడు వారు అధికారికంగా ఈ శుభవార్త పంచుకోవడంతో అభిమానులు, సినీ ప్రముఖులు విషెస్ చెబుతున్నారు.కత్రినా 'మల్లీశ్వరి'గా తెలుగు ప్రేక్షకులకు సుపరిచితమే. వెంకటేశ్ హీరోగా తెరకెక్కిన ఈ సినిమాతోనే ఆమె టాలీవుడ్‌లోకి ఎంట్రీ-ఇచ్చారు. ఆ తర్వాత బాలకృష్ణ కథానాయకుడిగా రూపొందిన 'అల్లరి పిడుగు'లోనూ సందడి చేసిన విషయం తెలిసిందే. చివరిగా విజయ్ సేతుపతితో కలిసి 'మెర్రీ క్రిస్మస్'తో మెప్పించారు. దీని తర్వాత ఆమె మరో ప్రాజెక్ట్‌ను అంగీకరించలేదు.



# మిరాయ్‌లో వైబ్ ఉంది పాట జోడింపు

యంగ్ హీరో తేజ సజ్జ హీరోగా, రితికా నాయక్ హీరోయిన్‌గా నటించిన సైన్స్-ఫిక్షన్ యాక్షన్ థ్రిల్లర్ 'మిరాయ్' సినిమాకు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభించింది. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం, విడుదలైన అన్ని చోట్ల మంచి కలెక్షన్లు రాబడుతూ, తేజ సజ్జ కెరీర్‌లో మరో హైయెస్ట్ గ్రాసర్ గా నిలిచింది. అయితే, సినిమా విడుదల రోజున ప్రేక్షకులు ఓ విషయంలో తీవ్ర నిరాశ వ్యక్తం చేశారు. ప్రీ రిలీజ్ ప్రమోషన్లలో సెన్సేషన్‌గా మారిన 'వైబ్ ఉంది' అనే పాట, చిత్రంలో ఎక్కడా కనిపించకపోవడం ఆ నిరాశకు కారణమైంది. యూత్‌లో దూసుకుపోయిన ఈ పాటను థియేటర్లో చూసేందుకు వచ్చినవారికి అది కనిపించకపోవడం కొంత డిజప్పాయింట్ చేసింది. చివరికి ప్రేక్షకుల డిమాండ్‌కు తలొగ్గిన చిత్రబృందం, సెప్టెంబర్ 23 నుండి 'వైబ్ ఉంది' పాటను సినిమాలో ప్రత్యేకంగా కలిపి థియేటర్లలో ప్రదర్శించనున్నట్లు- అధికారికంగా ప్రకటించింది. దీంతో ఈ పాటను స్క్రీన్ మీద చూడాలని ఎదురుచూస్తున్న ఫ్యాన్స్‌కు ఇది గుడ్ న్యూస్ అని చెప్పొచ్చు. ఈ పాట థియేటర్లలో ప్రదర్శించ బోతున్నట్టు- తెలిసిన వెంటనే సోషల్ మీడియాలో ఫ్యాన్స్ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ మూవీ ఇప్పటికే వంద కోట్ల వసూళ్లు క్రాస్ చేయగా, రానున్న రోజులలో మరిన్ని రికార్డులు సాధించనుందని అంటున్నారు.


Printed, Published and Owned by **SHAIK FAREED,** and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 6-1-303, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: **SHAIK FAREED.** RNI NO : **TGTEL/25/A1737** Email: netisakshinews@gmail.com. Phone No: 9119949944, 966605221

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
బుధవారం
24 సెప్టెంబర్2025


# మంత్రోని పల్లి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలి

- **ధన్వాడ మండలం బిఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు నర్సింలు**



**నేటి సాక్షి,నారాయణపేట, సెప్టెంబర్ 23 :** నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల పరిధిలోని మంత్రోని పల్లి గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని ధన్వాడ మండలం బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ నాయకులు నారాయణపేట జిల్లా ఆర్టీసీ అధికారులను కోరారు. మంగళవారం మరికల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో గ్రామానికి గద్వాల డిపో నుండి మంతోని పల్లి గ్రామానికి బస్సు వచ్చిపోయేది అన్నారు. దీంతో మా లకు ప్రజలకు సౌకర్యంగా ఉండేదని ఆయన వివరించారు. ఆర్టీసీ బస్సు బందు కావడంతో ప్రాణికులకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన వివరించారు. ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని నారంపేట డిపో అధికారులకు వినతి పత్రం ద్వారా విన్నవించడం జరిగిన నేటికీ బస్సు సౌకర్యం కల్పించడం లేదన్నారు. ఇలాగే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే గ్రామస్తుల ఆధ్వర్యంలో గున్ముకుల స్టేజి వద్ద ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు.

# డిజిటల్ అరెస్ట్ అనేది సైబర్ మోసం

- **జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్**
- **దీని పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**



**నేటి సాక్షి ( పూరెళ్ల బాపు )జగిత్యాల టౌన్ :** జగిత్యాల :డిజిటల్ అరెస్ట్ అనేది పూర్తిగా ఒక సైబర్ మోసం. దీనిని ఎవరూ నమ్మవద్దు అని డిజిటల్ అరెస్ట్ పేరిట జరుగుతున్న మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అని జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఐపిఎస్ అన్నారు. డిజిటల్ అరెస్ట్ మోసం అంటే సైబర్ నేరగాళ్లు తాము పోలీస్ అధికారులు, సీబీఐ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ లేదా ఇతర ప్రభుత్వ విభాగాల సిబ్బంది అన్నట్లుగా నటిస్తూ, మీపై కేసు ఉందని భయపెట్టడం, వీడియో కాల్ లో అరెస్ట్ చేస్తున్నాం అని చూపించడం, డబ్బులు బదిలీ చేస్తే తప్పించుకుంటారని మోసం చేయడం వంటి నేరాలు పెరుగుతున్న నేపద్యంలో ఇలాంటి నేరాలను నివారించడానికి ప్రజలు కు అవగాహన తప్పనిసరి అన్నారు. డిజిటల్ అరెస్ట్ మోసానికి గురైన వెంటనే 1930 నంబర్ కి కాల్ చేస్తే డబ్బు తిరిగి రికవరీ అయ్యే అవకాశం ఉంటుంది. ఆలస్యం చేస్తే నష్టపోవాల్సిందే అని తెలిపారు.

**డిజిటల్ అరెస్ట్ మోసాల పట్ల ప్రజలకు జిల్లా పోలీసుల సూచనలు:**


1. ఎలాంటి ప్రభుత్వ శాఖలు లేదా పోలీసులు డబ్బులు అడగరు. 2. మీపై కేసులు ఉన్నాయన్న కారణంగా ఎవరైనా వీడియో కాల్ ద్వారా బెదిరిస్తే నమ్మకండి. 3. వెంటనే 1930 నెంబర్ (సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్) లేదా 100 నెంబర్ కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలి. 4. మోసపూరిత కాల్స్, మెసేజెస్, వాట్సాప్ వీడియో కాల్స్ కు స్పందించవద్దు. 5. ఈ రకమైన నేరాల నుండి రక్షించుకోవడానికి ప్రతి ఒక్కరూ సైబర్ సేఫ్టీ పై అవగాహన పెంపొందించుకోవాలి.

# ఏఐఎంఎస్ఆర్‌లో ఎంబిబిఎస్ కొత్త బ్యాచ్ ప్రారంభం



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** చిత్తూరు, సెప్టెంబర్ 23: చిత్తూరు మురకంబట్టులోని అపోలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసర్చ్ (ఎ ఐ ఎం ఎస్ ఆర్ ) లో 2025 బ్యాచ్ ఎంబీబీఎస్ విద్యార్థుల ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. కొత్త విద్యార్థులు వైద్య విద్యలో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించిన సందర్భంలో, ముఖ్య అతిథులు, అధ్యాపకులు వారిని ప్రేరనాత్మక సందేశం ఇచ్చారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అపోలో విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ డా. హెచ్. వినోద్ భట్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ %-% "వైద్య విద్య కేవలం పుస్తకాల జ్ఞానం కోసం మాత్రమే కాదు, ఇది మానవతా సేవకు అంకితం అయిన పవిత్ర ఉ ద్యోగం. రోగుల బాధను తేలిక చేయడం, ప్రాణాలను రక్షించడం, సమాజానికి తోడ్పడటం వైద్యుడి నిజమైన ధర్మం" అని స్పష్టం చేశారు. విద్యార్థులు భవిష్యత్తులో సమగ్ర, నైతికత కలిగిన, నైపుణ్యవంతులైన వైద్య నిపుణులుగా ఎదగాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో ఏఐఎంఎస్ఆర్ డీన్ డా. అల్ఫ్రెడ్ జె. అగస్టిన్, సీఓఓ నరేష్ కుమార్ రెడ్డి, అసోసియేట్ డీన్స్ డా. రమ్యా రా మకృష్ణన్, డా. ఉషా అడిగ, కొత్త ఎం బీబీఎస్ విద్యా ర్థులు, వారి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు ఉ త్సాహంగా పాల్గొన్నారు

# ఫార్మాకోవిజిలెన్స్ ప్రజల ఆరోగ్య రక్షణకు కీలక మార్గం



- **ఫార్మాకోవిజిలెన్స్ వారోత్సవం ముగింపు సభలో వీసీ డా. హెచ్. వినోద్ భట్**

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** చిత్తూరు, సెప్టెంబర్ 23: చిత్తూరు మురకంబట్టులోని అపోలో నాలెడ్జ్ సిటీలో జాతీయ ఫార్మాకోవిజిలెన్స్ వారోత్సవం%-%2025 మంగళవారం విజయవంతంగా ముగిసింది. మందుల సురక్షిత వినియోగం, ప్రతికూల ప్రభావాల గుర్తింపు, నివారణ చర్యలపై అవగాహన కల్పించడానికి ఈ వారోత్సవాన్ని ఏఐఎంఎస్ఆర్ ఫార్మకాలజీ విభాగం, అడ్వర్స్ డ్రగ్ రియాక్షన్ మానిటరింగ్ సెంటర్ (ఎం సి ) ఆధ్వర్యంలో, అపోలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ (ఎ ఐ పి ఎస్ ), స్కూల్ ఆఫ్ హెల్త్ సైన్సెస్ (ఎస్ ఓ హెచ్ ఎస్ ), అపోలో నర్సింగ్ కళాశాల (ఎ సి ఓ ఎన్ ) సంయుక్తంగా నిర్వహించారు. వారం రోజులపాటు ప్రతికూల ఔషధ ప్రతిక్రియలపై శిక్షణా తరగతులు, క్విజ్, మోనో యాక్షన్, చిన్న వీడియోలు, కార్టూన్ స్ట్రిప్స్, వీధి నాటకాలు, పోస్టర్ ప్రదర్శనలు, రంగోలి పోటీలు వంటి అనేక సృజనాత్మక పోటీలు నిర్వహించారు. విద్యార్థులు చురుకుగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అపోలో విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ డా. హెచ్. వినోద్ భట్ మాట్లాడుతూ %-% "ఫార్మాకోవిజిలెన్స్ అనేది ప్రజల సురక్షత కోసం అత్యంత కీలకమైన శాస్త్రీయ విధానం. ఔషధాల ప్రతికూల ప్రభావాలను గుర్తించి, నివారణ చర్యలు తీసుకోవడం ద్వారా మాత్రమే మందుల సురక్షిత వినియోగం, చికిత్స నాణ్యత, ప్రజల ఆరోగ్య రక్షణ సాధ్యమవుతుంది" అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం. పోతరాజు, ఏఐఎంఎస్ఆర్ డీన్ డా. అల్ఫ్రెడ్ జె. అగస్టిన్, ఫార్మకాలజీ విభాగాధిపతి డా. సచ్చితానంద అడిగ, (ఎస్ ఓ హెచ్ ఎస్) డీన్ ప్రొఫెసర్ కె. భాస్కర్ రెడ్డి, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా. టి. జయంతి, బయోమెడికల్ సైన్సెస్ హెడ్ డా. సత్యనారాయణ పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో విద్యార్థులు, అధ్యాపకులు, ఆరోగ్య నిపుణులు హాజరయ్యారు. విజేతలకు బహుమతులు అందజేయడంతో వారోత్సవం ఘనంగా ముగిసింది.

# అధ్వానంగా మారిన కోండ్రన్ పల్లి - గోటూర్ రహదారి

- **నిలిచిపోయిన ఆర్టీసీ బస్సు...**
- **సిపిఐ పేట జిల్లా నాయకులు వెంకటేష్**



**నేటి సాక్షి నారాయణపేట :** జిల్లాలోని ధన్వాడ మండల పరిధిలోని కొండ్రోని పల్లి– గోటురు మానికి వెళ్లే రహదారి అధ్వానంగా మారిందని సిపిఐ నారాయణపేట జిల్లా నాయకులు పి వెంకటేష్ విమర్శించారు. మంగళవారం ధన్వాడ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కురుస్తున్న వర్షాలకు కొండ్రంపల్లి గోటూరు వెళ్లే రహదారి గుంతల మయమై అద్వానంగా మారిందన్నారు. గ్రామానికి వచ్చే ఆర్టీసీ బస్సు కూడా రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడిందన్నారు. దీంతో నారాయణపేట ఆర్టీసీ బస్సు రావడం ఆగిపోయింది అన్నారు. అధికారులు స్పందించి ఇట్టి రహదారి మరమ్మతులు చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. లేని యెడల సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు.

# రెండవ రోజు గాయత్రి దేవి గా పూజలు అందుకున్న దుర్గా మాతా



**నేటి సాక్షి జిన్నారం:** దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజు గాయత్రి దేవి గా పూజలు అందుకున్న జిన్నారం వన దుర్గా మాతా దేవి

# శ్రీ శ్రీ శ్రీ గాయత్రి రూపంలో దుర్గామాత దర్శనం



**నేటి సాక్షి, నారాయణపేట, సెప్టెంబర్ 23:** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలోని ఎలిగండ్ల గ్రామములో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా రెండవ రోజు మంగళవారము గాయత్రి దేవి అవతారములు అమ్మవారు దర్శన భాగ్యం కల్పించినారు. భక్తుల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ధన్వాడ మండల పరిధిలోని గుణ్ముఖల గ్రామంలో శ్రీ దుర్గామాతకు భక్తుల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలను నిర్వహించారు. భజన మండలి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు హాజరై అమ్మవారి దర్శనం చేసుకున్నారు.

# వైభావంగా అమ్మవారి గాయత్రి దేవి అలంకరణ



**నేటి సాక్షి ( పూరేళ్ళ బాపు ) జగిత్యాల టౌన్ :** జగిత్యాల : జయ దుర్గా సేవా సమితి ఆధ్వర్యంలో రైతు బజార్ ఎదురుగ విద్యానగర్ లో అమ్మ వారిని ప్రతిష్టించి ఘనంగా పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. గత 14 సంవతరాల నుండి అమ్మ వారిని ప్రతిష్టించి ఎంతో వైభావంగా పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. రెండవ రోజు మంగళవారం గాయత్రి దేవి అవతారంలో అమ్మ వారు భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. జయ దుర్గా సేవా సమితి ఆధ్వర్యంలో ప్రతి రోజు అన్న దాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. సేవా సమితి సభ్యులు నాలువల శ్రీకాంత్ దాసరి దామోదర్ ముసిపట్ల లక్ష్మి నారాయణ ఆలిశెట్టి రాజకిషన్ నడిపి గంగారాం మరియు భక్తులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



## ఘనంగా కన్మనూరు గ్రామంలో జాతీయ ఆయుర్వేదిక్ దినోత్సవం



**నేటి సాక్షి,నారాయణపేట, సెప్టెంబర్ 23 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలోని కనుమనూరు గ్రామంలో ఆయుర్వేదిక్ వైద్యశాల ఆధ్వర్యం లో మంగళవారం పదవ జాతీయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ధ్వనంతరి జయంతి సందర్భంగా వివిధ రోగాలతో బాధపడుతున్న రోగులకు వైద్య సేవలను డాక్టర్ కే సురేష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. రోగులకు షుగర్, బిపి, అర్షమొలలు, కాళ్ల నొప్పులు వారికి ఉచితంగా మందులను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది రుక్మిణి దేవి, తదితరులు పాల్గొన్నారు.

## జంగపల్లి లో వర్షాలకు కుంగిన రోడ్డు



**నేటిసాక్షి, గన్నేరువరం (బుర్ర అంజయ్య గౌడ్) :** వర్షాల కారణంగా జంగపల్లి గ్రామ శివారులో లోలెవెల్ వంతెన నిర్మాణం చేపట్టకపోవడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు.. లో లెవెల్ వంతెన గుంతలమాయంగా ప్రమాదకరంగా మారి సోమవారం రాత్రి సమయంలో బైక్ స్కిడ్ అయి ఓ వ్యక్తికి గాయాలయ్యాయి.. గన్నేరువరం మండల కేంద్రం నుంచి జంగపల్లికి వస్తున్న క్రమంలో రోడ్డు గుంతల మాయంగా ఉండటంతో ఈ ప్రమాదం జరిగినట్లు స్థానికులు పేర్కొన్నారు. ముఖ్యంగా గ్రానైట్ లారీల వల్ల ఉన్న కాస్త కల్వర్టు పగుళ్లు పెట్టి పెద్ద గుంతలుగా మారాయి.. మంగళవారం ఉదయం నుంచి వాహనదారులు మండల కేంద్రానికి – గుండ్లపల్లి కి వెళ్ళలేని పరిస్థితి ఉంది. ఈ సమస్యను పరిష్కరించాలని మండల ప్రజలు, రైతులు, కోరుతున్నారు..

## ఈవో కార్యాలయం భీమేశ్వర సదన్‌కు తాత్కాలిక మార్పు



**నేటి సాక్షి ప్రతినిధి, వేములవాడ, ( కోక్కుల వంశీ ) :** శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ప్రధాన ఆలయ విస్తరణ పనుల్లో భాగంగా అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్న నేపథ్యంలో, ఆలయంలోని కార్యాలయాలను తాత్కాలికంగా భీమేశ్వర సదన్‌కు మార్చారు. ఈ రోజు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (ఈవో) కార్యాలయం కూడా భీమేశ్వర సదన్‌కు మార్చబడింది. ఈవో కార్యాలయంతో సహా ఇంజనీరింగ్, గణాంక, పరిపాలన, లీజుల విభాగాలు మరియు ఇతర విభాగాలు భీమేశ్వర సదన్‌కు తాత్కాలికంగా మార్చబడ్డాయి. నూతనంగా ఏర్పాటు చేసిన ఈవో కార్యాలయంలో అర్చకులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ మార్పు ఆలయ విస్తరణ పనులు పూర్తయ్యే వరకు కొనసాగనుంది, తద్వారా ఆలయ పరిపాలన సజావుగా కొనసాగుతుందని అధికారులు తెలిపారు.

# బతుకమ్మ.. బతుకునిచ్చే అమ్మ

- బృహదమ్మే.. బతుకమ్మ
- పూల పండుగకు తెలంగాణతో వేల ఏళ్ళ బంధం
- బతుకమ్మ పండుగ విశిష్టత



**నేటి సాక్షి :** రంగు రంగుల పూలను పేర్చి అలంకరించిన బతుకమ్మల చుట్టూ చప్పట్లు కొడుతూ ఒక లయతో అడుగులు వేస్తూ వలయంగా తిరుగుతూ బతుకమ్మ పాటలను పాడతారు. బొడ్డెమ్మతో మొదలు ఎంగిలిపువ్వ బతుకమ్మ, సద్దుల బతుకమ్మ.. ఇలా దేని ప్రత్యేకత దానిదే.. తొమ్మిది రోజుల పాటు కొనసాగే బతుకమ్మలను బావిలో లేదా నీటి ప్రవాహంలో నిమజ్జనం చేస్తారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అని సాగే ఈ పాటల్లో మహిళల తమ కష్ట సుఖాలు, ప్రేమ, స్నేహం, బంధుత్వం, ఆప్యాయతలు, భక్తి, భయం మొదలైనవి ఈ పాటల్లో ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రం వచ్చాక ఈ పండుగ ఎంతో ప్రాచుర్యంలోకి వచ్చింది. గత వెయ్యేళ్లుగా బతుకమ్మను తెలంగాణాలో ప్రజలు తమ ఇంటి దేవతగా పూజిస్తున్నారు. ఎన్నో చరిత్రలు, పురాణాలు మేళవిస్తారు.ఎన్నో చారిత్రక పాటలు పాడుతారు. ఈ పాటలు చాలా వినసొంపుగా ఉంటాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక ఈ బతుకమ్మ పండుగ. తెలంగాణ అస్తిత్వం బతుకమ్మలోనే ఉంది. ఈ సాంప్రదాయం ఎలా మొదలైందో చెప్పడానికి ఎన్నో కథలు ప్రచారంలో ఉన్నాయి. నవాబులు, భూస్వాముల పెత్తందారీ తనంలో నలిగిపోతున్న తెలంగాణ గ్రామీణ సమాజంలో మహిళల బతుకులు దుర్భరంగా ఉండేవి. వారి అకృత్యాలకు నలిగిపోయిన వారిని, తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకున్నవారిని తలచుకొని తోటి మహిళలు విచారించేవారు. వారికి ప్రతీకగా పూలను పేర్చి బతుకవమ్మా లేదా బతుకు అమ్మా అంటూ దీవిస్తూ పాటలు పాడేవారు. "బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో" పాటల వెనుక ఉండే మర్మం ఇదే.ఈ పండుగ వర్షాకాలపు చివరిలో, శీతాకాలపు తొలి రోజులలో వస్తుంది. అప్పటికే వర్షాలతో చెరువులన్నీ మంచి నీటితో నిండి ఉంటాయి. రకరకాల పువ్వులు రంగు రంగులలో ఆరుబయలలో పూసి ఉంటాయి. వీటిలో గునుగు పూలు, తంగేడు పూలు బాగా ఎక్కువగా పూ–స్తాయి. బంతి, చేమంతి, నంది వర్ధనం లాంటి పూలకు కూడా ఇదే సమయం. సీతాఫలాలు (షిత్పొలా పండ్లు అంటారు) కూడా ఈ సమయంలో ఒక పెద్ద ఆకర్షణ. సీతాఫలాన్ని పేదవాని ఆపిల్ అంటారనేది తెలిసినదే. అలాగే జొన్న పంట కోతకు సిద్ధంగా తలలూపుతూ ఉంటుంది. వీటన్నింటి నేపథ్యంలో తెలంగాణ ఆడపడుచులు ప్రకృతి సౌందర్యాన్ని అద్భుతమయిన రంగురంగుల పువ్వులతో కీర్తిస్తూ బతుకమ్మ పండుగను జరుపుకుంటారు. ఈ పండుగ బిడ్డను మోసే నవమాసాలు ప్రతీక కావున దీనిని సంతాన సాఫల్యత పండుగ గా కూడా వ్యవహరిస్తారు.తెలంగాణ ఉద్యమంలో బతుకమ్మ పాత్ర ఎంతో విశిష్టమైంది. ఉద్యమ సందర్భాల్లో బతుకమ్మతో ఊరేగింపులు చేసిన తెలంగాణ ప్రజలు తమ తమ అస్తిత్వాన్ని సగర్వంగా ప్రకటించుకున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తరుణంలో బతుకమ్మ ఖండాంతరాలు దాటి ప్రాధాన్యత మరింతగా పెరిగిపోయింది.

### బతుకమ్మ పండుగ కథ:-

తెలంగాణ ప్రాంతాన్ని రాష్ట్రకూట రాజులు పరిపాలించేవారు. వారి వద్ద వేములవాడ చాళుక్యలు సామంతులుగా ఉండేవారు. చోళులకు, రాష్ట్రకూటులకు యుద్ధం జరిగినప్పుడు ఈ చాళుక్యలు రాష్ట్రకూటులకు మద్దతుగా నిలిచారు. క్రీస్తు శకం 973లో ఈ చాళుక్యరాజైన తైలపాడు రాష్ట్రకూటులకు చివరి రాజుగా వ్యవహరించిన కర్కుడిని హతంచేసి కళ్యాణి చాళుక్య రాజ్యాన్ని నెలకొల్పాడు. ప్రస్తుత తెలంగాణ ప్రాంతాన్ని తైలపాడు రాజే పరిపాలించేవాడు. క్రీస్తు శకం 997లో తైలపాడు మరణించడంతో అతని కుమారుడైన సత్యాస్రాయుడు రాజపీఠాన్ని అధిష్టించాడు. అప్పటి వేములవాడ (ప్రస్తుత కరీంనగర్ జిల్లా) లో ప్రసిద్ధి చెందిన రాజరాజేశ్వర ఆలయం ఉండేది. ఆపదల్లో ఉండేవారికి రాజరాజేశ్వరి అండగా ఉంటుందని అప్పటి ప్రజలు నమ్మేవారు. ప్రజలే కాదు చోళరాజు పరాంతక సుందరచోళా కూడా రాష్ట్రకూటుల నుంచి ఆపద తలెత్తినప్పుడు రాజరాజేశ్వరికి భక్తుడిగా మారిపోయాడు. రాజరాజేశ్వరే తనను కాపాడిందని నమ్మిన పరాంతక సుందర చోళ తన కుమారుడికి రాజరాజ అని నామకరణం చేశాడు. ఆ రాజరాజ చోళానే క్రీస్తు శకం 985 నుంచి 1014 వరకు రాజ్యాన్ని పరిపాలించాడని చరిత్ర చెబుతోంది. అతని కుమారుడైన రాజేంద్రచోళ సత్యాస్రాయపై జరిపిన యుద్ధానికి సేనాధిపతిగా వ్యవహరించి విజయం సాధించాడు. ఆ విజయానికి గుర్తుగా రాజేశ్వరి ఆలయాన్ని కూల్చేసి అందులోని భారీ శివలింగాన్ని తన తండ్రికి బహుమతిగా ఇచ్చాడు. తన కొడుకు ఇచ్చిన శివలింగం కోసం క్రీస్తు శకం 1006లో ఏకంగా ఓ ఆలయ నిర్మాణాన్ని చేపట్టాడు రాజరాజ చోళ. సా.శ 1010లో నిర్మాణం పూర్తయ్యాక భారీ శివలింగాన్ని బ్రిహదేశ్వరాలయంలో ప్రతిష్ఠించాడు. తమ రాజ్యంపై దాడి చేసి దోచుకున్న సొమ్ముతోనే బ్రిహదేశ్వరాలయ నిర్మాణాన్ని చేపట్టినట్టు కూడా తమిళ శిలాశాసనాల్లో చోళ రాజులు చెప్పారు. ఇప్పటికీ అలా ప్రతి ఏడాది బతుకమ్మను జరపడం ఆనవాయితీగా మార్చుకున్నారు. దాదాపు 1000 సంవత్సరాల నుంచి బతుకమ్మను తెలంగాణవాసులు జరుపుకుంటున్నారు. బతుకమ్మ పేరు కూడా బృహదమ్మ నుంచి వచ్చినదే. బతుకమ్మ సందర్భంగా గౌరమ్మను పసుపు రంగు పూలతో పేర్చి తొమ్మిది రోజుల పాటు ఆటపాటలాడి పూలను నీటిలో వదులుతారు. శివుడు లేని పార్వతి గురించి పాటలగా పాడుతూ బతుకమ్మను జరుపుకుంటున్నారు తెలంగాణ వాసులు.బతుకమ్మ పండుగ ప్రకృతిని అరాధించే పెద్ద పండుగ. పూలు బాగా వికసించే కాలంలో, జలవనరులు సమృద్ధిగా పొంగి పొరలే సమయంలో బతుకమ్మ పండుగ వచ్చి, భూమితో, జలంతో, మానవ అనుబంధాన్ని సంబరంగా జరుపుకోబడుతుంది. ఈ సంబరాలు జరుపుకునే వారం అంతటా స్త్రీలు "బొడ్డెమ్మ" (మట్టితో చేసే దుర్గాదేవి బొమ్మ) ను బతుకమ్మతో పాటూ చేసి నిమజ్జనం చేస్తారు.

### పండుగ సంబరాలు:-

తొమ్మిది రోజుల బతుకమ్మ నైవేద్యాలు

9 రోజులపాటు ప్రతిరోజూ ఓ రకమైన నైవేద్యం సమర్పిస్తారు. మొదటి ఎనిమిది రోజులు ఈ నైవేద్యం తయారీలో యువతీయువకులు పాల్గొంటారు. చివరిరోజును సద్దుల బతుకమ్మ అంటారు. ఈరోజు మాత్రం నైవేద్యాన్ని మహిళలు తయారు చేస్తారు. ఎంగిలి పూల బతుకమ్మ: మహా అమవాస్యరోజు బతుకమ్మ మొదటిరోజు వేడుక మొదలవుతుంది. తెలంగాణలో దీన్ని పెత్రామస అని కూడా అంటారు. నువ్వులు, బియ్యంపిండి, నూకలు కలిపి నైవేద్యం తయారు చేస్తారు. అటుకుల బతుకమ్మ: ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నాడు చేస్తారు. సప్పిడి పప్పు, బెల్లం, అటుకులతో నైవేద్యం తయారు చేసి అమ్మవారికి సమర్పిస్తారు. ముద్దపప్పు బతుకమ్మ: ముద్దపప్పు, పాలు, బెల్లంతో నైవేద్యం తయారు చేసి సమర్పిస్తారు. నానే బియ్యం బతుకమ్మ: నానేసిన బియ్యం, పాలు, బెల్లం కలిపి నైవేద్యం చేస్తారు. అట్ల బతుకమ్మ: అట్లు లేదా దోశ నైవేద్యంగా సమర్పిస్తారు. అలిగిన బతుకమ్మ: ఈరోజు ఆశ్వయుజ పంచమి. నైవేద్యమేమి సమర్పించరు. వేపకాయల బతుకమ్మ: బియ్యంపిండిని బాగా వేయించి వేపపండ్లుగా తయారు చేసి నైవేద్యంగా సమర్పిస్తారు.వెన్నముద్దల బతుకమ్మ: నువ్వులు, వెన్న లేదా నెయ్యి, బెల్లం కలిపి నైవేద్యం తయారు చేస్తారు.సద్దుల బతుకమ్మ: ఆశ్వయుజ అష్టమి నాడు ఆదేరోజు దుర్గాష్టమిని జరుపుకుంటారు. ఐదురకాల నైవేద్యాలు తయారు చేస్తారు.పెరుగన్నం, చింతపండు పులిహోర, నిమ్మకాయ అన్నం, కొబ్బరన్నం, నువ్వులన్నం. తొమ్మిదిరోజులు సమర్పించే నైవేద్యాలలో మొక్కజొన్నలు, జొన్నలు, సజ్జలు, మినుములు, శనగలు, పెసర్లు, పల్లీలు, నువ్వులు, గోధుమలు, బియ్యం, కాజు, బెల్లం, పాలు ఉపయోగిస్తారు. తొమ్మిది రోజుల బతుకమ్మ పండుగలో మొదటిరోజు బతుకమ్మను ఎంగిలిపువ్వు బతుకమ్మ అని, చివరి రోజు బతుకమ్మను సద్దుల బతుకమ్మ అని అంటారు. ఈ రోజుల్లో ఆడపడుచులు అందరూ అత్తవారింటి నుంచి కన్నవారింటికి చేరుకుని ఈ పూల పండుగ జరుపుకోవటానికి తయారవుతారు. ఈ తొమ్మిది రోజులలో వీరు రోజూ బతుకమ్మలు చేసి, ప్రతీ సాయంత్రం వాని చుట్టూ తిరుగుతూ ఆడుతారు. ఆ తరువాత దగ్గరలో ఉన్న జలాలలో నిమజ్జనం చేస్తారు. అయితే చివరి రోజు బతుకమ్మ (సద్దుల బతుకమ్మ) పండుగ అత్యంత మనోహరంగా ఉంటుంది. ఆ రోజు మగవారంతా పచ్చిక బయళ్ళలోనికి పోయి తంగేడు, గునుగు మొదలగు పూలను భారీగా ఏరుకుని వస్తారు. ఆ తరువాత ఇంటిళ్ళపాదీ కూర్చుని ఆ పూలతో బతుకమ్మను తయారు చేస్తారు. ఇందులో గునుగు పూలు, తంగెడు పూలు ముఖ్య భూమికను పోషిస్తాయి. ఈ పూలను జాగ్రత్తగా ఒక రాగి పళ్ళెం (తాంబలం) లో వలయాకారంగా, రంగులు మార్చుకుంటూ పేరుస్తారు. ఆపై ఇంటి నుండి తీసుకువచ్చిన పెరుగన్నం, సత్తుపిండి (మొక్కజొన్నలు, లేదా వేరుశనగ లేదా పెసర విత్తనాలను దోరగ వేయించి, వాటిని పిండి చేసి, వాటితో చక్కెర పిండి లేదా బెల్లం, నెయ్యి తగినంత కలిపి తయారు చేస్తారు) లను ఇచ్చి పుచ్చుకొని తింటారు. చివరి రోజు సాయంత్రం, ఆడపడుచులు అందరూ చక్కగా దుస్తులు, అభరణాలు ధరించి బతుకమ్మను వాకిలిలో పెడతారు. చుట్టుపక్కల ఉన్న వారు కూడా వారి బతుకమ్మలనుఈ జానపద గీతాలు చుట్టు పక్కలా ప్రతిధ్వనిస్తూ ప్రత్యేకమైన తెలంగాణా సంస్కృతిని ఆవిష్కరిస్తాయి. చీకటి పడుతుంది అనగా, స్త్రీలందరూ ఈ బతుకమ్మలను తలపై పెట్టుకుని ఊరిలో ఉన్న పెద్ద చెరువు గానీ, తటాకంవైపు గానీ ఊరేగింపుగా బయలుదేరుతారు. ఈ ఊరేగింపు అందంగా అలంకిరించుకున్న స్త్రీలు, బతుకమ్మలతో అత్యంత సుందరంగా, వైభావయానంగా ఉంటుంది. ఈ ఊరేగింపు కొనసాగినంత సేపూ, జానపద గీతాలతో వీధులు మారుమోగుతాయి. జలాశయం చేరుకున్న తరువాత, మెల్లగా బతుకమ్మలను పాటలు పాడుతూ, ఆడుతూ నీటిలో జారవిడుస్తారు. ఆ తరువాత "మలీద" (చక్కెర, రొట్టెతో చేసినది) అనే పిండి వంటకాన్ని బంధు మిత్రులకు పంచిపెడతారు. ఆ తరువాత ఖాళీ తాంబలంతో పాడుతూ, బతుకమ్మను కీర్తిస్తూ ఇంటికి చేరుతారు. ఈ తొమ్మిది రోజులూ, ఈ పాటలన్నీ అర్ధరాత్రి వరకూ వీధులలో మారు మ్రోగుతూనే ఉంటాయి.

# మోడీ దసరా గిఫ్ట్... దిగోచ్చిన ధరలు



- జిఎస్టి తగ్గింపు సామాన్య ప్రజల సంబరాలు.
- దసరా కానుకగా నరేంద్ర మోడీ జీఎస్టీ తగ్గింపు
- సామాన్య ప్రజలు ప్రధాని నరేంద్ర మోడీ కి
- కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

**నేటి సాక్షి, నల్లబెల్లి సెప్టెంబర్ 23:** మోడీ దసరా గిఫ్ట్, దిగోచ్చిన ధరలు జీఎస్టీ పన్ను భారం తగ్గించడంతో సామాన్యులపై భారం తగ్గిందని వారంతా హర్షం వ్యక్తం చేస్తున్నారని,జీఎస్టీ తగ్గింపు పేద మధ్యతరగతి వారికి ఒక వరం బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు తడుక వినయ్ గౌడ్ అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. పేద,మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక చేయూత అందించేందుకు, భారత ప్రధాని నరేంద్ర మోడీ జీఎస్టీ స్లాబ్ లను తగ్గిస్తూ చారిత్రక నిర్ణయం తీసుకున్నారని, కొత్త జీఎస్టీ స్లాబ్లు మంగళవారం నుండి అమలులోకి వస్తాయాన్నారు.జీఎస్టీ తగ్గింపులు ప్రత్యేకంగా సామాన్య ప్రజలు ఉపయోగించేటువంటి ఆహార పదార్థాలు, రోజువారి వస్తువులు, ఎలక్ట్రానిక్స్,ఔషధాలు, బ్యూటీ ఫిజికల్ సర్వీసెస్లో, ఇంటి నిర్మాణ ఖర్చులు, ఆటోమొబైల్స్ వీటితోపాటు సామాన్య ప్రజలు రోజు ఉపయోగించేటువంటి వస్తువుల పైననే కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గింపు చేయడం చాలా సంతోషకరమని అన్నారు .కాంగ్రెస్ పాలనలో పెరిగిన ధరలు,పెరిగిన పన్నుల భారం వల్ల ఇబ్బందులు పడుతున్న సామాన్య ప్రజలకు మోదీ జీఎస్టీ సంస్కరణలు ఊరట కలిగిస్తున్నాయి.ఇది కేవలం ఆర్థిక ఉపశమనం మాత్రమే కాదు,పేదల అభ్యున్నతి పట్ల మోదీ ప్రభుత్వ నిబద్ధతకు నిలువుటద్దం లాంటిదని, దసరా &బతుకమ్మ పండుగకు ముందే పేదలకు మోదీ గిఫ్ట్ ఇచ్చారుకన్నారు. పండుగలో పేద కుటుంబాలు కూడా సంతోషంగా కొనుగోలు చేయగలిగేలా.. నరేంద్ర మోదీ ప్రభుత్వం ఎల్లప్పుడూ పేదల సంక్షేమం కోసం కృషి చేస్తుందని,పేద కుటుంబాల రోజువారీ ఖర్చులు తగ్గించడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శి ఈర్ల నాగరాజు, ఉపాధ్యక్షులు గుర్రపు నరేష్,సీనియర్ నాయకులు వల్లే పర్వాతలు,నాగిరెడ్డి రాజిరెడ్డి,మండల నాయకులు మురికి మనోహర్,ములుక రాజేష్,ఓదెల అశోక్,నాగపూరి సాగర్, గుగులోతు రాందాన్,అశోక్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్‌పై చర్యలు తీసుకోవాలి..!



- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తూం జలపతి

**నేటి సాక్షి ప్రతినిధి, రుద్రంగి ( కోక్కుల వంశీ ) :** ప్రజాపాలన దినోత్సవంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను అవమానించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రుద్రంగి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తూం జలపతి, బీసీ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలనికి బీసీ సంఘాల నాయకులు నేతృత్వంలో పెద్ద సంఖ్యలో బీసీ సంఘాల ప్రతినిధులు కలెక్టరేట్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు తూం జలపతి మాట్లాడుతూ... ఈ నెల 17న సిరిసిల్లలోని కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజాపాలన దినోత్సవం కార్యక్రమానికి సకాలంలో హాజరు కాకపోవడమే కాకుండా, జాతీయ గీతాలాపన జరుగుతున్న సమయంలో పెద్దగా సైరన్ వేసుకుని వచ్చి కలెక్టర్ ప్రొటోకాల్ ఉల్లంఘించారని, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ బీసీ బిడ్డ అయినందునే ఆయనకు ప్రొటోకాల్ ప్రకారం స్వాగతం పలకలేదని మండిపడ్డారు. కలెక్టర్ ఉద్దేశపూర్వకంగా బీసీ బిడ్డను అవమానించిన కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా పై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తుమ్ జలపతి,జక్కుమోహన్ జక్కు లింగారెడ్డి, బుర్ర సుదర్శన్, బుర్ర శంకర్, కొమ్ముల రవీందర్ రెడ్డి, అంగరకల మహేష్, జక్కు వంశీ, బాలు, లక్ష్మీ నరసయ్య, భూమయ్య, జక్కుల శ్రీనివాస్, రాజరెడ్డి, బత్తుల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# దసరా కు ఊరు వెళ్తున్నారా జాగ్రత....

**తంగడపల్లి ఎలిగేటి సురేందర్ రెడ్డి**



**నేటి సాక్షి ప్రతినిధి ( సుధాకర్ గౌడ్ ) చేవెళ్ల న్యూస్ :**దసరా పండుగకు ఊరికి వెళ్తున్న వారు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎలిగేటి సురేందర్ రెడ్డి తెలిపారు.దసరా సెలవులకు వెళ్లే ప్రజలు జాగ్రత్తగా ఉండాలని మండల ప్రజలను అప్రమత్తం చేశారు. దసరా సెలవులు పురస్కరించుకొని తమ స్వగ్రామాలు, విహార యాత్రలకు తరలి వెళ్తుండటంతో, ఇండ్లల్లో చోరీలను నియంత్రణ చేసేందుకు పోలీసులు నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుంది. అలాగే చోరీల కట్టడికై ప్రజలు సైతం తమ వంతు బాధ్యత. పోలీసులు తెలిపిన ఈ క్రింది సూచనలను పాటించాల్సిందిగా ఆయన కోరారు. సెలవుల్లో బయటకు వెళ్ళినప్పుడు మీ ఇంటికి సెంట్రల్ లాక్ సిస్టం ఉండే తాళం, సెక్యూరిటీ అలారం, మోషన్ సెన్సర్ను ఏర్పాటు చేసుకోవడం మంచిది.తాళం వేసి ఊరికి వెళ్లాల్సి వస్తే తప్పనిసరి స్థానిక పోలీస్టేషన్ లో లేదా మీ గ్రామ పోలీస్ అధికారికి సమాచారం ఇవ్వండి. వారి వివరాలు నమోదు చేసుకొని వారి ఇళ్లపై నిఘా ఏర్పాటు చేస్తామన్నారు. ఊరికి వెళ్లాల్సి వస్తే విలువైన బంగారు, వెండి, ఆభరణాలు, డబ్బులు, బ్యాంక్ లాకర్లలో భద్రపర్చుకోవాలే తప్ప, పక్కింటి వారికి తెలిసిన వారికి ఇచ్చి మోసపోవద్దు. మీ వాహనాలు ఇంటి ఆవంఇలోనే పార్క్ చేసుకోండి. ద్విచక్ర వాహనాలకు తప్పనిసరిగా చైన్స్ తో లాక్ వెయ్యడం మంచిది. సోషల్ మీడియాలో మీ లొకేషన్, ట్రావెల్స్ ప్లాన్స్, ఎప్పుడు ఎక్కడికి వెళ్తున్నాం అనే మీ అప్డేట్స్ పెట్టకండి. మీ ఇంట్లో స్వీయ రక్షణ సీసీ కెమెరాలను అమర్చుకోవాలి. తెలిపారు

# ప్రజలకి మరింత చేరువగా మెసేజ్ యువర్ ఎస్పీ..!

- మెసేజ్ యువర్ ఎస్పీ వాట్సాప్ నెంబర్: 6303922572..
- వాట్సప్ మెసేజ్ ద్వారా వచ్చిన ఫిర్యాదులను ప్రత్యక్షంగా పర్యవేక్షించనున్న జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే



**నేటి సాక్షి ప్రతినిధి, రాజన్న సిరిసిల్ల : ( కోక్కుల వంశీ ) :** శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయంగా, ప్రజలకు మరింత వేగవంతమైన, పారదర్శకంగా సేవలు అందించాలనే లక్ష్యంతో అందుబాటులోకి తీసుకవచ్చిన మెసేజ్ యువర్ ఎస్పీ వాట్సాప్ నంబర్ 6303922572 మరియు అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 ని ప్రజలు సద్వినియోగం చేసుకోని ఫిర్యాదులు చేయవచ్చని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన జారీ చేశారు. మెసేజ్ యువర్ ఎస్పీ,డయల్ 100 ద్వారా జిల్లా పరిధిలో ఎక్కడ ఏ సంఘటన జరిగినా,ఎలాంటి సమచారాన్ని అయిన క్షణాల్లో పోలీసు అధికారులకు చేరవేయవచ్చని అన్నారు. ప్రధానంగా ఫిర్యాదులు, నేరాలు, ఉమెన్ హారస్మెంట్స్, ఈవ్ టీజింగ్, రోడ్డు ప్రమాదాలకు సంబంధించిన సంఘటనలు, అక్రమ రవాణా, మొదలైన సమాచారం మెసేజ్ రూపంలో అందిస్తే వెంటనే స్పందించి ఆ పరిధిలోని డీఎస్పీ లు ఇన్స్పెక్టర్లు ఎస్సైల దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. సమాచారం చేరవేసే వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.ఎల్లవేళలా వాట్సాప్ సేవలు అందు బాటులో ఉ ండేవిధంగా ఈ నెంబర్స్ తన పర్యవేక్షణలోనే ఉంటుందని ఎస్పీ వెల్లడించారు.

# మైనార్టీ సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

- మక్తల్ నియోజకవర్గంలో మైనార్టీలకు 300 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు....
- మక్తల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏ. రవికుమార్....



నేటి సాక్షి, నారాయణపేట, సెప్టెంబర్ 23 : రాష్ట్ర మంత్రివర్యులు గౌరవ డాక్టర్ వాకిటి శ్రీహరి గారి ఆదేశాల మేరకు పేట జిల్లాలోని మఖ్తల్ టౌన్ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ విభాగం సమావేశం మంగళవారం వహించడం జరిగింది.మైనార్టీలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ ఎ. రవికుమార్, సీనియర్ నాయకుడు కట్ట సురేష్ కుమార్ గుప్తా తెలిపారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మక్తల్ టౌన్ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీలకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా నియోజకవర్గంలో దాదాపు 300 వరకు ఇందిరమ్మ ఇండ్లను మైనార్టీలకు కేటాయించామని అన్నారు. మైనార్టీ కార్పొరేషన్ సహకారంతో దాదాపు 500 మందికి పైగా ఉచిత కుట్టుమిషన్లను పంపిణీ చేశామని తెలిపారు. నియోజకవర్గ చరిత్రలోనే తొలిసారిగా మైనార్టీ వ్యక్తికి మార్కెట్ చైర్మన్ పదవిని మంత్రి వాకిటి శ్రీహరి కట్టబెట్టారని గుర్తు చేశారు. మార్కెట్ డైరెక్టర్ లలోనూ మైనార్టీలకు సముచిత స్థానం కల్పించామని అన్నారు. తాజాగా సీఎం రేవంత్ రెడ్డి తీసుకొచ్చిన మైనార్టీలకు సంబంధించిన రెండు కొత్త పథకాలు.. ఇందిరమ్మ మైనారిటీ మహిళ యోజన కింద ఒంటరి మహిళలు, వితంతులకు 50 వేలు, మరో పథకం రేవంతన్న కా సహారా కింద వెనుకబడిన మైనారిటీ వర్గాలకు లక్ష గ్రాంట్ తో మోపెడ్లను అందజేస్తుందని, పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మైనారిటీలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని, మైనారిటీలందరూ ఎల్లప్పుడూ కాంగ్రెస్ వైపే ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నేతలు మార్కెట్ డైరెక్టర్లు ఫయాజ్ ,శాలం, నేతలు అబ్దుల్ రెహ్మాన్, నూరుద్దీన్, శంషుద్దీన్, అస్మోద్దీన్, సాధిక్, గిర్ని మహమ్మద్, అఫ్రోజ్, రంజాన్ , సర్ఫరాజ్ , హైమత్ ఖాన్ , మాజీ వార్డ్ మెంబర్స్ జమీర్ ,నిసర్ పెయింటర్, మంజూరు ఇలాహి ,ఇబ్రహీం, నూర్ పాషా చిట్యాల రహమద్ పాషా , నాసర్ ,పీర్ పాషా, జావీద్ , బురాన్ గడ్డ ఇబ్రహీం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# బాలత్రిపురసుందరిగా దుర్గమ్మ



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల)రామచంద్రాపురం :** మండలంలోని సూరావారిపల్లి గోసంరక్షణశాలలోఏకవీర సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో దసరా నవరాత్రుల సందర్భంగా 2వ రోజు బాలత్రిపురసుందరి దేవి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు భక్తి శ్రద్ధలతో ఆరాధిస్తూ ఉత్సవాలు ఘనంగా జరిగుతున్నాయి అమ్మవారికి ప్రత్యేకంగా నిర్వహించిన పవిత్రమైన ధూని పూజ గోపూజ - గోమాతకు పూజలు, నైవేద్యాలు సమర్పించి భక్తిపూర్వకంగా హారతులిచ్చి ప్రత్యేక పూజలు చేశారు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు భక్తి రసమయమైన భజనలు, కోలాటాలు భక్తులకు కనువిందు చేసాయి అమ్మవారి సేవలో పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదానం చేశారు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి అనుగ్రహాన్ని పొందారు. ఆధ్యాత్మిక వాతావరణంలో నవరాత్రి ఉత్సవాలు కొనసాగుతున్నాయి.

# పట్నం మహేందర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు

**తెలిపిన ఉప్పల్ సీనియర్ కాంగ్రెస్ నేతలు**



**నేటి సాక్షి ఉప్పల్, సెప్టెంబర్ 23 :** తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చీఫ్ విప్, మాజీ రవాణా శాఖ మంత్రి ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి ని వారి ఇంటి దగ్గర మంగళవారం కలిసి ఘనంగా సత్కరించి ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర రెడ్డి , టిపిసిసి యూత్ మాజీ జనరల్ సెక్రెటరీ గడ్డం రవికుమార్ , రామంతపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తవిడబోయిన గిరిబాబు, ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ జనరల్ సెక్రెటరీ సర్వీ మురళి గౌడ్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, విశ్వకర్మ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు పబ్బోజ్ బిక్షపతి చారి తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు. మరెన్నో ఉన్నతమైన పదవులు అధిరోహించాలని వారు మనస్ఫూర్తిగా కోరుకున్నారు.


# వైద్య శిబిరం విజయవంతం



**నేటి సాక్షి, నారాయణపేట,సెప్టెంబర్ 23 :** పేట జిల్లా కేంద్రంలో జాతీయ ఆయుర్వేదిక్ దినోత్సవాన్ని పురస్కరించుకొని వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని కి ముఖ్య అతిథిగా నారాయణపేట జిల్లా వైద్యాధికారి జయచంద్ర మోహన్, డాక్టర్ శైలజల ఆధ్వర్యంలో ఈ వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో దాదాపు 229 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు ఇవ్వడం జరిగింది. ఈ శిబిరంలో ఆయుర్వేదిక్ వైద్య అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**పంపిణీ చేసిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్**



**నేటి సాక్షి, కోరుట్ల టౌన్ (గణేష్ గొల్లపల్లి) :** కోరుట్ల పట్టణ మరియు మండలానికి చెందిన 1,322,000/- పదమూడు లక్షల ఇరవై రెండు వేల రూపాయల విలువగల 45 సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంగళవారం కోరుట్ల ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో లబ్ధిదారులకు అందించిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..




# పల్లె గడ్డ గ్రామస్తులకు నోటీస్ ఇవ్వడం తగదు

- పల్లె గడ్డ గ్రామాన్ని సందర్శించిన "మాస్ లైన్".....
- సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి కె.కాశీనాథ్ డిమాండ్

**నేటి సాక్షి, నారాయణపేట, సెప్టెంబర్ 23 :** నారాయణపేట జిల్లాలో ని మరికల్ మండలం పల్లె గడ్డ గ్రామానికి గత కొన్ని రోజుల నుండి ఎండోమెంట్ అధికారులు వారి ఎండలు ఖాళీ చేయమని నోటీసులు జారీ చేస్తున్నారు. పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి కోర్టు చుట్టూ తిప్పుతున్నారు. ఇట్టి విషయమై పరిశీలించుటకు సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ నారాయణపేట డివిజన్ కార్యదర్శి కె.కాశీనాథ్, జిల్లా నాయకులు బి రాము సందర్శించారు. ఈ సందర్భంగా సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ డివిజన్ కార్యదర్శి కె.కాశీనాథ్ మాట్లాడుతూ ..పల్లె గడ్డ గ్రామంలో తాతల తండ్రుల కాలం నుండి ఇదే క్రమంలో జీవిస్తున్నారు. ఇండ్లు కట్టుకొని ఉంటున్నారు. ఈ గ్రామంలో ప్రభుత్వాలు పాఠశాల, గ్రామపంచాయతీ కార్యాలయం, ఇతర కార్యాలయాలు కూడా ఏర్పాటు చేశారు. ఈ మధ్యకాలంలో ఎండోమెంట్ అధికారులు, శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం చిన్న రాజమూర్ ట్రస్టు



అధికారులు మీరు నిర్మించుకున్న ఇండ్లను వెంటనే వారం రోజుల్లో ఖాళీ చేసి వెళ్లాలని నోటీసు జారీ చేశారు. అదే రకంగా హైదరాబాద్ ఎండోమెంట్ ట్రిబ్యునల్ కు హాజరుకావాలని నోటీసు జారీ చేశారు. ఈ రకంగా పల్లె గడ్డ గ్రామ ప్రజలకు ఇండ్లు ఖాళీ చేయమని నోటీసులు పంపించి ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడం మంచి పద్ధతి కాదని కాశీనాథ్ తెలిపారు. దీనిని మాస్ లైన్ పార్టీగా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాము అన్నారు. ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు స్పందించి ఈ సమస్యను పరిష్కారం చేయాలన్నారు. ప్రజలు తరఫున మాస్ లైన్ పార్టీ పల్లె గడ్డకు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో హనుమంతు, రాములు, చెన్నయ్య, గ్రామ ప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# మేడారం కీర్తి ప్రపంచానికి చాటుదాం



- మేడారానికి జాతీయ హెూదా కల్పించాలి
- కేంద్రాన్ని కోరిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- వెయ్యేళ్లు శాశ్వతంగా ఉండేలా రాతితో నిర్మాణాలు
- ఆలయ పునర్నిర్మాణానికి సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన



**నేటిసాక్షి/ తాడ్వాయి/మంగపేట :** తెలంగాణ లో లక్షలాది మంది ప్రజలు దర్శించుకునే మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరకు కుంభమేళా తరహాలో జాతీయ హెూదా ఇచ్చి మేడారం అభివృద్ధికి నిధులు విడుదల చేయాలని తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కోరారు. మంగళవారం సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి మేడారం గద్దెల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, గద్దెల ప్రాంగణం ఆధునికీకరణకు రూపొందించిన డిజిటల్ మాస్టర్ ప్లాన్ ను విడుదల చేశారు. మధ్యాహ్నం 12.30 గంటలకు హెలికాప్టర్ ద్వారా మేడారం చేరుకున్న ముఖ్యమంత్రికి ఆలయ అధికారులు, పూజారులు సాంప్రదాయ నృత్యాలు, డోలు వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. సీఎం వెంట రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొండా సురేఖ, పంచాయతీ రాజ్ మంత్రి సీతక్క, గిరిజన సంక్షేమ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య,మహబూబాబాద్, వరంగల్ ఎంపీలు పోరిక బాలరాం నాయక్, డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్ దివాకర్, ఎస్పీ శబరిష్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ మేడారంలో శాశ్వత ప్రాతిపదికన అభివృద్ధి పనులు చేపట్టాల్సిన అవసరం ఉందని, కేంద్ర ప్రభుత్వం కుంభమేళా తరహాలో నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం రూ. 150 కోట్లు మంజూరు చేసిందని అన్నారు.మేడారం కీర్తి ప్రపంచానికి చాటాలని, సమ్మక్క- సారలమ్మ వైభవం తరతరాలకు తెలిసే విధంగా అభివృద్ధి జరుగాలన్నారు.సమ్మక్క%-%సారలమ్మ గద్దెలు రాబోయే వందల సంవత్సరాలకు ఆదర్శంగా నిలవాలి అని, అందుకే ఈ ప్రాంగణంలో సిమెంట్ కట్టడాలకు బదులు రాతి కట్టడాలతో శాశ్వత నిర్మాణాలు చేపడతామని చెప్పారు. నాడు కాకతీయుల కాలంలో రుద్రదేవుడు కట్టించిన రామప్ప ఆలయం ఎనిమిది వందల సంవత్సరాలైనా నిలిచి ఉన్నట్టు ఇక్కడి నిర్మాణాలు వందల ఏళ్లు నిలవాలని పేర్కొన్నారు. ఈ అభివృద్ధి పనులు 100 రోజుల్లో పూర్తి చేయాలని అధికారులకు సూచించామని ఆయన వెల్లడించారు. జనవరి 28 నుండి 31 మధ్య జరిగే మహాజాతర నాటికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. మేడారం అభివృద్ధిలో ఆదివాసి సంప్రదాయాలకు ప్రాధాన్యం ఇస్తామన్నారు. ప్రణాళికలు ప్రభుత్వం చేస్తోంది కానీ సాంప్రదాయాలు ఆదివాసులవి అని, నిర్మాణం నుంచి సంరక్షణ వరకు ఆదివాసీల భాగస్వామ్యంతోనే కొనసాగిస్తాం అని సీఎం తెలిపారు. పరిశోధకులు, వారసులు, స్థానిక గిరిజన ప్రతినిధులు నిర్మాణ కార్యక్రమంలో చురుకుగా పాల్గొనాలని కోరారు. జాతరను దేశంలోని కుంభమేళాల తరహాలో జాతీయ పండుగగా గుర్తించాలని, కేంద్ర ప్రభుత్వం కూడా ప్రత్యేక నిధులు కేటాయించాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. ఉత్తరప్రదేశ్ అయోధ్యకు లభిస్తున్న గుర్తింపు, సహకారం లాగే తెలంగాణ ములుగు అడవుల్లో ఉన్న సమ్మక్క-సారలమ్మ జాతర కూడా దేశ పండుగగా గుర్తింపును పొందాలి అని ఆయన విన్నవించారు. కార్యక్రమానికి సభాధ్యక్షత వహించిన పంచాయతీరాజ్ మంత్రి సీతక్క మాట్లాడుతూ సమ్మక్క%-%సారలమ్మ జాతరకు సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారు అని, ఆయన సంకల్పంతో ఈ ప్రాంతం శాశ్వతాభివృద్ధి దిశగా అడుగులు వేస్తోంది అని పేర్కొన్నారు.ప్రభుత్వం చేపట్టిన శాశ్వత అభివృద్ధి కార్యక్రమాలతో మేడారం గద్దెల ప్రాంగణం కొత్త అందచందాలతో అలంకరించబడనుందని, రాబోయే జాతర నాటికి యావత్ దేశం, ప్రపంచం నుంచి వచ్చే భక్తులకు మరింత సౌకర్యవంతమైన వాతావరణం కల్పించేందుకు వేగంగా పనులు జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులతో పాటు ఎంపీలు బలరాం నాయక్, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య,ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాష్ రెడ్డి,నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజు, గండ్ర సత్యనారాయణ రావు, రాష్ట్ర అయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 68 కిలోల ఎత్తు బంగారం సమర్పించిన సిఎం



మేడారం సందర్శించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమ్మవార్లకు 68 కిలోల ఎత్తు బంగారం(బెల్లం) సమర్పించారు. మేడారంలో సమ్మక్క- సారలమ్మ గద్దెల సమీపంలో సీఎం తన బరువు ఎత్తు బంగారం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

# కలసికట్టుగా పని చేద్దాం.. విజయాన్ని సాధిద్దాం

- శ్రీనగర్ డివిజన్ ఇంచార్జ్ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఎమ్మెల్సీ రమణ
- గూడ పార్టీ కార్యాలయంలో శ్రీనగర్ డివిజన్ బూత్ స్థాయి సన్నాహక సమావేశం



**నేటి సాక్షి ఉప్పల్ సెప్టెంబర్ 23 :** యూసఫ్ గూడ డివిజన్(పార్టీ కార్యాలయం) మనమందరం కలసికట్టుగా పని చేసి త్వరలో జరగనున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో విజయాన్ని సాధిద్దామని శ్రీనగర్ డివిజన్ ఇంచార్జులు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఎమ్మెల్సీ రమణ అన్నారు జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే హైదరాబాద్ జిల్లా పార్టీ అధ్యక్షులు స్వర్గీయ మాగంటి గోపీనాథ్ సతీమణి మాగంటి సునీత గోపీనాథ్ ప్రత్యక్ష పర్యవేక్షణలో మంగళవారం యూసఫ్ గూడలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శ్రీనగర్ కాలనీ డివిజన్ స్థాయి సన్నాహక సమావేశంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి బూత్ స్థాయి ఇంచార్జిలకు దిశా నిర్దేశం చేశారు.జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్తతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతామని, మేము మీపై ఆజమాయిషి చేయడానికి రాలేదని, మీలో ఒకరిగా మీతో పాటు నడుస్తూ మాగంటి గోపీనాథ్ ఆశయాలను ముందుకు తీసుకువెళ్లి మాగంటి సునీతమ్మ విజయమే లక్ష్యంగా కలిసికట్టుగా ముందుకు సాగుదామని సూచించారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జూబ్లీహిల్స్ ఎన్నికను ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, డివిజన్ స్థాయి ముఖ్య నాయకులు, బూత్ స్థాయి నాయకులు, ఇంచార్జిలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# మరకత శివుడి సేవలో కిష్కింధ పూరి సినిమా హీరో వెంకటతేజ



**నేటి.సాక్షి శంకర్‌పల్లి: సెప్టెంబర్ 23:** శంకర్‌పల్లి మండల చందిప్ప గ్రామంలో శ్రీరాముడు ప్రతిష్టించిన శ్రీ సోమేశ్వర బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో మంగళవారం కిష్కిందపురి సినిమా హీరో వెంకట తేజ అయినంపూడి స్వామి వారికి ప్రధాన అర్చకులు సాయి శివ, ప్రమోద్, వీరేశం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు చేశారు. ఆలయ గౌరవ అధ్యక్షుడు సదానందం గౌడ్, చైర్మన్ గోపాల్ రెడ్డి హీరోను స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి స్వామివారి చిత్రపటాన్ని బహుకరించారు. సినిమా విజయవంతం కావడంతో శివయ్యను దర్శించుకోవడానికి వచ్చానని అన్నారు. హీరో వెంట పట్టణానికి చెందిన జూలకంటి వేణుగోపాల్ రెడ్డి, బొల్లారం ప్రవీణ్ కుమార్ రెడ్డి ఉన్నారు.

# అనువైన చోటే బ్రిడ్జి నిర్మాణం చేయాలి




**నేటి సాక్షి గన్నేరువరం, (బుర్ర అంజయ్య గౌడ్ ) :** గన్నేరువరం మండలం తో పాటు బెజ్జంకి ఇల్లంతకుంట మూడు మండలా లకు అనుకూలమైన చోట నుండి బ్రిడ్జి నిర్మాణం చేయాలని బిజెపినాయకులు పులిలా రాము , పుల్లెల జగన్ బ్రిడ్జి సాధన సమితి ఆధ్వర్యంలో నిరసన పుల్లెల జగన్ మాట్లాడుతూ గన్నేరువరం మండలం నుంచి కరీంనగర్ వెళ్ళుటకు మానేరు డ్యాంపై నిర్మాణానికి 77 కోట్లు మంజూరైన విషయాన్ని అభినందిస్తూ చేపట్టబోయే నిర్మాణంను గన్నేరువరం లేదా యాస్వాద నుండి బ్రిడ్జి వేస్తే మూడు మండలాల ప్రజలకు ఉపయోగపడు తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కొట్టే భూమయ్య, మునిగంటి లింగయ్య, ఘర్షకుర్తి శ్రీనివాస్, తెల్ల భాస్కర్, మునీందర్, కర్ణాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# సామాన్య ప్రజలకు అండగా మోడీ ప్రభుత్వం

**జి ఎస్టీ జిల్లా కో కన్వీనర్ గంగుల కొమురెల్లి**




**నేటిసాక్షి (కె గంగాధర్)పెగడపల్లి :** సామాన్యులకు జి ఎస్టీ తో మేలు జరుగుతుందని జి ఎస్టీ జిల్లా కో కన్వీనర్ గంగుల కొమురెల్లి అన్నారు.మండల కేంద్రం లోని పెర్టిలైజర్ షాపు లు,సూపర్ మార్కెట్ లను జిల్లా కో కన్వీనర్ ఆధ్వర్యంలో సందర్శించి తగిన జి ఎస్టీ రెట్ల ప్రకారం అమ్మకాలు జరపాలని నిర్వాహకులకు సూచించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ 18 శాతం ఉన్న జి ఎస్టీ నీ 10 శాతానికి 10 శాతం ఉన్న జి ఎస్టీ 5 శాతానికి 5 శాతం ఉన్న జి ఎస్టిని 0 శాతానికి తగ్గించి సామాన్య ప్రజలకు ప్రధాని మోడీ అండగా నిలిస్తే దసరా,దీపావళి పండగల సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం బస్ ఛార్జీలను పెంచి సామాన్యుల మీద ఆర్థిక భారం మోపుతుందని మండిపడ్డారు.ఆయన వెంట బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి షేరు అంజన్న,కిసాన్ మోర్చా అధ్యక్షుడు కాకల్ల సతీష్,నాయకులు అంకమల్ల అనిల్,కాశెట్టి రాజు,చింతకింది కిషోర్,పెంట నరేందర్,నేధరీ సాయి కృష్ణ,తోట శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
బుధవారం
24 సెప్టెంబర్2025


# మేడారం సీఎం టూర్ సూపర్ సక్సెస్

## ఫలించిన మంత్రి సీతక్క కృషి



**నేటిసాక్షి/మంగపేట :** ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం సమ్మక్క సారాలమ్మ అభివృద్ధి ప్రణాళిక కోసం మొదటి నుంచి సీతక్క పట్టు అభివృద్ధి ప్రణాళికపై పూజారులను ఒప్పించడంలో కీలకపాత్ర సచివాలయంలో వరుస సమీక్షలు, అన్ని శాఖల మధ్య సమన్వయం తీసుకురావడంలో సీతక్క సక్సెస్ స్వయంగా సీఎం ను మేడారంకు తీసుకురావడంలో సీతక్క సక్సెస్ మేడారం అభివృద్ధి పనులపై క్షేత్రస్థాయిలో సమీక్ష నిర్వహించిన మొట్టమొదటి సీఎం రేవంత్ రెడ్డి ఆదివాసి గిరిజనుల ఎమ్మెల్యేలు ఎంపీలతో కలిసి రెండు గంటలకు పైగా మేడారం అభివృద్ధి ప్రణాళిక పై సీఎం సమీక్ష తల్లుల దర్శనం, పూజారుల అభిప్రాయాలు తెలుసుకున్న ముఖ్యమంత్రి మేడారం అభివృద్ధి కోసం ఎన్ని నిధులైన ఖర్చు చేస్తామన్న సీఎం హామీ సమ్మక్క సారలమ్మ పూజారుల అభిప్రాయాలకు పెద్దపీట మేడారం మహా జాతర లోపు యజ్ఞం లా పనులు కొనసాగించాలని సీఎం ఆదేశాలు దగ్గరుండి పనులు పూర్తి చేసే బాధ్యతలు మంత్రులు పొంగులేటి, సీతక్కకు అప్పగించిన సీఎం రేవంత్ రెడ్డి అభివృద్ధి పనుల్లో స్థానిక ప్రజలంతా భాగస్వామ్యం తీసుకోవాలని పిలుపు సీఎం పర్యటన సందర్భంగా భారీ బహిరంగ సభ సభకు స్వచ్ఛందంగా తరలివచ్చిన ప్రజలు సమ్మక్క సారలమ్మ తల్లుల ఆశీర్వాదంతోనే రాష్ట్రానికి సీఎం అయ్యానని రేవంత్ రెడ్డి ప్రకటనతో ప్రజల్లో హర్షం రేవంత్ రెడ్డి పర్యటన మేడారం అభివృద్ధి కి నాంది పలికిందన్న స్థానికులు ప్రజలు.

# బాల త్రిపుర సుందరీ దేవి అలంకారంలో బోయకొండ గంగంగమ్మ



- పట్టు వస్త్రాలు సమర్పించిన చల్లా రామచంద్రారెడ్డి దంపతులు

**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి :** ప్రముఖ శక్తి క్షేత్రంగా విరాజిల్లుతున్న, కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి బోయకొండ గంగమ్మ దేవస్థానము నందు జరుగుచున్న దసరా మహోత్సవము సందర్భముగా మొదటి రోజు మంగళవారం అమ్మవారు బాలత్రిపుర సుందరీ దేవి అలంకారములో భక్తులకు దర్శనమిచ్చినారు. ఈ అలంకారమునకు ఉభయదారులుగా చౌడేపల్లి కి చెందిన పిల్లారి జీవన్ ప్రకాష్ కుటుంబ సభ్యులు పుంగనూరు గీతాదేవి లబురామ్ భవాని జువెల్లర్స్, శిల్పా ముకేష్, మహా లక్ష్మి ఏజెన్సీస్ ఒంటిమిట్ట నాయునివారు ఉభయదారులుగా పాల్గొన్నారు. ఉభయదారులతో గణపతి హోమము, చండీ హోమము నిర్వహించినారు. దసరా మహోత్సవములకు మంగళవారం పుంగనూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జి చల్లా రామచంద్ర రెడ్డి దంపతులు వారి కుటుంభ సభ్యులతో విచ్చేసి అమ్మవారికి పట్టు వస్త్రములు సమర్పించినారు. ఈ కార్యక్రమములో దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఏకాంబరం చల్లా రామచంద్రారెడ్డి దంపతులకు బాల త్రిపుర సుందరీ దేవిగా కొలువుతీరిన బోయకొండ గంగమ్మ దర్శన భాగ్యం కల్పించారు అనంతరం యాగశాలలో వేద ఆశీర్వాదం తీర్థప్రసాదాలు అందించి సత్కరించారు ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి నాయకులు లక్ష్మీపతి రాజు బోయకొండ సుబ్బు అనూష్ రాయల్ రెడ్డి సోమశేఖర్ అర్జున్ రాయల్ ముని పవన్ దేవస్థాన అర్చకులు, సిబ్బంది

# పోలీస్ అధికారులు క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ చేయాలి





- కేసులలో కన్వెక్షన్ శాతన్ని పెంచుటకు, పోలీస్ అధికారులు క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ చేయాలి.
- జిల్లా ఎస్పీ శ్రీ కె. నారాయణ రెడ్డి.

**నేటి సాక్షి వికారాబాద్:** వికారాబాద్ జిల్లా ఎస్పి శ్రీ కె.నారాయణ రెడ్డి, జిల్లా పోలీస్ అధికారులందరితో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా ఎస్పి ముందుగా జిల్లా నందు నమోదు అయిన కేసుల వివరాలను, పెండింగ్ కేసుల గురించి అడిగి తెలుసుకున్నారు . అనంతరం జిల్లా ఎస్పి మాట్లాడుతూ ముఖ్యంగా లాంగ్ పెండింగ్ కేసులను వెంటనే పూర్తి చేయాలని, అట్టి కేసులను డిఎస్పి,ఇన్స్పెక్టర్ స్థాయి అధికారులు దృష్టి సారించాలని, నేర నియంత్రణ లో, నేర పరిశోదనలో సిసి కెమెరాల ప్రాధాన్యత చాలా వరకు ఉంటుంది,కాబట్టి ప్రతి పోలీసు స్టేషన్ పరిధిలో ప్రజలకు అవగాహనా కల్పించి సిసి కెమెరాల ఏర్పాటు చేయాలనీ చెప్పారు. పోక్సో కేసులలో ఇన్వెస్ట్ గేషన్వెంటనే పూర్తి చేసి చార్జ్ షీట్ వేయాలి అని సూచించారు. ఇతర రాష్ట్రాల ల నుండి వచ్చే వ్యక్తులకు రూమ్ లు అద్దెకు ఇచ్చే ముందు ఇంటి యజమానులు వారి అడ్రెస్ ల ను పాన్, ఆధార్, డ్రైవింగ్ లైసెన్స్. ఫోన్ నంబర్స్ మొదలయిన వాటి తో నిర్ధారించుకోవాలి అని తెలిపారు. ఎన్‌బిడబల్యూ లు పెండింగ్ లేకుండా చూడాలని తెలిపినారు. రౌడీ షీటర్స్ పైన ప్రత్యేక దృష్టి పెట్టి వారికి కౌన్సెలింగ్ లు ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్పి తెలిపినారు. పోలీస్ స్టేషన్ లలో నమోదైన గ్రేవ్ కేసులలో నిందితులకు తప్పని సరిగా శిక్ష పడే విధంగా పోలీస్ అధికారులు ఇన్వెస్టిగేషన్ చేయాలని సూచించారు.

### పోలీస్ అధికారులకు శిక్షణ:

జిల్లాలో నమోదైన కేసులలో కన్వెన్షన్ శాతన్ని పెంపొదించుటకు,క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ చేయుటకు ఈరోజు పి .రాములు పిపి (రిటైర్డ్) గారితో జిల్లా ఎస్పీ శ్రీ కె. నారాయణ రెడ్డి, ఆధ్వర్యంలో ఎస్‌హెచ్‌ఓ లకు, కోర్ట్ డ్యూటి ఆఫీసర్ లకు ప్రత్యేక సెమినార్ నిర్వహించారు. ఇట్టి సెమినార్ లో పోలీస్ అధికారులకు క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ చేసే విధానం పైన, కేసులలో కన్వెక్షన్ శాతన్ని పెంచుటకు చేయాల్సిన విషయాలపైన అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమం లో అదనపు ఎస్పీలు బి.రాములు నాయక్ , ,తాండూర్, పరిగి,వికారాబాద్ డిఎస్పి ,జిల్లా ఇన్స్పెక్టర్, సర్కిల్ ఇన్స్పెక్టర్ అధికారులు, జిల్లా ఎస్ఐ అధికారులు,ఆర్ఐ లు,ఆర్ఎస్ఐ లు తదితరులు పాల్గొనడం జరిగింది.

# భారీగా గంజాయిని స్వాధీనం చేసుకున్న పోలీసులు

- సుమారు 1.5 క్వింట గంజాయిని వదిలేసి వెళ్లిన గుర్తు తెలియని వ్యక్తులు.
- స్థానికుల సమాచారం తో రంగంలోకి పట్టణ సీఐ,పోలీస్ టీమ్.



**నేటి సాక్షి కోదాడ ప్రతినిధి:** కోదాడ పట్టణంలోని హుజూర్ నగర్ రోడ్ బైపాస్ రోడ్డులో గుర్తు తెలియని నిందితులు క్వింటన్నర గంజాయి భారత్ పెట్రోల్ బంక్ పక్కన మామిడికాయల గోడెం ఖాళీ షెడ్డులో మంగళవారం తెల్లవారు జామున పడేసి వెళ్లిన సంఘటన కలకలం రేపుతుంది. కోదాడ పట్టణ సీఐగా శివశంకర్ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి గంజాయి దందా పై ఆయన ప్రత్యేక నిఘా పెంచారు. నిరంతరం వాహనాల తనిఖీ చేస్తుండడంతో నిందితులు బెదిరిపోయి ఈ ఘటనకు పాల్పడినట్లు పలువురు భావిస్తున్నారు. కాగా కోదాడ సీఐ సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని తనిఖీలు ముమ్మరం చేశారు. గంజాయి రవాణా చేసినా, విక్రయించినా, వినియోగించినా బాధ్యుల పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కాగా ఈ వార్త జిల్లా వ్యాప్తంగా సంచలనం రేపుతుంది. స్థానికుల వివరాల ప్రకారం మంగళవారం ఉదయం 6 గంటల సమయంలో క్వింటన్నర గంజాయిని కోదాడ మీదుగా ప్లాస్టిక్ బస్తాల్లో కొందరు గుర్తు తెలియని వ్యక్తులు తరలించే ప్రయత్నం చేశారు. కోదాడలో పోలీసుల తనిఖీలు ముమ్మరంగా జరుగుతున్నాయని తెలుసుకున్న ఆ వ్యక్తులు భయంతో పట్టణంలోని హుజూర్ నగర్ బైపాస్ రోడ్డు సమీపంలోని ఓ పెట్రోల్ బంక్ సమీపంలోని మామిడికాయల గోదాంలో పారేసి పరారయ్యారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఆ మార్గంలోని సీసీ కెమెరాల సాయంతో నిందితులను గుర్తించే ప్రయత్నం చేస్తున్నారు.

# బీసీ రిజర్వేషన్ బిల్లులను గవర్నర్ వెంటనే ఆమోదించాలి

## బీసీ హక్కుల సాధన సమితి ధనుంజయ నాయుడు డిమాండ్



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** బీసీ రిజర్వేషన్ బిల్లులను గవర్నర్ వెంటనే ఆమోదించాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు గవర్నర్ ను డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల కాలపరిమితి ముగిసిపోయి చాలా కాలం అయ్యిందని, కేంద్ర నుంచి రావాల్సిన స్థానిక సంస్థల నిధులు రాకపోవడంతో గ్రామీణ ప్రాంతాల్లో పారిశుద్ధ్య సమస్య నీటి సమస్య అస్తవ్యస్తంగా ఉన్నదని అందువల్ల గ్రామపంచాయతీ, మండల,జిల్లా పరిషత్తులు, పురపాలికలు మరియు నగరపాలక సంస్థల ఎన్నికలను నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని బిల్లు ఆమోదించి, గవర్నర్ కి పంపించినప్పటికీ గవర్నర్ కేంద్రానికి పంపి సుమారు 6 నెలలు దాటిపోయినప్పటికీ, ఇంకా పెండింగ్ లోనే ఉండటం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మళ్లీ ఇటీవల కాలంలో స్థానిక సంస్థల్లో 50% రిజర్వేషన్ పరిమితులు ఎత్తివేయాలని పంచాయతీరాజ్ పురపాలిక చట్టాల సవరణ బిల్లును రెండు బిల్లులను రాష్ట్రప్రభుత్వం గవర్నర్ దగ్గరికి పంపించారని తెలిపారు. ఒక బిల్లును కేంద్రానికి పంపించారని ఇప్పుడు ఈ రెండో బిల్లు పట్ల గవర్నర్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాల్సిన పరిస్థితి దాపురించిందని, ఏది ఏమైనప్పటికీ గవర్నర్ ఈ బిల్లును ఆమోదించి స్థానిక సంస్థల ఎన్నికలకు మార్గం సుగమం చేయాలని ఆయన మంగళవారం ఒక ప్రకటనలో కోరారు.

# వైద్య శిబిరం విజయవంతం



**నేటిసాక్షి : జగదేవపూర్ సెప్టెంబర్ 23 :** స్వస్థ్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం జగదేవపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరానికి గ్రామస్తులతో పాటు పలు గ్రామాల ప్రజలు, రోగులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. వైద్య శిబిరంలో ఎనిమిది రకాల వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రి వైద్యుడు సత్యప్రకాష్ మాట్లాడుతూ వైద్య శాఖ ఆదేశాల మేరకు తిగుల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వస్థ్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. వైద్య శిబిరంలో పిల్లలకు, మహిళలకు, చర్మ వ్యాధిగ్రస్తులకు, కంటికి సంబంధించిన పరీక్షలు, చెవి, ముక్కు, గొంతు, పళ్ల, మానసిక సంబంధిత వైద్య పరీక్షలతో పాటు జనరల్ వైద్య పరీక్షలు చేశామని తెలిపారు. వైద్య పరీక్షలు నిర్వహించి ప్రతి ఒక్కరికి ఉచితంగా మందులను పంపిణీ చేసినట్లు వివరించారు. వైద్య శిబిరానికి సుమారు 200 మందిపైగా హాజరైనట్లు చెప్పారు. కార్యక్రమంలో వైద్యులు హిమాబిందు, మహేష్, తిరుపతిరెడ్డి, రాకేష్ ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# పంటల వివరాలు నమోదు చేసుకోవాలి



**నేటిసాక్షి : జగదేవ్ పూర్ సెప్టెంబర్ 23 :** ఈ వానాకాలంలో రైతులు సాగు చేసిన పంటల వివరాలను వెంటనే సంబంధిత వ్యవసాయ విస్తీర్ణ అధికారుల వద్ద నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి వసంతరావు కోరారు. మంగళవారం తీగుల్ గ్రామంలో జరుగుతున్న పంటల నమో దు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 25వ తేదీలోగా పత్తి, 30వ తేదీలోగా మిగిలిన అన్ని పంటలను రైతులు తమ గ్రామ వ్యవసాయ విస్తీర్ణ అధికారుల వద్ద నమోదు చేసుకోవాలని సూచించారు. పంటల వివరాలు ఇప్పుడు నమోదు చేయించుకోనట్లయితే పంటలు అమ్మేటప్పుడు ఆన్లైన్లో ఉన్న పంటలను మాత్రమే ప్రభుత్వ మద్దతు ధరకు కొనుగోలు చేయడం జరుగుతుందని అన్నారు. ఈసారి నమోదు చేసిన తర్వాత పంటలు అమ్మేటప్పుడు ఎలాంటి మార్పులు చేర్పులు ఉండవని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి సాయి ప్రసన్న మరియు రైతులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..

బుధవారం
24 సెప్టెంబర్2025

# పత్తి పంట ను కొనుగోలుకి ఏర్పాట్లు చేపట్టాలి



జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్.

**నేటి సాక్షి వికారాబాద్:** వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశం లో పత్తి కొనుగోలు పై సంబంధిత అధికారులు, ట్రేడర్లతో ఏర్పాటు చేసిన సమావేశం లో అయన మాట్లాడుతూ ముందస్తు చర్యల్లో బాగంగా అన్ని రకాల ఏర్పాట్లను చేసుకోవాలని అధికారులకు సూచించారు. జిల్లా లో సుమారుగా 2లక్షల 46 వేల 725 ఎకారాలలో పత్తి సాగు ఐనదని, 2 లక్షల 68 వేల 282 మెట్రిక్ టన్నుల పత్తి దిగుబడి వచ్చే అవకాశం ఉందని, 2025-26 సం, సీజన్ పత్తి కొనుగోలు ప్రారంభం కానున్న దృష్ట్యా జిన్నింగ్ మిల్లులు వద్ద అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలనీ ఆదేశించారు. పత్తి కొనుగోళ్లకు రైతుల ఆధార్ ప్రమానికమని, రైతులందరు తమ బ్యాంకు అకౌంట్ ఖాతా లను ఆధార్ తో అనుసంధానం చేసికునే విధంగా వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఆన్ లైన్ లో ఫీడు కాని రైతుల లిస్టు కు ఏ ఇ ఓ సర్టిఫై చేస్తే ఆన్ లైన్ దృవీకరణ ఇవ్వాల్సి ఉ ంటుందని, నకిలీ దృవీకరణ సర్టిఫికేట్ లు జారి చేస్తే కట్టిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సంవత్సరం కేంద్ర ప్రభుత్వం గ్రేడ్ వన్ కు మద్దత్తు దర రూ 8110 /-లు ,గ్రేడ్ -2 రకానికి రూ 7710 /- ప్రతి క్వింటాలు కు మద్దత్తు దర నిర్ణయించడం జరిగిందన్నారు.ప్రతి పత్తి మిల్లు వద్ద ముందస్తు గా తూకం యంత్రాల పని తీరును పరిశీలించుకోవాలని, తూనికలు కొలతల శాఖ అధికారులకు ఆదేశించారు. అగ్ని ప్రమాధాలు సంభావించకుండ ఫైర్ శాఖ ఏర్పాట్లు చేయాలనీ సూచించారు. పోలీస్, రవాణా అధికారులు ట్రాఫిక్ సమస్యలు తలేత్త కుండా జిన్నింగు మిల్లుల వద్ద తగు ఏర్పాట్లు చేయాలనీ, పత్తి కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అన్ని సదుపాయాలు కల్పించాలని సూచించారు. పత్తి కొనుగోలుకు సంబంధించి జిల్లా వ్యాప్తంగా 14 జిన్నింగ్ మిల్లుల నుండి, సి.సి.ఐ. ద్వారా ప్రభుత్వ మద్దతు ధర ప్రకారం కొనుగోలు ప్రారంభమవుతుందన్నారు.అన్ని శాఖ ల అధికారులు రైతుల కోసం పని చేయాలన్నారు. సమావేశం లో అడిషనల్ ఎస్ పి రాము నాయక్, అసిస్టెంట్ మేనేజర్ సి సి ఐ ప్రజక్త , మార్కెటింగ్ అధికారి సారంగపాని, వ్యవసాయ అధికారి రాజా రత్నం ,మార్కెట్ కమిటి చైర్మెన్లు, కార్యదర్శులు, వ్యవసాయ విస్తరణ అధికారులు విద్యుత్, రవాణా, పోలీస్, అధికారులు, ట్రేడర్లు తదితరులు పాల్గొన్నారు.

# తక్కువ ఖర్చుతో అత్యాధునిక వైద్యం అందిస్తున్నాం

- డా.అంజిరెడ్డి రివర్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డా.లోకిరెడ్డి శ్రీనివాసరెడ్డి
- విజయవంతంగా వంద కాథ్ ల్యాబ్ ప్రక్రియలు - డా.అంజిరెడ్డి రివర్ హాస్పిటల్



**నేటిసాక్షి, మిర్యాలగూడ:** పట్టణంలోని డా.అంజిరెడ్డి రివర్ హాస్పిటల్ కాథ్ ల్యాబ్ విభాగంలో తక్కువ కాలంలోనే వంద కాథ్ ల్యాబ్ ప్రొసీజర్లు విజయవంతంగా పూర్తి చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి వైద్యులు అత్యంత క్లిష్టమైన, అత్యవసరమైన హృదయ సంబంధిత కేసులను విజయవంతంగా నిర్వహించిన విషయం గర్వకారణం. కార్డియాలజీ విభాగంలో విశేష అపార అనుభవం కలిగిన డా.వెంకటరావు ఎండి. Gen.Medicine, DNB Interventional Cardiology సీనియర్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ నేతృత్వంలో వారి నిపుణుల బృందం 24/7 అందుబాటులో ఉండి, ఆధునిక సదుపాయాలతో కూడిన కాథ్ ల్యాబ్ సేవలను, క్రిటికల్ కేర్ టీమ్ సహకారంతో అందిస్తున్నారు. అలాగే ఆసుపత్రి ద్వారా పెద్ద సంఖ్యలో రోగులను ఔట్ పేషెంట్, ఇన్ పేషెంట్ సేవల ద్వారా చికిత్స అందిస్తున్నారు. ఈ సందర్భంగా డా. అంజిరెడ్డి రివర్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డా.లోకిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, ప్రజలకు ఆధునిక వైద్య సేవలను తక్కువ ఖర్చుతో అందించడం మా లక్ష్యం. కార్డియాలజీ విభాగంలో ఎన్నో క్లిష్టమైన గుండె సమస్యలు విజయవంతంగా నిర్వహిస్తూ, అత్యధిక సంఖ్యలో రోగుల ప్రాణాలను కాపాడినట్లు తెలిపారు. ప్రజలందరికీ కార్డియాలజీ సేవలు అందుబాటులో ఉండే విధంగా డా.అంజిరెడ్డి రివర్ హాస్పిటల్స్ ఆధునిక కార్డియాక్ ప్యాకేజీలు తక్కువ ఖర్చుతో అందుబాటులోకి తీసుకొచ్చింది. అత్యధిక సంఖ్యలో ఛాతి నొప్పితో బాధపడుతున్నవారికి మూడు వేల రూపాయలు విలువ చేసే 2డి ఏకో, ఈసీజీ, కార్డియాలజిస్ట్ కన్సల్టేషన్ కేవలం రూ.999 కి అందుబాటులోకి తీసుకొచ్చి, ఎంతోమంది జీవితాలను కాపాడిన ఘనత డా.అంజిరెడ్డి రివర్ హాస్పిటల్స్ స్వంతం. అంతేకాకుండా క్యాథ్ ల్యాబ్ సేవలు అయిన యాంజియోగ్రామ్, స్టెంటింగ్, తాత్కాలిక పేస్‌మేకర్, శాశ్వత పేస్‌మేకర్, రేడియోఫ్రీక్వెన్సీ అబ్లేషన్ వంటి అత్యాధునిక ప్రక్రియలు అందుబాటులో కలవు. ఇందులో అత్యధికంగా తెల్ల రేషన్ కార్డు కలిగిన వారు ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఉచితంగా కార్పొరేట్ వైద్యసేవలు అందుకున్నారు.

# ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి






- క్రమశిక్షణతో పని చేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి
- జోగులాంబ జోన్- 7 డి ఐ జి శ్రీ ఎల్ ఎస్ చౌహాన్ ఐపిఎస్
- నేరాల నియంత్రణపై దృష్టి సారించాలి.
- విలేజ్ పోలీస్ ఆఫీసర్స్ తమకు కేటాయించిన గ్రామాల్లో విధిగా పర్యటించాలి.
- వృత్తిపై నిబద్ధత కలిగి ఉండాలి, క్రమశిక్షణ, సమయ పాలన పాటించాలి.

**నేటిసాక్షి,నారాయణపేట, సెప్టెంబర్ 23 :** ఫిర్యాదు దారులతో మర్యాదగా మాట్లాడుతూ వారి సమస్యలు పరిష్కరించాలి.మంగళవారం రోజు జోగులాంబ జోన్ - 7 డిఐజి ఎల్ ఎస్ చౌహాన్ ఐపిఎస్ నారాయణపేట జిల్లాలోని నర్వ/ మాగనూరు/ మక్తల్ పోలీస్ స్టేషన్లను వార్షిక తనిఖీల్లో భాగంగా తనిఖీ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా డి ఐ జి ఎల్ఎస్ చౌహాన్ గారికి, జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ %×%పూల మొక్క అందించి స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ స్టేషన్లలో పోలీసు అధికారులు, సిబంధితో కలిసి మొక్కలు నాటడం జరిగింది. పోలీసు స్టేషన్లోని సిబ్బంది యొక్క పనితీరు, రికార్డుల నిర్వహణ, పోలీస్ స్టేషన్ పరిశుభ్రత, ప్రజాసేవలపై విపులంగా సమీక్షించారు. కేసులలో దర్యాప్తు, నాణ్యత, పెండింగ్ కేసుల పరిష్కారం, క్రైమ్ ప్రివెన్షన్ చర్యలపై అధికారులతో సమీక్షించి, పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా డిఐజి గారు పోలీసు సిబ్బంది నిర్వహించే విధుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా పై అధికారులకు తెలిపాలని, అవి పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. అలాగే పోలీసులు గ్రామాలలో ప్రజలతో మమేకమవుతూ వారి సమస్యలు తెలుసుకుని తగిన చర్యలు తీసుకోవాలని, ప్రతి విలేజ్ పోలీస్ ఆఫీసర్ తమకు కేటాయించిన గ్రామంలో విధిగా పర్యటించాలని సూచించారు. పోలీసులు నీట్ టర్న్ అవుట్, వృత్తిపై నిబద్ధత, క్రమశిక్షణ, సమయపాలన పాటించాలని తెలిపారు. విధులను పారదర్శకంగా నిర్వహించాలని, ఆధునిక సాంకేతికతపై పట్టు సాధించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడాలని, వారి సమస్యను క్షుణ్ణంగా తెలుసుకొని తక్షణమే పరిష్కరించే విధంగా చేయాలని, వారికి పోలీసుల పట్ల నమ్మకం, భద్రత, భరోసా కల్పించాలని సూచించారు. డయల్ 100 సేవల పట్ల వేగవంతంగా స్పందించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు.ఈ సందర్భంగా డిఐజి గారు మాట్లాడుతూ.... వార్షిక తనిఖీల్లో భాగంగా పోలీస్ స్టేషన్ల యొక్క పనితీరు పరిశీలించడం జరిగిందని మరియు ప్రజలకు ఇంకా చేరువయ్యే విధంగా విలేజ్ పోలీస్ ఆఫీసర్స్ గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని తెలిపారు. ప్రజల భద్రత, నేర నియంత్రణ, సైబర్ నేరాల నివారణ కోసం తీసుకుంటున్న చర్యలు, మహిళల భద్రత, రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీస్ అధికారులు వేగంగా స్పందిస్తూ తగిన చర్యలు తీసుకోవాలని అలాగే రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి ప్రధాన రోడ్డు మార్గంలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను హాట్ స్పాట్లను గుర్తించి సంబంధిత అధికారులతో కలిసి భద్రత చర్యలు తీసుకోవాలని తెలిపారు. దొంగతనాల నివారణకు పూర్తిస్థాయిలో నిఘా ఏర్పాటు చేయాలని ప్రివెన్షన్ ఈజ్ బెటర్ దెన్ క్యూర్ అనే విధంగా దొంగతనాలు జరగక ముందే పూర్తిస్థాయిలో నిఘా ఉంచి భద్రత చర్యలు తీసుకోవాలని, కాలనీల్లో గ్రామాల్లో నిరంతరం పోలీసు పెట్రోలింగ్ నిర్వహిస్తూ పాత నేరస్తులను తనిఖీ చేయాలని, దొంగతనాలు జరిగినా వెంటనే డిటెక్షన్ చేయాలని తెలిపారు. అక్రమ వ్యాపారాలు చేసే వారిపై కఠినంగా వ్యవహరించాలని తెలిపారు.ఈ ఇన్స్పెక్షన్ కార్యక్రమంలో డీఎస్పీ నల్లపు లింగయ్య, సిఐలు రాజేందర్ రెడ్డి, రామ్ లాల్, ఎస్సై లు రమేష్, అశోక్ బాబు, భాగ్యలక్ష్మి రెడ్డి, పోలీసు సిబంది తది తరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ ఉద్యోగి ఆత్మహత్య..




**నేటి సాక్షి పాలేరు , సెప్టెంబర్ 23 :** కూసుమంచి మండలం పాలేరు గ్రామానికి చెందిన చంద్రబోయిన గాంధీ (32) ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.. స్థానికులు తెలిపిన వివరాలు.. చందనబోయిన గాంధీకి భార్య ఇద్దరు కూతుర్లు ఉన్నారు.. గత పది సంవత్సరాలుగా ఎల్ అండ్ టీ కంపెనీ ఉద్యోగిగా మిషన్ భగీరథలో ఉద్యోగం చేస్తున్నాడు.. గత నాలుగు నెలలుగా జీతాలు సదరు సంస్థ జీతాలు చెల్లించకపోవడంతో మిషన్ భగీరథ కార్మికులు అందరూ జీతాలు చెల్లించాలనే డిమాండుతో సమ్మెకు దిగారు. ఈ క్రమంలోనే మంగళవారం సమ్మెలో పాల్గొన్న గాంధీ మధ్యాహ్నం సమయంలో ఇంటికి వెళ్లి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న తోటి ఉద్యోగులు తమ సహచరుడు చావుకి ఎల్ అండ్ టీ కంపెనీ నే కారణం అని ఆందోళన ఆరోపిస్తూ మృతి దేహాన్ని తీసుకొని మిషన్ భగీరథ ప్లాంట్ కు వచ్చి ధర్నాకు దిగారు. ఎస్ఐ నాగరాజు హామీతో మృతిదేహాన్ని కుటుంబ సభ్యులు ఇంటికి తరలించారు.. ఎల్ అండ్ టి ప్రతినిధులతో చర్చలు సాగుతున్నాయని సమాచారం..

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని పరామర్శించిన..

ఎమ్మార్పీఎస్ నాయకులు



**నేటి సాక్షి ఉప్పల్, సెప్టెంబర్ 23 :** రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న ఎమ్మార్పీఎస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు పంగ ప్రణయ్ మాదిగ తండ్రి చంద్రయ్యను పరామర్శించిన ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు కేశపాగా రాంచందర్ మాదిగ , ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు కొరపాక అంజి మాదిగ. ఈ సందర్భంగా వారి ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకుంటారని వారికి ధైర్యం చెప్పారు.

# ఇంటూరి శేఖర్ ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**నేటి సాక్షి పాలేరు, సెప్టెంబర్ 23:** కూసుమంచి మండలం గోపాల్ రావుపేట గ్రామానికి చెందిన మాజీ డిసిసిబి డైరెక్టర్ ఇంటూరి శేఖర్ తల్లి భద్రమ్మ కొద్దిరోజుల క్రితం గుండెపోటుతో మరణించారు. మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి మంగళవారం ఇంటూరి శేఖర్ ను పరామర్శించారు.. ఈ సందర్భంగా వారి కుటుంబానికి మనో ధైర్యాన్ని కల్పిస్తూ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.. పరామర్శించిన వారిలో కూసుమంచి మండల ప్రధాన కార్యదర్శి ఆసిఫ్ పాషా , తిరుమలాయపాలెం మండల పార్టీ అధ్యక్షులు భాషబోయిన వీరన్న , జిల్లా నాయకులు మల్లీడి వెంకన్న, మాజీ ఎంపీటీసీ జర్పుల బాలాజీ నాయక్, మాజీ సర్పంచులు బానోత్ కిషన్ నాయక్, రాయబారపు స్వాతి రమేష్, కొండ సత్యం, పడిశాల గోపి ఎస్సీ సెల్ గోపె రాము ,యూత్ ప్రెసిడెంట్ తంగేళ్ల బుచ్చిబాబు , సోషల్ మీడియా అధ్యక్షుడు వడ్త్యా బాలకృష్ణ ,గ్రామ శాఖ అధ్యక్షులు దాసరి బాలకృష్ణ, వడ్త్యా సైదులు, కొండపల్లి సతీష్, మాజి గుడి చైర్మన్ బొడ్డు నరేందర్ , నాయకులు జొన్నలగడ్డ వెంకటేశ్వర్లు, కిరణ్ రెడ్డి ,బులికొండ వెంకన్న , వడ్త్యా రాజేష్, వడ్త్యా లాలు,గూగుల్ రామారావు, ఇంటూరి ఉమేష్,హరీష్,బానోతు రవి,నలగాటి నాగయ్య, దాసరి వెంకన్న, ప్రసాద్, వడ్త్యా జగిత్యా, దామళ్ల కోటి, ఆడెపు వెంకటేష్,కుమార్కుట్ల వీరభద్రం ,బాలబోయిన వీరబాబు కొండ వెంకన్న, కొండం నాగయ్య తదితరులు ఉన్నారు..

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
బుధవారం
24 సెప్టెంబర్2025


# శరీర దారుఢ్యానికి క్రీడలు దోహదం

- నారాయణపేటకు మంచి పేరు, ప్రతిష్టలు తీసుకురావాలి.
- ప్రతిభ కనబర్చిన కరాటే విద్యార్థులను అభినందించిన రాజ్ కుమార్ రెడ్డి

**నేటి సాక్షి,నారాయణపేట, సెప్టెంబర్ 23 :** శరీర దారుఢ్యానికి, మానసిక ఉల్లాసానికి కరాటే శిక్షణ ఎంతగానో దోహదపడుతుందని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి అన్నారు. నారాయణపేటలోని కేశవ్ మాస్టర్ కరాటే అకాడమీ ఇంటర్నేషనల్ కు చెందిన కరాటే విద్యార్థులు ముంబై భీమండిలోని పద్మశాలి ఫంక్షన్ హాల్ లో జరిగిన కరాటే టోర్నమెంట్ పోటీల్లో పాల్గొన్నారు. ఇందులో ఐదుగురు మొదటి బహుమతి పొందారు. ఇందులో కరాటే విద్యార్థులు రాకేష్, ఆరాధ్య, భాను, శివశంకర్, భవనేష్ లు బహుమతులు సాధించారు. పోటీల్లో బహుమతులు పొందిన విద్యార్థులను భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి నారాయణపేటలో అభినందించి మెడల్స్, సర్టిఫికేట్లను బహూకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడారంగాల్లో రాణించాలని సూచించారు. కరాటే పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, కరాటే మాస్టర్ అశోక్ లను రాజ్ కుమార్ రెడ్డి అభినందించారు. క్రీడల్లో మరిన్ని పతకాలు సాధించి నారాయణపేటకు మంచి పేరు, ప్రతిష్ఠలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు ఆనంద్, శ్రీదేవి, కరాటే విద్యార్థులు, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.



# అంతర్రాష్ట్ర దొంగల ముఠాను అరెస్ట్



- వైష్ణవి గ్రాండ్ రెస్టారెంట్ లో భారి దొంగతనం కేస్ చేదించి డబ్బులు రికవరీ
- రూ.66.50 లక్షల నగదు,ఒక బైక్, స్క్రూ డ్రైవరు, సుత్తి, మూడు సెల్ ఫోన్లు, నల్లటి బ్యాగ్ స్వాధీనం

**నేటిసాక్షి, మిర్యాలగూడ :** పట్టణంలో వైష్ణవి గ్రాండ్ రెస్టారెంట్ లో ఇటీవల జరిగిన భారి దొంగతనం కేస్ లో అంతరాష్ట్ర దొంగల ముఠా ను అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నల్లగొండ జిల్లా పోలీసులు పట్టుకున్నారు. మిర్యాలగూడ డిఎస్పి కార్యాలయంలో, డిఎస్పీ రాజశేఖర్ రాజుతో కలసి నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మిర్యాలగూడ వన్ టౌన్ పోలీసు స్టేషన్ పరిదిలో గల వైష్ణవి గ్రాండ్ రెస్టారెంట్ లో తేదీ సెప్టెంబర్ 5, తారీకు నాడు అర్ధరాత్రి జరిగిన దొంగతనం కేస్ లో రూ.80 లక్షల చోరి సంఘటనతో జిల్లాలో సంచలనం కలిగించినది. ఇట్టి కేసులో ఎలాంటి ఆధారాలు దొరకకుండా నేరస్తులు జాగ్రతలు తీసుకున్నారు. భారి దొంగతనం కేస్ ను ఛాలెంజ్ గా తీసుకున్న నల్గొండ జిల్లా పోలీసులు, నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాలతో, మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్ రాజు పర్యవేక్షణలో సీసీఎస్ ఇన్స్పెక్టర్ జితేంద్ర రెడ్డి మిర్యాలగూడ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ నాగభూషణ రావు, హాలియా సి ఐ సతీష్ రెడ్డి,ఎస్ విజయ్ కుమార్, మిర్యాలగూడ వన్ టౌన్ సిబ్బంది, సీసీఎస్ సిబ్బంది లతో నాలుగు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ఈ ప్రత్యేక బృందాలు నల్లగొండ జిల్లా మిర్యాలగూడ టౌన్, సూర్యపేట జిల్లా, జగ్గయపేట, ఖమ్మం జిల్లాలలో, సి.సి కెమెరాలు పరిశీలించి, ఆంధ్రప్రేదేశ్, రాజస్తాన్, మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాలలో పర్యటించి, అత్యదునిక సాకేంతిక పరిజ్ఞానం, సునిశిత పరిశోధన చేసి నేరానికి పాల్పడిన దొంగల ముఠా ను రాజస్థాన్ రాష్ట్రం, మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతములకు సంబందించిన అత్యంత సమస్యాత్మక ప్రాంతంలకు సంభందించిన వారిగా గుర్తించారు. ఈ ప్రత్యేక పోలీసు బృందాలు ఇట్టి దొంగల ముఠా పై నిఘా ఏర్పాటు చేసి ముఠా సభ్యులు దొంగతనం చేసిన డబ్బును ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం జగ్గయ్యపేటలో ఉంచారు అని, మరియు ఇట్టి సొమ్మును తీసుకోవడానికి జగయ్యపేట్ కు వస్తున్నారని నమ్మదగిన సమాచారం తెలుసుకొని వల పన్ని ముగ్గురు నిందితులను అదుపులోనికి తీసుకున్నారు. ఇట్టి ముగ్గురు నిందితులను విచారించగా వారు వైష్ణవి గ్రాండ్ రెస్టారెంట్లో దొంగతనానికి పాల్పడినది తామేనని ఒప్పుకోగా వారిని అరెస్టు చేసి చోరి సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితులు వివరాలు : %ూ%1.మహమ్మద్ రహీమ్ ఖాన్ తండ్రి జమాల్ ఖాన్,గ్రామం కోర్కా,రానివాడ మండలం,జాలురు జిల్లా,రాజస్థాన్ రాష్ట్రం 2.ఇక్బాల్ ఖాన్ తండ్రి మహమ్మద్ ఖాన్,గ్రామం పోడ్రావు గ్రామం,సాయిలా మండలం,జాలురు జిల్లా, రాజస్థాన్ రాష్ట్రం,3 లాలూ ఖాన్ తండ్రి యూసుఫ్ ఖాన్, గ్రామం పోడ్రావు,సాయిలా మండలం,జాలురు జిల్లా, రాజస్థాన్ రాష్ట్రం. ప్రధాననిందితుడు మహమ్మద్ రహీం ఖాన్.గతంలో కొంతకాలం మిర్యాలగూడ పట్టణం లోని వివిధ ప్రాంతలతో పాటు వైష్ణవి గ్రాండ్ రెస్టారెంట్ ముందు భాగంలో టీ స్టాల్ లో టీ మాస్టర్ గా పనిచేసినాడు. ఇట్టి సమయంలో ఇతను వైష్ణవి గ్రాండ్ రెస్టారెంట్ కు సంబందించిన లావాదేవిల వివరాలు డబ్బులను ఉంచే చోటు తదితర వివరాలను తెలుసు కొని పెద్ద మొత్తంలో డబ్బు దొంగాలించాలని దురుద్దేశంతో పదకం రచించి రాజస్తాన్ కు చెందినా తన మిత్రులకు తెలియపరిచారు. ముగ్గురు అంతర్రాష్ట్ర దొంగల నుండి 66.50 లక్షల నగదు, ఒక బైక్,స్క్రూ డ్రైవరు,సుత్తి, మూడు సెల్ ఫోన్లు, డబ్బు తర్లిచుటకు వాడిన నల్లటి బ్యాగ్ ను కూడా స్వాధీనం చేసుకున్నారు.ఇట్టి కేసు ను చేదించడం లో ప్రతేక ప్రతిభ కనపరిచిన మిర్యాలగూడ రాజశేఖర రాజు,ఎస్ డి పి ఓ,నల్గొండ జితేందర్ రెడ్డి,ఇన్స్పెక్టర్ సిసిఎస్, నాగభూషణ రావు, ఇన్స్పెక్టర్ మిర్యాలగూడ వన్ టౌన్,సి ఐ సతీష్ రెడ్డి,సర్కిల్ ఇన్స్పెక్టర్ హాలియా సర్కిల్. సోమ నర్సయ్య, ఇన్స్పెక్టర్ మిర్యాలగూడ టూ టౌన్, రంజీత్ రెడ్డి,ఇన్స్పెక్టర్ సిసిఎస్, విజయ్ కుమార్, సబ్-ఇన్స్పెక్టర్ సిసిఎస్, జి. విష్ణు వర్ధన గిరి,హెడ్ కానిస్టేబుల్, రామ్ ప్రసాద్, వహీద్ పాషా, వెంకట్, సాయి, విజయ్, ఫయాజ్, పుష్పగిరి, మహేష్, జునైద్, దస్తగిరి సిసిఎస్ కానిస్టేబుల్ లను మరియు నల్లగంతుల శ్రీను, గద్దల హుస్సేన్, పోలిసు కానిస్టేబుల్స్, మిర్యాలగూడ వన్ టౌన్ పోలీస్ లను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్, ప్రత్యేకంగా అభినందించి, ప్రశంస పత్రాలను, రివార్డ్ ను ప్రకటించారు.

# నకిలీ పట్టా పాసు బుక్ తయారీ ముఠా అరెస్ట్





- రిమాండ్ కు తరలింపు..
- 15 కోట్ల వరకు వసూళ్లు చేసినట్టు ఆరోపణ..
- 10 నకిలీ పట్టా పాసు బుక్స్ స్వాధీనం చేసుకున్న పోలీసులు..

**నేటి సాక్షి పాలేరు , సెప్టెంబర్ 23:** పట్టా పాసు బుక్ చేయిస్తామని మాయమాటలు చెప్పి అమాయక రైతుల నుండి లక్షల రూపాయలు వసూలు చేసిన ఓ ముఠా పై కేసు నమోదు చేసిన ఘటన మండలంలో జరిగింది. ఎస్ఐ నాగరాజు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. కూసు మంచి మండలం జక్కేపల్లి గ్రామానికి చెందిన కళ్ళెం జీవన్ రెడ్డి వివిధ జిల్లాలకు చెందిన నలుగురు వ్యక్తులతో కలిసి పట్టా పాసు బుక్స్ చేస్తామంటూ రైతుల దగ్గర నుంచి ఒక ఎకరానికి 5 లక్షల వరకు వసూలు చేస్తూ నకిలీ పట్టా పాసు బుక్స్ ఇస్తున్నారు ఈ క్రమంలోనే దొంగ పాస్ బుక్ తయారు చేసిన పట్టా పాసు బుక్ లోని సర్వే నంబర్ వెతకగా భూభారతిలో చూపించకపోవడంతో అసలు విషయం బయటకు పొక్కింది. జక్కేపల్లి గ్రామానికి చెందిన రైతు కు కూడా పట్టా పాసు బుక్ చేయిస్తామని చెప్పి పెద్ద మొత్తంలో డబ్బులు తీసుకున్నారు.. ఎన్ని సార్లు అడిగినా మాట దాటవేస్తూ తప్పించుకునే ప్రయత్నం చేయడంతో స్థానికులు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి పిర్యాదు చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాలతో సదరు ముఠాను అదుపులోకి తీసుకున్నారు.. వారి నుండి 10 నకిలీ పట్టా పాసు బుక్స్,రెండు కార్లు స్వాధీనం చేసుకున్నారు. నకిలీ పట్టా పాసు బుక్స్ ముఠాను విచారించిన అనంతరం కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు.. నిందితుల వివరాలు.. 1. కొత్త జీవన్ రెడ్డి, 53 సం.లు, జక్కేపల్లి గ్రామము కూసుమంచి మండలం. 2 .కొండూరి కార్తీక్ 36సం, గార్ల బయ్యారం, మహబూబాద్ జిల్లా ప్రస్తుతం సాయిగణేష్ నగర్, ఖమ్మం 3.పారిపత్తి సాయి కుశాల్, :28 సం.ల, టిచర్స్ కాలనీ, పాల్వంచ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 4, జక్కపల్లి వరప్రసాద్ 39 సం. ఇందిరా నగర్ కాలనీ, లక్ష్మీదేవిపల్లి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 5.నందమూరి లక్ష్మన్ రావు:43 సం. బొక్కలగడ్డ, మంచికంటి నగర్, ఖమ్మం, ప్రస్తుతం మసీద్ ఏరియా, AK ప్రింటింగ్స్, సారాపాక, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఐదుగురిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు.

## వేంపెంటలో కొండచిలువ సంచారం



**పాములపాడు,సెప్టెంబరు23( నేటి సాక్షి):** మండల పరిధిలోని వేంపెంట గ్రామంలోని ఎస్సీ కాలనీ నందు కొండచిలువ సంచరించింది. కొండచిలువ సంచరాన్ని గమనించిన కాలనీవాసులు వీడియో లో బంధించారు. ఇదిలా ఉండగా కొండచిలువ సంచరించడంతో కాలనీవాసులు భయాందోళన చెందుతున్నారు.వెలుగోడు అటవీశాఖ అధికారులకు ఫోన్లో సమాచారం అందించగా స్పందించలేదు. కాగా కొండచిలువ సంచరించడంతో కాలనీలోని మహిళలు, చిన్నారులు అటు వైపు వెళ్ళేందుకు భయాందోళన చెందుతూ రాత్రి వేళలో బయటకు రాలేని పరిస్థితి నెలకొంది

## గ్రామపంచాయతీ సిబ్బందికి సహాయం చేసిన ఎన్నారై




**నేటిసాక్షి,చేర్యాల:** గ్రామపంచాయతీ పారిశుధ్య సిబ్బందికి గత మూడు నెలల నుంచి నుండి వేతనాలు అందక ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయాన్ని తెలుసుకుని చేర్యాల మండలం ముస్త్యాల గ్రామ మాజీ సర్పంచ్ పెడుతల ఎల్లారెడ్డి వారి అక్క బావ అయినా డాక్టర్ పెడుతల ప్రతాప్ రెడ్డి బాలమణి ఎన్నారై దృష్టికి సుకువెళ్లారు. వెంటనే స్పందించి అమెరికా నుండి ఈరోజు 9 మంది గ్రామపంచాయతీ సిబ్బంది ఒక్కొక్కరికి 5000/- రూపాయల చొప్పున బతుకమ్మ దసరా పండుగ ఖర్చులకి పంపడం జరిగింది. వారికి గ్రామ ప్రజలు సిబ్బంది ధన్యవాదాలు తెలియజేశారు

## బోర్ వెల్స్ ఆఫీసు లో లూటీ చేసిన గజదొంగలు




**నేటి సాక్షి శంకర్పల్లి, సెప్టెంబర్ 23:** శంకర్పల్లి మండల పరిధి మోకిల గ్రామంలో మెయిన్ రోడ్డుపైన ఉన్న షెటర్లో మహిపాల్ రెడ్డికి సంబంధించిన బోర్వెల్స్ ఆఫీస్ ఉండేది. ఆ యొక్క ఆఫీసు సంవత్సర కాలం నుండి ఉన్నది. ఈరోజు అనగా మంగళవారం నాడు ఆఫీసు ఓపెన్ చేసి చూసేసరికి పరికరాలు కనబడలేదు. దీనిని గమనించి చుట్టుప్రక్కల ఉన్న షట్టర్స్ వారితో మాట్లాడితే పెద్ద ట్రాక్టర్ తీసుకొని వచ్చి సామాన్లు అంతా ఎత్తుకెళ్లారు అని తెలిపారు.గత వారం రోజులుగా ఆఫీసు యజమాని బోర్ బండి కి చిన్న చిన్న రిపేర్లు, ఉండటంవల్ల రోజు వారిగా ఎల్బీనగర్ వెళ్తుండేవాడు. అది చూసుకొని గజదొంగలు ఆఫీసును, బండి పరికరాలను లూటీ చేశారు. పోలీసు వారు దీనిని గమనించి, చుట్టుపక్కల ఉన్న షెటర్స్ వారితో మాట్లాడి, ఫ్లాట్ ఓనర్ తో మాట్లాడి ఆ యొక్క గజదొంగలపైన తగిన చర్య తీసుకో గలరని మనవి చేసుకుంటున్నాము.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# పచ్చ'ధనాన్ని' కాపాడుకుందాం..

కలెక్టరేట్లో గొంతెత్తిన మానాల

రాజన్న సిరిసిల్ల కలెక్టరేట్ ను ముట్టడించిన వందలాది మంది గ్రామస్తులు ..

ఊరంతా పచ్చగా మారాలని సంకల్పం

12 ఏళ్ల నీలగిరి చెట్లు నరికి వేసారంటూ ఆగ్రహం

బస్సులు, వ్యాన్లతో తరలివెళ్లి కలెక్టరేట్ ముట్టడి

వినతిపత్రం అందజేసిన గ్రామ ప్రజలు




**నేటి సాక్షి ప్రతినిధి - రుద్రంగి : ( కోక్కుల వంశీ ) :** రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలం మానాల గ్రామం మ-రోసారి ఉద్యమానికి ఊపిరిలూదింది. ఈసారి 'పచ్చని ఉ ద్యమాని'కి పచ్చ'ధనాన్ని' కాపాడుకునేందుకు నడుం బిగించింది. గుర్తుతెలియని వ్యక్తులచే 12 ఏళ్ల నీలగిరి వైనాన్ని నరికివేస్తే.. కంటికిరెప్పలా కాపాడాల్సిన 'అటవీశాఖ' అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడంతో.. నరికిన వాళ్లు..ఫారెస్టో'ల్లు తోడుదొంగలంటూ. .గ్రామపంచాయతీలోనే నిర్బంధించి మానాల వాసులు ఉద్యమిస్తే ఎలా ఉంటుందో గుర్తుచేశారు. ఈ విషయం జిల్లాలో కలకలం రేపగా పోలీసులు రంగప్రవేశం చేసి ఉద్రిక్తత పరిస్థితులను అదుపులోకి తెచ్చారు. పోలీసులు అటవీశాఖ తరపున వకాల్తా పుచ్చుకుని హామీనిచ్చినప్పటికీ..లైట్ తీసుకున్న ఫారెస్ట్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ జిల్లా కలెక్టరేట్ కార్యాలయాన్ని వందలాది మంది వ్యాన్లు..ట్రాక్టర్లు..వివిధ రకాల వాహనాల్లో..పోలీసులు అడ్డుకున్నా..వినకుండా పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. దీంతో జిల్లాలో మానాల ఘటన మరోసారి చర్చానీయాంశమైంది.

## పచ్చ'ధనాన్ని' కాపాడుకుందాం

'పచ్చదనం కాపాడుదాం - ప్రకృతిని నిలబెడదాం'అన్న సంకల్పంతో గ్రామస్థులందరూ కలసి పోరాటం మొదలుపెట్టారు. పన్నెండేళ్ల క్రితం అటవీ శాఖ అధికారులు నాటిన నీలగిరి చెట్లు ఊరికి అందాన్ని తెచ్చాయి. కానీ ఇటీవల గుర్తు తెలియని వ్యక్తులు ఆ చెట్లను నరికి వేయడంతో మానాలవాసులు గుండెల్లో మంటతో రగులుతున్నారు. మొన్నటికి మొన్న ఊర్లో చేసిన ఆందోళనలో ఫారెస్ట్ అధికారులను నిర్బంధించి, "మళ్లీ మొక్కలు నాటుతాం" అన్న హామీపై వెనక్కి తగ్గినా ఆ హామీ వాగ్దానాలకే పరిమితమైపోయింది. దాంతో మంగళవారం వందలాది మంది ఊరంతా బస్సులు, వ్యాన్లలో తరలివెళ్లి కలెక్టరేట్ వద్ద ముట్టడి చేశారు. అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ గళమెత్తారు. పచ్చని ప్రకృతిని రక్షించే దిశగా వెంటనే చర్యలు తీసుకోవాలని వారు వినతిపత్రం సమర్పించారు. ఆలస్యం చేస్తే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామంటూ మానాలవాసులు హెచ్చరించారు.

## ఊరంతా పచ్చగా మారాలని సంకల్పం

మానాల ఊరు ఎప్పుడూ పచ్చగా ఉండాలని, చెట్లతో గాలివానలు చల్లగా వీయాలని గ్రామస్థులు ఆశపడుతున్నారు. "ఊరు పచ్చగా ఉంటే జీవనమంతా పచ్చగా ఉంటుంది" అని పెద్దలు చెబుతుంటే, ఆ బాటలోనే యువత కూడా ముందుకు వస్తోంది. పచ్చని వాతావరణం మనకే కాక భవిష్యత్ తరాలకు అవసరమని గ్రామవాసుల అభిప్రాయం. అందుకే పచ్చదనాన్ని కాపాడేందుకే ఈ పోరాటం అని వారు స్పష్టం చేస్తున్నారు.

## నీలగిరి చెట్లు నరికి వేసారంటూ ఆగ్రహం

2000ల మధ్యలో అటవీ శాఖ అధికారులు నాటిన నీలగిరి చెట్లు క్రమంగా పెరిగి గ్రామానికి చల్లదనాన్ని తీసుకొచ్చాయి. వాటిని గుర్తు తెలియని వ్యక్తులు అక్రమంగా నరికి వేయడంతో మానాల ఊరిలో ఆగ్రహావేశాలు రేగాయి. ఎవరు నరికించారో ఇప్పటివరకు అధికారులు కనుక్కోలేదని, విచారణలోనూ ఏ స్పష్టత లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెట్లు నరికేసి భూములు ఆక్రమించుకోవడమే అసలు ఉద్దేశమని వారు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

## బస్సులు, వ్యాన్లతో కలెక్టరేట్ ముట్టడి

గ్రామంలో జరిగిన ఆందోళనలో ఫారెస్ట్ అధికారులను ప్రజలు చుట్టుముట్టి అధికారులు ముట్టడించారు. అప్పట్లో "ఆక్రమిత భూముల్లో తిరిగి మొక్కలు నాటుతాం, అడవిని కాపాడతాం" అని పోలీసులు, అధికారులు హామీ ఇచ్చారు. కానీ ఆ హామీ వాస్తవం కాలేదు. దాంతో ఈ రోజు వందలాది మంది గ్రామస్థులు ఉదయం బస్సులు, వ్యాన్లతో కలెక్టరేట్ చేరుకున్నారు. కార్యాలయం ఎదుట నినాదాలు చేస్తూ పచ్చని ప్రకృతిని కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## వినతిపత్రం అందజేసిన గ్రామ ప్రజలు

అన్ని కుల సంఘాల ఆధ్వర్యంలో మానాల గ్రామ ప్రజలు ఏకతాటిపైకి వచ్చారు. కలెక్టరేట్ వద్ద అధికారి ఎదుట వినతిపత్రం అందజేశారు. నరికి వేసిన చోట మళ్లీ మొక్కలు నాటాలని, అక్రమంగా చెట్లు నరికిన వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని, అడవి భూములను శాశ్వతంగా రక్షించే పథకాలు రూపొందించాలని డిమాండ్ చేశారు. తక్షణ చర్యలు లేకపోతే మానాల గ్రామం నుంచి పోరాటం జిల్లా వ్యాప్తంగా విస్తరిస్తుందని వారు హెచ్చరించారు.

# సూర్యప్రభ వాహనంపై వెంకన్న



**నేటి సాక్షి, కోరుట్ల టౌన్ (గణేష్ గొల్లపల్లి) :** పట్టణంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయములో దసరా ఉత్సవాల్లో భాగంగా మంగళవారం స్వామి వారు సూర్యప్రభ వాహనంపై దర్శనమించారు. స్వామి వారి పుర వీధుల్లో తిరుగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. రథయాత్రలో భక్తులు పాల్గొని తమ మొక్కులు చెల్లించుకున్నారు. మహిళలు మంగళ హారతులతో స్వామి వారికి స్వాగతం పలికారు. ఇట్టి కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ ఎతిరాజం నర్సయ్య, ధర్మకర్తలు: నేతి శ్రీనివాస్, కటుకం దివాకర్, కోట గంగాధర్, గోడికే రాములు, చిలువేరి విజయ్ కుమార్, శ్రీమతి చిట్యాల పద్మ, ఆలయ అర్చకులు బీర్ణంది నర్సింహచారి, %జూ: వీ%. విక్రమ్, %జీతీ.ూర్%: పెడివెల్లి నర్సయ్య భక్తులు, మహిళలు పాల్గోన్నారు

# రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు తీసుకుంటాం

జిల్లా ఎస్పీ బి ఉమామహేశ్వర్




**నేటి సాక్షి, బాపట్ల జిల్లా ప్రతినిధి :** సోషల్ మీడియా వేదికగా రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ బి ఉమామహేశ్వర్ ఐపిఎస్ హెచ్చరించారు. సోషల్ మీడియా వేదిక కించపరిచే విధంగా పోస్టులు చేసిన వారిని బాపట్ల జిల్లా పోలీసులు మంగళవారం అరెస్టు చేసి నోటీసులు జారీ చేసినారు. వ్యక్తులను కించపరు-స్తూ సోషల్ మీడియా వేదికగా పోస్టులు చేసిన ఇరువురిని అద్దంకి, వేమూరు పోలీసులు అరెస్ట్ చేసి నోటీసులు జారీ చేశారు. ఇతరులను కించపరిచే విధంగా సోషల్ మీడియాలో పోస్ట్ చేసినందుకు బాపట్ల జిల్లా అద్దంకి పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన కేసులో గుంటూరు జిల్లా తాడికొండ మండలం కంతేరు గ్రామానికి చెందిన కల్లం హరికృష్ణ రెడ్డిని, ఫోటోలు మార్ఫింగ్ చేసి అసభ్యకర రీతిలో సోషల్ మీడియా వేదికగా పోస్టులు పెట్టినందుకు వేమూరు పోలీస్ స్టేషన్ లో నమోదైన కేసులో అనంతపురం జిల్లా బెలిగుపురం మండలం నక్కపల్లి గ్రామానికి చెందిన ఉస్తిలి సంజీవరెడ్డి లను సంబంధిత పోలీసు అధికారులు అరెస్ట్ చేసి నోటీసులను జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సోషల్ మీడియా పై పోలీస్ శాఖ నిరంతర నిఘా ఉంచడం జరిగిందన్నారు. సోషల్ మీడియా వేదికలలోహామహిళలు, ఇతరులను కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేసినా, వ్యక్తిత్వ హననానికి పాల్పడిన, అసభ్యకరమైన రీతిలో పోస్టులు పెట్టిన, కులాలు, మతాల మధ్య విద్వేషాలు సృష్టించే విధంగా పోస్టులు చేసిన అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టేటప్పుడు వాస్తవాలు తెలుసుకొని పోస్ట్ చేయాలని సూచించారు. యువత సోషల్ మీడియాని మంచి కోసమే వినియోగించాలని ఎస్పీ తెలిపారు.

# ట్రావెల్స్ బస్సు- బైక్ ఢీ..

టెక్నికల్ అసిస్టెంట్ ఇశ్రాయేలు రాజు కు తీవ్ర గాయాలు



**నేటి సాక్షి పాములపాడు,సెప్టెంబరు23 :** మండల పరిధిలోని రుద్రవరం గ్రామ సమీపంలో జాతీయ రహదారి-340సీ పై ట్రావెల్స్ బస్సు బైక్ ఢీకొన్న సంఘటన మంగళవారం సాయంత్రం చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. పాములపాడుకు చెందిన ఇశ్రాయేలు రాజు మిడుతూరు మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ పథకం నందు టెక్నికల్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్నారు. కాగా బైక్ పై ఇశ్రాయేలు రాజు మిడుతూరు నుంచి పాములపాడుకు వస్తుండగా మార్గమధ్యలో రుద్రవరం సమీపంలో ఆత్మకూరు నుంచి కర్నూలు వైపు వెళ్తున్న టీఎన్ 67బీజడ్ 0433 గల ట్రావెల్స్ బస్సు అతివేగంతో ఢీకొంది. ఈ ప్రమాద సంఘటనలో ఇశ్రాయేలు రాజు కు తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం ఆత్మకూరు సీహెచ్ సీ వైద్యశాలకు తరలించారు. సమాచారం అందుకున్న పాములపాడు పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు.

# బతుకమ్మ పూలలో ఔషద గుణాలు







**నేటిసాక్షి : జగదేవపూర్ సెప్టెంబర్ 23 :** బతుకమ్మ పండుగలో ఉపయోగించే వివిధ రకాల పువ్వులు అనేక ఔషధ గుణాలను కలిగి ఉంటాయి. గుమ్మడి, తంగేడు, గునుగు, బంతి వంటి పువ్వులు వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయి, దగ్గు, జలుబు, వైరల్ జ్వరాలను తగ్గిస్తాయి. అంతేకాకుండా, ఈ పువ్వులు చర్మ, కీళ్ల సమస్యలను తగ్గించడంలో, శ్వాసకోశ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయని నిపుణులు చెబుతున్నారు. వివిధ పూలలో: గుమ్మడి పువ్వులు: బతుకమ్మలో ప్రధానంగా వాడతారు. వీటిలో ఆరోగ్యానికి మేలు చేసే అనేక గుణాలున్నాయి. తంగేడు పువ్వులు: శ్వాసకోశ సమస్యలు, చర్మ సంబంధిత వ్యాధుల నివారణకు ఉపయోగపడతాయి. గునుగు పువ్వులు: వీటిని ఆయుర్వేదంలో కూడా ఉపయోగిస్తారు. మహిళల ఆరోగ్యానికి మేలు చేస్తాయి. బంతి పువ్వులు: బతుకమ్మలో ఎక్కువగా ఉపయోగించే పూలు. వీటిలో వ్యాధి నిరోధక గుణాలున్నాయి. పట్టుకుచ్చుల పువ్వులు (సీతమ్మ జడ పూలు) : దగ్గు, జలుబు, వైరల్ జ్వరం తగ్గేందుకు వాడతారు. ఇతర పూలు: రుద్రాక్ష, పట్నం బంతి, గన్నేరు, టేకు వంటి పూలు కూడా బతుకమ్మలో వాడతారు.

## బతుకమ్మ పూల వల్ల కలిగే ప్రయోజనాలు:

శారీరక ఆరోగ్యం: ఈ పూలలోని ఔషధ గుణాలు వ్యాధుల నివారణకు, రోగ నిరోధక శక్తి పెంపునకు తోడ్పడతాయి. ప్రకృతితో అనుబంధం: పండుగ సమయంలో ప్రకృతిలో లభించే పూలను ఉపయోగించడం వల్ల ప్రజలకు ప్రకృతితో అనుబంధం ఏర్పడు తుంది. పర్యావరణ పరిరక్షణ: బతుకమ్మ పండుగలో భాగంగా పూలను నీటిలో నిమజ్జనం చేయడం వల్ల ఆ నీటిలో ఔషధ గుణాలు చేరి, నీరు శుభ్రపడుతుంది. ఆయుర్వేద ప్రాముఖ్యత: బతుకమ్మలో ఉపయోగించే అనేక పువ్వులు ఆయుర్వేద వైద్యంలో కూడా వాడతారు. బతుకమ్మ పండుగ అనేది కేవలం ఒక ఆచారమే కాకుండా, స్త్రీల ఆరోగ్యానికి, పర్యావరణానికి మేలు చేసే ఒక అద్భుతమైన సాంస్కృతిక ఉత్సవం. బతుకమ్మ ఆడటం వల్ల మహిళలకు ముఖ్యంగా శారీరక ప్రయోజనాలు లభిస్తాయి. ఈ వేడుకల్లో పాల్గొనే మహిళలు బతుకమ్మ చుట్టూ తిరుగుతూ పాటలు పాడటం, నృత్యం చేయటం వల్ల శరీరానికి మంచి వ్యాయామం లభిస్తుంది. ఈ ఆటల వల్ల నడుము, వెన్నెముక వ్యాయామం పొందుతాయి.

## బతుకమ్మ ఆడటం వల్ల కలిగే శారీరక ప్రయోజనాలు:

శారీరక వ్యాయామం: బతుకమ్మ చుట్టూ తిరుగుతూ, చేతులు ఊపుతూ, అడుగులు వేస్తూ పాటలు పాడటం వల్ల శరీరానికి క్రమం తప్పకుండా వ్యాయామం లభిస్తుంది లి నడుము మరియు వెన్నెముక ఆరోగ్యం: ఆటలో క్రమబద్ధంగా వంగుతూ, నిలబడుతూ ఉండటం వల్ల నడుముకు అవసరమైన వ్యాయామం లభిస్తుంది మరియు వెన్నెముక ఆరోగ్యంగా ఉంటుంది. శరీర దృఢత్వం: నిరంతరంగా నృత్యాలు, పాటలు చేయడం వల్ల శరీరానికి దృఢత్వం లభిస్తుంది. మానసిక ఆరోగ్యం: సామూహికంగా ఆటలు, పాటలు ఆడటం వల్ల శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆనందం, ఒత్తిడి తగ్గటం వంటివి జరుగుతాయి. బతుకమ్మ పండుగలో మహిళలు పువ్వులను అలంకరించి వాటిని నీటిలో నిమజ్జనం చేస్తారు. ఇలా చేయడం వల్ల పువ్వుల్లోని ఔషధ గుణాలు నీటిలోకి చేరి, నీరు తాగిన వారికి ఔషధ ప్రయోజనాలు లభిస్తాయని నమ్ముతారు.

# అనంతగిరిలో ఘనంగా పోషణ మాస కార్యక్రమం



**నేటి సాక్షి కోదాడ (అనంతగిరి) :** మండల కేంద్రంలోనీ రైతు వేదికలో మంగళవారం రోజున పోషణ మాసం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఐసిడిఎస్ సూపర్వైజర్ మంగా ఆధ్వర్యంలో నిర్వహించగా తహశీల్దార్ హిమబిందు, వైద్యాధికారిని పుష్పలత ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోషకాహార లోపం సమాజ అభివృద్ధికి అడ్డంకిగా మారకూడదన్నారు. ప్రతి అంగన్వాడి టీచర్ తన పరిధిలో ఉన్న బాలింతలు,గర్భిణీ స్త్రీలు ,చిన్నారులకు ఆరోగ్యకరమైన ఆహారం ప్రాముఖ్యతను తెలియజేయాలని తెలిపారు. ఆకుకూరలు ,పప్పులు, గుడ్లు, పాలు వంటివి తీసుకోవడం ద్వారా లభించే ప్రోటీన్స్, విటమిన్స్ ,మినరల్స్ మన శరీర రక్షణకు ముఖ్యమైనవని అన్నారు. వీటి గురించి సమాజంలో అవగాహన పెంచి పోషణ లోపం లేని సమాజం నిర్మించడానికి అందరం కృషి చేయాలని తెలియచేశారు. సూపర్వైజర్ మంగ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం సెప్టెంబరు నెలలో పోషణ మాస వారోత్సవాలు నిర్వహిస్తుందన్నారు. పోషకాహార లోపం లేని సమాజం కోసం ప్రజల్లో అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని చెప్పారు. అంగన్వాడీ కేంద్రాల్లో గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలు,పిల్లలకు పోషకాహారం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించామన్నారు. ఇందులో భాగంగా,ఆరోగ్యానికి అవసరమైన ఆహారపు అలవాట్లు, పోషక విలువల గురించి వివరించారు. ఈ సందర్భంగా గర్భిణులకు సీమంతాలు చేశారు. అనంతరం బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోషణన్ అభియాన్ కోర్డినేటర్ పరీద్,హెచ్ వో ఉపేందర్, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..

బుధవారం
24 సెప్టెంబర్2025




# స్త్రీలు ఆరోగ్యంగా ఉంటే సమాజం ఆరోగ్యంగా ఉంటుంది

- **టీ.సరోజినీ వర్జీనియా (ఎంపీపీ), ఎన్.చంద్రశేఖర్ (ఎంపీడీవో)**



**నేటి సాక్షి పాములపాడు 23 :** స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా పాములపాడులోని, ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాల నందు వైద్యాధికారిణి డాక్టర్ ఈవీ. నాగలక్ష్మి దేవి ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు- టీ. సరోజిని వర్జినియా, ఎంపీడీవో- ఎన్.చంద్రశేఖర్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ- టీ.సరోజినీ వర్జీనియా మాట్లాడుతూ స్త్రీలు ఆరోగ్యంగా ఉంటే సమాజం కూడా ఆరోగ్యముగా ఉంటుంది. కాబట్టి ప్రతి ఒక్క స్త్రీ ఆరోగ్య పరీక్షలు చేయించుకొనవలెనని కోరారు. మండల అభివృద్ధి అధికారి-ఎన్.చంద్రశేఖర్, మాట్లాడుతూ స్త్రీ ఆరోగ్యంగా ఉంటే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందని, తద్వారా గ్రామం, రాష్ట్రం



మరియు దేశము కూడా ఆరోగ్యముగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్-డాక్టర్ కాంతారావు నాయక్ మాట్లాడుతూ క్యాన్సర్ మొదలైన అసంక్రమిక వ్యాధులు, రక్తపోటు, మధుమేహం వంటి జీవనశైలిలో మార్పులు మొదలైన వాటిని ముందస్తుగా ఆరోగ్య పరీక్షల చేయించుకోవడం ద్వారా తొందరగా గుర్తిస్తే వ్యాధితీవ్రతను తగ్గించుకొని ఆరోగ్యంగా జీవించ వచ్చని అన్నారు. ప్రోగ్రామ్ ఆఫీసర్ సంచార చికిత్స ప్రోగ్రామ్-డాక్టర్ జగదీష్ చంద్రారెడ్డి నంద్యాల జిల్లా మరియు దేశ వ్యాప్తంగా జరుగుతున్న, ఈ అవకాశాన్ని మండల ప్రజలందరూ ఉపయోగించుకొని ఆరోగ్య భారత దేశాన్ని నిర్మించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్త్రీల వ్యాధి నిపుణులు %ఱ% పి.హెచ్.సి డాక్టర్-ఇవి.నాగ లక్ష్మి దేవి, జనరల్ ఓ.పి డాక్టర్- ఎం.మహమ్మద్ బేగ్, దంత వైద్య నిపుణులు- డాక్టర్ రజనీ, కంటి వైద్య నిపుణులు-డాక్టర్ పి.షేక్షావలి, ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల డాక్టర్- డి.సావిత్రి లు వచ్చిన రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు ఇవ్వడం జరిగింది. పోషకాహార ప్రదర్శనను లలితా ప్రభావతి ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలు స్టాళ్లు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమమును పురస్కరించుకొని హాజరైన ప్రజలకు క్యాన్సర్, టీ.బీ.వ్యాధి, లెప్రసీ, జీవనశైలిలో వచ్చే వ్యాధులు, బిపి, మధుమేహం వంటి వ్యాధుల గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్షయ వ్యాధికి చికిత్స తీసుకుంటున్న వారికి ఉచితముగా పోషక ఆహార కిట్లు, మరియు మీగత వ్యాధిగ్రస్తులకు ఉచితముగా మందులు కూడా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా అందరికీ ఆయుష్మాన్ భారత్ కార్డులు, పీఎం జేఏవై ఈ కేవైసీ- కి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాములపాడు గ్రామ సర్పంచ్ మేకల.భాగ్యమ్మ, హెల్త్ సూపర్వైజర్లు-జి.అన్నమ్మ, జి.మల్లికార్జున, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ అధికారి-మద్దయ్య, సిహెచ్ఓ లు - కే.రేణుకాదేవి, మమత, సునీత రాణి,రత్నమ్మ, సృజన, మాళవిక, ప్రియాంక, నాగ భారతి, ప్రమీల, శిరీష ఫార్మసిస్టు-ఎస్.మూసా సలాం, క్షయ వ్యాధి చికిత్స పర్యవేక్షకుడు రవి కుమార్, పాములపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేసే ఎంఎన్ఓ లు ఎన్.శాలు, సి.హరికృష్ణ,అందరు ఆరోగ్య కార్యకర్తలు, ఎమ్ ఎల్ హెచ్పి లు, ఆశ కార్యకర్తలు, అంగన్వాడి కార్యకర్తలు బి.శివలక్ష్మి, వైద్య సిబ్బంది, పాల్గొనడం జరిగింది.

# అవినీతి కారోబార్ ను విధుల్లోకి తీసుకోవద్దు

- **గతంలో పంచాయతీ కార్యదర్శి సంతకాన్ని ఫోర్జరీ చేసిన ఘనుడు**
- **నర్సింహులపేట ఎస్బిఐ బ్రాంచ్ నందు నకిలీ బినామీలతో ఇన్సూరెన్స్ లు**



నేటి సాక్షి మహబూబాబాద్ (బి. ఆర్. నాయక్) సెప్టెంబర్23 : నర్సింహులపేట మండల కేంద్రంలో అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న కారోబార్ రామన్నబోయిన వెంకన్న ను విధుల్లోకి తీసుకోవద్దని మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలంలోని నర్సింహాపురం బంజర గ్రామానికి చెందిన మారపంగు వీరన్న, భయ్యా మహేష్ లు డిమాండ్ చేశారు. మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ కపిల్ కు గ్రామస్తులతో కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ నుండి తొలగించిన కారోబార్ రామన్నబోయిన వెంకన్న కు విధుల్లోకి తీసుకోవాలని వచ్చినట్లు వారు తెలిపారు. ఆర్డర్ జారి కావడంతో గ్రామస్తులు అతనిని విధుల్లోకి తీసుకోవద్దని డిమాండ్ చేశారు. 2022 సెప్టెంబర్ 1న గ్రామానికి చెందిన నకిలీ బినామీల ఇన్సూరెన్స్ లను ఎస్బిఐ బ్రాంచ్ నందు చేశారని ఆరోపించారు. అంతేగాక గ్రామపంచాయతీ సెక్రెటరీ సంతకాన్ని ఫోర్జరీ చేసినట్లు వారు పేర్కొన్నారు. 2022 సెప్టెంబర్ 5న కారోబార్ పై జిల్లా కలెక్టర్ ఫిర్యాదు చేయడంతో గత ఎంపీడీవో సమక్షంలో గ్రామపంచాయతీ పాలకమండలి సభ్యులు అతని తొలగిస్తూ తీర్మానం చేశారని గుర్తు చేశారు. అతని తొలగించాక గ్రామంలో ఎలాంటి సమస్యలు లేవన్నారు. అతని విధులకు తీసుకోవద్దని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు మారపంగు వీరన్న, భయ్యా మహేష్, కట్ల నర్సయ్య, భయ్యా సైదులు, కట్ల సైదులు, కట్ల ప్రశాంత్, గుగులోతు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కల్యాణ వెంకన్న బ్రహ్మోత్సవాలకు శాస్త్రోక్తంగా అంకురార్పణ



- **ఆగమోక్తంగా యాగశాలలో వైదిక క్రతువులు నిర్వహణ**
- **తిరుచ్చి వాహనంపై శ్రీవారి సర్వ సేనాధిపతి విశ్వక్సేనులు**

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల)** :తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట గ్రామంలోని శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలకు మంగళవారం సాయంత్రం శాస్త్రోక్తంగా అంకురార్పణ జరిగింది. అంకురార్పణం సందర్భంగా ఉదయం 4.30 గంటలకు సుప్రభాతంతో స్వామి వారిని మేల్కొలిపి, కొలువు, పంచాంగ శ్రవణం నిర్వహించారు. సాయంత్రం 6 నుండి రాత్రి 8 గంటల వరకు పుణ్యాహవచనం, మత్సంగ్రహణం, సేనాధిపతి ఉత్సవం అనంతరం శాస్త్రోక్తంగా బ్రహ్మోత్సవాలకు అంకురార్పణం నిర్వహించారు. ఆలయ ధర్మకర్తల వ్యవస్థాపక ధర్మకర్త చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మీ, సోదరుడు చెవిరెడ్డి రఘునాథరెడ్డి, మంజుల దంపతులతో పాటు తుడా మాజీ ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి పలువురు గ్రామ పెద్దలు, ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### తిరుచ్చిపై విహరించిన విశ్వక్సేనులు

శ్రీవారి సర్వసేనాధిపతి విశ్వక్సేనుల వారు స్వామి వారికి జరిగే బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను తిరుచ్చి వాహనంపై విహరిస్తూ పర్యవేక్షించారు. యాగశాలలో జరిగిన వైదిక క్రతువులకు ముందుగా విశ్వక్సేనుల వారిని తిరుచ్చి వాహనంపై కొలువుదీర్చి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వామి వారు వాహనాలపై విహరించే అన్ని వీధుల్లో ఊరేగించారు.

### భక్తులకు అన్నప్రసాదాలు

బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తులకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు. వాహనసేవల సమయంలో భక్తులకు అన్న ప్రసాదాలు, మజ్జిగ, పాలు, తాగునీరు అందించనున్నారు. ఉత్సవాల్లో ఏదేనీ అనారోగ్య సమస్యలు వచ్చినట్లయితే భక్తులకు వైద్యసేవలు అందించేందుకు వీలుగా ప్రత్యేక వైద్యశిబిరం ఏర్పాటు చేశారు.

### భక్తులను ఆకట్టుకునేలా అలంకరణలు

బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామివారి ఆలయం, పరిసర ప్రాంతాల్లో భక్తులను ఆకట్టుకునే విద్యుత్, పుష్పాలంకరణలు ఏర్పాటు చేశారు. బ్రహ్మోత్సవాల్లో 9 రోజుల పాటు అలంకరణకు సంబంధించి మొత్తం 3 టన్నుల పుష్పాలను వినియోగించనున్నారు. ఇందులో సంప్రదాయ పుష్పాలతో పాటు పరిమళభరిత పత్రాలు ఉన్నాయి. వాహనసేవల్లో స్వామి, అమ్మవార్లను విశేషంగా అలంకరించనున్నారు. గ్రామ శివార్లలో దేవతామూర్తుల విద్యుత్ కటౌట్లు భక్తులను ఆకర్షిస్తున్నాయి.

### నేడు ధ్వజారోహణం

ఈనెల24వ తేదీ బుధవారం సాయంత్రం 6గంటలకు జరిగే ధ్వజారోహణంతో శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు అధికారికంగా ప్రారంభం కానున్నాయి. సాయంత్రం 5.30 గంటల నుంచి 6గంటల మధ్యన మీనలగ్నంలో ధ్వజారోహణ ఘట్టాన్ని సంప్రదాయ బద్ధంగా నిర్వహించనున్నారు. అదేరోజు రాత్రి 7 నుండి 9 గంటల వరకు పెద్దశేష వాహనంపై స్వామివారు విహరిస్తారు.

# దసరా వేడుకలు ప్రశాంతంగా జరగాలి

**ఎస్సై వి. గోవర్ధన్**




**నేటి సాక్షి నల్లబెల్లి ప్రతినిధి సెప్టెంబర్ 23:** నల్లబెల్లి మండల కేంద్రంలో అక్టోబర్ 2 న జరిగే దసరా ఉత్సవాలలో భాగంగా రావణ వధ జరిగే ప్రదేశంను పరిశీలించిన నల్లబెల్లి ఎస్సై వి.గోవర్ధన్. నల్లబెల్లి గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులతో నల్లబెల్లి ఎస్సై వి. గోవర్ధన్ మాట్లాడుతూ.దసరా ఉత్సవాలలో రావణ వధ జరిగే స్థలాన్ని పరిశీలించి. దసరా ఉత్సవాలలో ఎలాంటి గొడవలు,అవాంఛనీయ కార్యక్రమాలు జరగకుండా చూసుకోవాలని పోలీసులకు సహకరిస్తూ,ముందస్తుగా గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు,అధికారులు, నాయకులు గ్రామస్తులు, యువకులతో, మీటింగ్ ఏర్పాటు చేసుకొని దసరా పండుగను విజయవంతం చేసే విధంగా ఏర్పాటు చేసుకోవాలని సూచనలు ఇచ్చారు కార్యక్రమంలో నాగలి శ్రీను, దామ సాంబయ్య, బత్తిని మల్లయ్య, సామల దేవేందర్, వైనాల వీరస్వామి, గోనెల నరహరి, మాటూరు హరీష్, రాజు, పాల్గొన్నారు.

# మల్లాపూర్ డివిజన్ పరిధిలో డ్రైనేజీ పనులకు శంకుస్థాపన



**నేటి సాక్షి ఉప్పల్ సెప్టెంబర్ 23 :** మల్లాపూర్ డివిజన్ పరిధిలోని నెహ్రూనగర్ కాలనీ బ్లాక్ 3 లో 8.5 లక్షల రూపాయలతో, బ్లాక్ 2 లో 9.5 లక్షల రూపాయలతో, అశోక్ నగర్ కాలనీ లో 16 లక్షల రూపాయలతో భూగర్భ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో జలమండలి డిజిఎం సతీష్, స్థానిక నాయకులు, బస్తి వాసులు తదితరులు పాల్గొన్నారు.

# రెండవ రోజు శ్రీదశమహా విద్యాదేవతల దినోత్సవం



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల)రామచంద్రాపురం :** రాయల చెరువు లో వెలసియున్న శ్రీ శక్తి పీఠంలో మంగళవారం శ్రీ దశమహావిద్యా దేవతల దివ్యోత్సవములు, రెండవ రోజు కుర్తాళం పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ సిద్ధేశ్వరానందభారతీ మహాస్వామి దివ్య సమక్షంలో మంత్ర మహేశ్వరి శ్రీ శక్తి పీఠాదీశ్వరి మాతాజీ శ్రీ శ్రీ శ్రీ రమ్యానందభారతీ స్వామినీ వారి ఆధ్వర్యంలో అంగరంగ వైభవముగా జరుగుతున్నాయి. శ్రీ బగళాముఖీ దేవి కి విశేష పంచామృత అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆనంతరం శ్రీ మరకత శక్తికాళీ దేవికి శ్రీ బగళాముఖీ దేవి రూప అలంకరణలో , విశిష్ట పూజ, హెూమము, పూర్ణాహుతి నిర్వహించారు. స్త్రీమూర్తులకు సువాసిని పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమనికి దేశ విదేశాల నుండి విశేష సంఖ్యలో భక్తులు పాల్గొని గురువుల, దేవతల అనుగ్రహమును పొందారు.అందరికీ అన్న ప్రసాద వితరణ చేయడము జరిగినది. సాయంత్రం కళాకారులచే గాన కచేరి, జగద్గురువుల దివ్య సమక్షంలో పూజ్యశ్రీ మాతాజీ వారిచే శ్రీ మరకత శక్తికాళీ దేవికి దర్బారు సేవా నిర్వహించారు